18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

గురువారం | 06 ఫిబ్రవరి 2025 | పేజీలు 18


# అడవుల సంరక్షణ అరణ్య రోదనేనా?




**అవగాహన బాధ్యత అధికారులదే..**

**అంతరిస్తున్న అడవులను కాపాడుకుందాం**

బుక్కపట్నం మేజర్ న్యూస్ : ప్రకృతిని మనం కాపాడు కుంటే అది మనల్ని కాపాడుతుంది. ప్రకృతిలో ప్రధాన మైనవి అడవులు. ఆ అడవులను సంరక్షించు కుంటేనే భవిష్యత్తు తరాలు బాగు.. ఏ మాత్రం నిర్లక్ష్యం వహించి నా తప్పదు భారీ మూల్యం, ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించడమే కాదు ఉన్న అడవులను కాపాడు కోవాల్సిన బాధ్యత కూడా మనపైనే ఉంది. ఎంత సాంకేతికత అందిపుచ్చుకున్నా అడవులను నాశనం చేసుకుంటే వినాశనం తప్పదు. అడవుల సంరక్షణకు ప్రతి ఏటా ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నా ఎక్కడో ఒకచోట ఎవరో ఒకరు చేస్తున్న తప్పు కార్చిచ్చుకు కారణమవుతోంది. వందల ఏళ్ల నాటి వృక్షాలను బూడి ద చేస్తోంది. ఆ తప్పిదాల నుంచి కనువిప్పు కలిగేలా అందరినీ చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత ఒక్క అధికారులదే కాదు సామాన్య మనిషిది కూడా.. జిల్లాలోని బుక్కపట్నం అడవి రెండవ అతిపెద్దది 1లక్ష 25 వేల హెక్టార్ల అడవి

మిగతా 3లో

# అనంత అంటే కరవు అనుకొంటివా..

## అంతర్జాతీయ ఫ్రూట్ బ్రాండ్..

# ఇది సీఎం చంద్రబాబు లక్ష్యం..

## ఆర్థిక శాఖమంత్రి పయ్యావుల కేశవ్



**జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం.. జిల్లా ఇన్చార్జ్ మంత్రి టీజీ భరత్**

**అనంత నుంచి లక్ష టన్నుల అరటిని ఎగుమతి చేసే ప్రయత్నం మొదలుపెట్టాం.. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ...**

**ప్రపంచ మార్కెట్ కు అనంత మార్కెట్ ను అనుసంధానం చేసే ఆలోచన చేయాలి.. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**

**టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి.. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం..**

**ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలి.. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు..**

**రాయితీపై డ్రిప్ స్ప్రింక్లర్లను 10 ఎకరాలకు పెంచి అందించాలి.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడా నికి స్ఫూర్తి అని, ఈ కార్యక్ర మాన్ని రైతులకు అంకితం చేస్తున్నామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రైతాం గం జీవితంలో మార్పు తీసుకు రావాలని తమ ప్రధాన ఉద్దేశం అని, ఈ కార్య క్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల జిల్లా కలెక్టర్‌ని అభినంది స్తున్నానన్నారు. ఒక చిన్న ప్రయత్నంతో అనంత ఉద్యాన సమ్మేళనం కార్యక్రమాన్ని మొదలుపెట్టామని, దాదాపు 64 సంస్థలు ఈ కార్యక్రమానికి హాజరయ్యాయన్నారు. జిల్లా రైతాంగానికి బాసటగా నిలబడడమే తమ ఉద్దేశమని, ఎన్నికల్లో ఉమ్మడి అనంత జిల్లాలో 14 స్థానాలకు అన్ని స్థానాలకు గెలిపించిన రైతాంగానికి తాము అండగా ఉంటామన్నారు. నారు పోసే దగ్గర నుంచి పంట ఉత్పత్తులను నమ్ముకునే వరకు రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటామన్నారు. జిల్లాలో మిరప, దానిమ్మ, సీతాఫలం లాంటి 24 పంటలు పండిస్తు న్నారని, రైతు కష్టపడి పంట పండిస్తే సరైన మద్దతు ధర దక్కడం లేదని, వారిని ఆదు కుంటామన్నారు. అనంత జిల్లాను ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఇండియాగా తయారు చేయడమే తమ లక్ష్యం అని, బ్రాండ్ అనేది చాలా ముఖ్యమని, బ్రాండ్ ఆంధ్ర ప్రదేశ్ సాధనకు కృషి చేస్తామన్నారు.

04




# నకిలీ..నకిలీ "పాలు పాపాలు"!!

- మ్యానుఫ్యాక్చరింగ్.. ఎక్స్‌పెయిరీ తేదీలు లేకుండా విక్రయాలు
- కెమికల్స్ పాలు, పదార్థాలతో ప్రజారోగ్యానికి తూట్లు
- అనంతలో మరింత బరితెగించిన ఆ మూ.. గా.. సంస్థలు
- అన్ని తెలిసినా అటువైపు చర్యలకు విజిలెన్స్, ఫుడ్ అధికారులు వెనకడుగు
- ఎందరికో మామూళ్లు ఎవరెవ్వరికో లాభాలు
- ఇది అనంత కేంద్రంగా జరుగుతున్న కల్తీ పాలు, పదార్థాల వ్యవహారం

**అనంతపురం క్రైమ్,మేజర్ న్యూస్ :** ఆరోగ్యాలు ఛిద్రమవుతాయని తెలుసు, ప్రాణం పోతుందని తెలుసు, ఇది ఎంతో పాపమని తెలిసినా చర్యలు తీసుకోవాల్సిన కొందరు సంబంధిత శాఖల ఉన్నతాధికారుల కనికరం. ఫలితం ఆ పాపం భావిభారత పిల్లల పైన వృద్ధుల పైన పడుతూ వారి ఆరోగ్యాలను

03




# పర్యవేక్షణ గాలికి వదిలేశారు!

**ఇష్టానుసారంగా విధులలో వైద్యులు**

**పట్టించుకోని అధికార యంత్రాంగం**

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్**

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పర్యవేక్షణను పూర్తిగా గాలికి వదిలేశారు.

కనీస పర్యవేక్షణ లేకపోవడంతో వైద్యులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆసుపత్రికి వచ్చే రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇటీవల కాలంలో ఓపి కోసం అనేక అవస్థలు పడిన వైనాన్ని నేటి దినపత్రిక సూర్య వరుస కథనాలతో ప్రచురించింది. అయినా కూడా కనీస కనికరం లేని వైద్య బృందం తన నిర్లక్ష్యపు విధులతో రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. అధికారులు చెప్పిన మాటలు కేవలం నీటిపై రాతలు గానే మిగిలిపోతున్నాయి. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొని ఉందంటే రాష్ట్రంలోని పరిస్థితి ఏమిటని అటు ప్రతిపక్ష పార్టీల నేతలు, ఇటు రోగులు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. అధికార యంత్రాంగం చేస్తున్న నిర్లక్ష్యానికి పాలకులపై తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా అనేక వ్యవహారాలు రోజురోజుకు బయటకు వస్తున్నా యి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో సమస్యలు తాండవిస్తున్న కనీసం కనికరం కూడా లేకుండా అధికార యంత్రాంగం వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

03




# ఇది జెసి మార్క్..

**నిండు సభలోనే కలెక్టర్‌ను సత్కరించిన ప్రభాకర్ రెడ్డి...**

**మంచి పనిని ప్రారంభించారు.. ఆపకుండా కొనసాగించండి.. మా సహకారం ఉంటుంది..**

**అరటి ధరలు తగ్గకుండా చర్యలు తీసుకోవాలి.. ఉద్యానవన సమ్మేళనంలో తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి**

**అనంతపురం, మేజర్ న్యూస్ ప్రతినిధి :** మంచి ఎవరు చేసిన వారిని అభినందించి సత్కరించడం జెసి కుటుంబ మార్క్ గా ప్రజలకు తెలిసిన విషయమే. వారు ఎవరైనా సరే.. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమం చేపడితే వారిని కొనియాడుతూ అభినందిస్తూ.. సత్కరించడం జెసి ప్రభాకర్ రెడ్డికి ఆనవాయి తీగా వస్తోంది. సంప్రదాయాన్ని కొనసాగిస్తూ.. బుధవారం అనంతపురం బళ్లారి బైపాస్ ఎం వై ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అనంత ఉద్యాన సమ్మేళన కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సేవలను కొనియాడారు. మంచి కార్యక్రమాన్ని చేపట్టారు కలెక్టర్ మీరు ఈ కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగించండి..

మిగతా 4లో

### సీజనల్ వ్యాధుల పట్ల
# అప్రమత్తంగా ఉండండి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బ్రహ్మంబికా దేవి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాల్సిన బాధ్యత రెండు జిల్లాలలోని మలేరియా సబ్ యూనిట్ అధికారులదేనని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భ్రమరాంబికా దేవి చెప్పారు బుధవారం నాడు డీఎంహెచ్ఓ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని వైద్యాధికారుల సహాయ సహకారాలతో గ్రామాలలో ఫీవర్ సర్వే సిబ్బంది చేత నిత్యము చేపించాలని చెప్పారు ఈ సమావేశంలో జిల్లా మలేరియా నివారణాధికారి డి ఓబుల్ ప్రసంగిస్తూ ప్రతి ఒక్క సబ్ యూనిట్ అధికారి వారి వారి పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని మరియు సామాజిక ఆరోగ్య కేంద్రాల్లోని ల్యాబ్ లను పరిశీలించి రికార్డులను చున్నంగా పరిశీలించాలన్నారు సమీక్షా సమావేశంలో ఏఎమ్ఓ లక్ష్మీ నాయక్ ఎంపీహెచ్వోలు జి గిరిదర్ రెడ్డి బత్తుల కోదండరామిరెడ్డి చిగురుపాటి శ్రీనివాసులు రామకృష్ణ శివయ్య తిరుపాలయ్య షమీవుల్లా దేవ లాల్ నాయక్ నాగేంద్ర కుమార్ మద్దయ్య రమేష్ మునాఫ్ జయరాం నాయక్ హెల్త్ సూపర్వైజర్లు నూరు బాషా శ్రీధర్ లోకేశ్వర్ రెడ్డి రమేష్ మహబూబ్ బాషా బి శశిధర్ తదితరులు సమావేశంలో పలు సలహాలు సూచనలు అధికారులకు అందజేశారు.

## నగరంలోని నాలుగవ రోడ్డులో వ్యక్తిపై విచక్షణా రహితంగా దాడి

### ద్విచక్ర వాహనంతో ఢీకొని సినిమా తీరుతో దాడి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** నగరం లోని నాలుగవ రోడ్డులో జి నారాయణ స్వామి అనే వ్యక్తిపై రాజు అనే వ్యక్తి త పాటు మరో నలుగురు కట్టెలు రాడ్లతో దాడి చేసి గాయపరిచిన సంఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది. గతంలో అందించిన బకాయికి సంబంధించి డబ్బులు అడిగినందుకు కక్ష పెంచుకున్న వారు ఒక్కసారిగా ఉదయం తన విధులకు వెళుతున్న సమయంలో ఎదురుగా ద్విచక్ర వాహనంతో వేగంగా ఢీకొని అతను కింద పడిన తర్వాత విచక్షణారహితంగా కట్టెలు రాడ్లతో దాడి చేశారు. సినిమాలో మాదిరిగా ద్విచక్ర వాహనంతో ద్విచక్ర వాహనాన్ని ఢీకొని అతనిపై దాడికి పాల్పడ్డారు. తీవ్రంగా గాయపడిన తనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రుల వద్దకు చేర్చిన పోలీసులు, సూర్య విలేఖరి

### కృతజ్ఞతలు తెలియజేసిన బాలుడి బంధువులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ గంగలాపురం పోయే దారిలో చెరువు కట్టపై గల నాగుల దేవాలయం ముందు మూడేళ్ల లోపు బాలుడు ఏడుస్తూ దారిన పోయే విజయానంద కరి బసి అనే వారికి కనిపించాడు. సూర్య విలేకరి ప్రకాష్ కు ఫోన్ ద్వారా తెలుపగా బాలుని తన షాపు దగ్గరకు తీసుకొని రావాలని చెప్పడంతో బాలుని వెంటబెట్టుకొని షాపు దగ్గరికి పిలుచుకొనివచ్చారు. ఆ బాలుడు మూడేళ్లలోపు ఉండడం వలన వచ్చిరాని మాటలతో గులిపాళ్యం గ్రామమని తల్లి మౌనిక అని చెబుతూ ఉన్నాడు. మిగతావి చెప్ప లేకపోతున్నాడు. బాలుడు వెంటనే విలేకరి ప్రకాష్ ఏఎస్ఐ ఈశ్వరయ్యకు సమాచారం ఇవ్వగా వెంటనే షాపు దగ్గరికి వచ్చిన ఏఎస్ఐ అధికారులకు సమాచారం అందించి గుళపాళ్యంకు ఫోన్ ద్వారా సంప్రదించి విచారణ చేపట్టారు. అన్ని వాట్సప్ గ్రూపుల లోనూ ఫేస్బుక్ లో సూర్య విలేఖరి పోస్ట్ చేయడం ద్వారా సుమారు రెండు గంటలకు ఆ బాలుడు కు సంబంధించిన వారు షాపు దగ్గరికి వచ్చారు. ఆ బాలుడిది మాల్యం గ్రామం కనేకల్ మండలం అని వారు చెప్పారు. ఆ బాలుడు తాత బాలుడిని తీసుకొని పోయి చెరువు కట్ట దగ్గర కట్టపై పడుకోబెట్టి ఎక్కడికి వెళ్లి పోయాడోనని బంధువులు తెలిపారు. వారి బంధువులకు ఆ బాలుడిని ఏఎస్ఐ ఈశ్వరయ్య అప్ప చెప్పారు. సూర్య విలేకరి ప్రకాష్, ఎస్ఐ ఈశ్వరయ్యకి ఆ బాలుడు బంధువులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# 12న కళ్యాణోత్సవం, రథోత్సవం

### నేటి నుండి రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని తొండపాడు గ్రామంలో వెలసిన రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుండి ఘనంగా ప్రారంభం కానున్నాయి. శ్రీదేవి భూదేవి రంగనాథ స్వామి ప్రతి ఏటా మాఘశుద్ధ సప్తమి నుంచి పౌర్ణమి వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఫిబ్రవరి 12వ తేది తెల్లవారుజామున జరుగుతుంది. అదే రోజు సాయంత్రం స్వామి వారి రథోత్సవం నిర్వహిస్తారు. స్వామి వారి కళ్యాణం తిలకించేందుకు రాయలసీమ జిల్లా నుండి కాకుండా కర్ణాటక అయా ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తారు. ఉత్సవ విగ్రహలను ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ఉంచి అలయం నుండి జమ్మిచెట్టు ఊరేగిస్తారు. ఈ ఉత్సవాలకు లక్షలు పైగా భక్తులు హజరవుతారు. వారం రోజుల పాటు ఉత్సవాలు తొండపాడు గ్రామంలో రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు వారం రోజులు పాటు నిర్వహించనున్నారు. ఉత్సవాలకు ఎర్పాట్లు చేసినట్లు అలయ ఈఓ రామాంజినేయులు తెలిపారు. ఈ సందర్భంగా పిబ్రవరి 6వ తేది ఉదయం స్వామి వారి ఉత్సవ మూర్తులను జక్కలచేరువు గ్రామం నుండి తొండుపాడు అలయానికి తీసుకువస్తారు. రంగనాథ స్వామి పెండ్లి కుమారుడిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేసి పల్లకిలో తీసుకువస్తారు. గురువారం అదే రోజు రాంత్రి 10గంటలకు ద్వజారోహణ అంకురార్పణ తో స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. 7న సింహ వాహనోత్సవం, 8న శేషావాహనం, 9న హనుమత్ వాహనం, 10న నగరుడ వాహనం, 11న గజవాహనంపై స్వామి వారు విహరిస్తారు. 12న వేకువజామున శ్రీదేవి





భూదేవి రంగనాథ ని కళ్యాణోత్సవం. సాయంత్రం రథోత్సవం 13న పారువేట అశ్వవాహనం 14న వసంతోత్సవం సాయంత్రం ఉంజల సేవతో స్వామి వారి ఉత్సవాలు ముగుస్తాయి.

**ప్రత్యేక ఏర్పాట్లు - అలయ ఈఓ :** బ్రహ్మోత్సవాల కు లక్షలమంది భక్తులు తరలిరానున్నారు. వాటి దృష్టిలో ఉంచుకుని భక్తులకు మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని అలయ ఈఓ రామాంజినేయులు తేలిపారు. భక్తులు ఉండేందుకు అలయ పరిసరాలను శుభ్రం చేయించమన్నారు. దేవాదాయ శాఖ ఆధికారులు. గ్రామపెద్దలు సహకారంతో మరుగుదొడ్లు. తిగునీరు రవాణా సౌకర్యం వంటివి ఎర్పాట్లు చేశామన్నారు. ఈ ఉత్సవాలకు ప్రత్యేక బస్సులు ఎర్పాటు చేస్తున్నాట్లు తెలిపారు ఈ బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బారీగా బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు.





## జనసేనాని కోసం కాశీలో పూజలు..

### అధినేత పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం కావడంతో మొక్కులు చెల్లించుకున్న జనసేన నగర కార్యదర్శి విశ్వనాథ్...

### కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందాలని ప్రత్యేక పూజలు..

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు ఎల్లప్పుడూ ఆ కాశి విశ్వనాథుడి ఆశీస్సులు ఉండాలని ప్రార్థిస్తూ... జనసేన పార్టీ 100 పర్సెంట్ స్ట్రైక్ రేట్ తో ఘన విజయం సాధించినందుకు జనసేన నగర కార్యదర్శి విశ్వనాథ్ మొక్కుబడులు చెల్లించుకున్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ను అత్యున్నత స్థానంలో చూడాలన్న తమ అభిలాష నెరవేరిందని.. భవిష్యత్తులో ఆయన రాష్ట్ర దేశ రాజకీయాల్లో మరింత క్రియాశీలకంగా ఉండాలని ప్రార్థిస్తూ.. కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో అగ్రగామి రాష్ట్రం కావాలని ప్రత్యేక పూజలు చేయించినట్లు జనసేన నగర కార్యదర్శి విశ్వనాథ్ ( స్వామి) తెలిపారు. ఎన్నికలకు ముందు కూడా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ విజయం కోసం విశ్వనాథ్ అస్సాం లోని శక్తి పీఠం కామాఖ్య దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించిన విషయం విధితమే. తమ ఆదర్శ నేత పవన్ కళ్యాణ్ కు నిత్యం దైవ బలం తోడుగా ఉండాలని.. వివిధ సుప్రసిద్ధ దేవాలయాల్లో ఆయన పేరుపై ప్రత్యేక పూజలు చేయిస్తున్నట్లు విశ్వనాథ్ పేర్కొన్నారు.



## మహిళా పోలీసులకు ఘన సన్మానం

### 100% పింఛన్ పంపిణీలో చురుగ్గా పాల్గొన్నందుకు అభినందించిన డి ఎల్ డి ఓ నాగేశ్వరరావు

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పరిషత్ కార్యాలయంలో జరిగిన పలువురు మహిళా పోలీసులకు డి ఎల్ డిఓ నాగేశ్వరరావు సత్కరించారు . పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లాలోనే ప్రథమ స్థానంలో హీరేహాళ్ ఉన్నా నేపథ్యంలో సచివాలయ మహిళ పోలీసులు అయినా హీరేహాళ్ శ్వేత, ఓబులాపురం గాయత్రి, పుష్ప మడేనల్లి తదితరులను డి ఎల్ డి ఓ నాగేశ్వరరావు, ఎంపీడీవో దాసానాయక్, ఈవో ఆర్ డి యోగ నంద, పరిపాలన అధికారి బలరామారావు, ఆధ్వర్యంలో మహిళా పోలీసులకు శాలువాతో సత్కరించి, ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని ఓ వ్యక్తి మృతి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** నగరంలోని తపోవనం వద్ద ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ ఢీకొన్న సంఘటనలో నరసింహుడు (60) అనే వ్యక్తి మృతి చెందాడు. బుధవారం ఉదయం తన కుమారుని కళాశాలకు వదిలి తిరిగి ఇంటికి వెళుతున్న సమయంలో ట్రాక్టర్ వేగంగా వచ్చి ఢీకొనింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అత్యవసర వైద్య విభాగంలో అతనికి మెరుగైన వైద్య సేవలను అందించిన చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

### అంతర్జాతీయ మార్కెట్లో
## అనంత బ్రాండ్ పేరు వినిపించాలి

### - ప్రభుత్వ విప్ కాలవ ఆశాభావం



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఉద్యాన పంటలకు అనంతపురం సుక్షేత్రంగా అంతర్జాతీయ స్థాయిలో బాసిల్లే విధంగా ఎదగాలని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆశాభావం వ్యక్తపరి చారు. అనంతపురంలోని ఎంవైఆర్ ఫంక్షన్ హాల్లో బుధవారం జరిగిన హార్టికల్చర్ కాంక్లేవ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దశాబ్దాలుగా ఉద్యాన పంటల ఉత్పత్తులకు అనంతపురం జిల్లాకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఈ ప్రాంతంలో పండించిన పండ్లను జాతీయ మార్కెట్లో ఎక్కువ ధర పెట్టైనా కొంటున్నారన్నారు. ముఖ్యంగా ద్రాక్ష, నిమ్మ, చీనీ మార్కెట్ ఎప్పటి నుండో జాతీయ స్థాయిలో ప్రసిద్ధి పొందిన పంట ఉత్పత్తులన్నారు. అరటి, బొప్పాయి ఇటీవల్ల పెద్దఎత్తున ఉత్పత్తి అవుతున్నాయన్నారు. నాణ్యత పరంగా ప్రత్యేక ముద్ర వేసుకున్న మన ఉత్పత్తులను అంతర్జాతీయ స్థాయిలో తగిన గుర్తింపు కోసం ప్రయత్నాలు జరగాలన్నారు. ఇటివల్లే తాడిపత్రి నుండి అరటిరైలు ప్రారంభం కావడం శుభపరిణామ మన్నారు. కేవలం ఢిల్లీ, బెంగళూరు, హైద్రాబాద్ మార్కెట్లలో కాకుండా జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం చేయించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 2014-19లొనే ఈ ప్రాంత రైతాగాన్ని ప్రోత్సహించడానికి హార్టికల్చర్ హబ్ గా ప్రకటించారన్నారు. ఆయన ఆశీస్సులతోనే రైతులు వివిధ రకాల పంటలు పండిస్తున్నారన్నారు. పంట ఉత్పత్తి నుండి మార్కెటింగ్ వరకు ఎక్కడైతే ఇబ్బందులు తలెత్తుతున్నాయో వాటిని అధికమించటానికి చర్యలు తీసుకోవాలన్నారు. రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలిసిన జిల్లా వ్యక్తిగా మంత్రి కేశవ్ ఈ అంశాలపై చొరవ చూపాలన్నారు. జిల్లాలో మంచి ఉత్సహం, తపన కలిగిన యువ అధికారుల ద్వారా అది సాధ్యం అవుతుందని తాను బావిస్తున్నానన్నారు. అంతర్జాతీయ మార్కెటింగ్ లో అనంత బ్రాండ్ గుర్తింపబడటానికి చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా రైతు తన ఆర్థిక అభివృద్ధి ప్రస్థానాన్ని మరింత మెరుగు పర్చుకొగలుగుతారన్నారు.

# పర్యవేక్షణ గాలికి వదిలేశారు

▸▸ మొదటి పేజీ తరువాయి

### పర్యవేక్షణ కరువై....

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి పర్యవేక్షణకు గ్రహణం పట్టింది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విధులు నిర్వహించాల్సిన వైద్యులు అక్కడి సిబ్బంది తూతూ మంత్రంగా విధులను నిర్వహిస్తున్నారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉదయం 10 గంటలకు రావడం 12 గంటలకు జంప్ కావడం ఆనవాయితీగా మారింది. వారినే అనుసరిస్తున్న సిబ్బంది కూడా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విధులు నిర్వహించాల్సి ఉండగా ఏమాత్రం బాధ్యతను మరిచి వారు మధ్యాహ్నం రెండు గంటల నుంచి కనీసం కార్యాలయానికి కూడా రాకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఈ అంశంపై కథనాలు ప్రచురించిన అధికార యంత్రాంగంలో కానీ అక్కడి సిబ్బందిలో కానీ కనీసం మార్పు రాకపోవడం పై ఆసుపత్రి వ్యవహారం దౌర్భాగ్య పరిస్థితి పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### అధికారిని నియమించిన నిర్లక్ష్యం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఇటీవల విజయవాడకు చెందిన డీఎంఈ డి వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు. వైద్యుల విధులు సిబ్బంది విధులపై ఆయన ఆరా తీసి తప్పనిసరిగా సమయపాలనను పాటించాలని ఆదేశించారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సంబంధించి ప్రత్యేకంగా అధికారులను నియమించి వారి ద్వారా పర్యవేక్షించాలని ఆదేశించారు. కేవలం నామమాత్రపు అధికారిని నియమించడంతో వారు పర్యవేక్షణను పూర్తిగా గాలికి వదిలేసారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో విధులు నిర్వహించాల్సిన అధికార యంత్రాంగం వైద్యులు కూడా ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా వారిలో మార్పు రావాలని కోరుకుంటున్నారు.





# అడవుల సంరక్షణ అరణ్య రోదనేనా?

▸▸ మొదటి పేజీ తరువాయి

విస్తరించి ఉంది. వందల సంవత్సరాలుగా ఈ ప్రాంతం సస్యశ్యామలంగా ఉందంటే అడవే కారణం. నల్లమాడ, ఓబుల దేవర చెరువు, బుక్కపట్నం, పుట్టపర్తి మండలాలను కలుపుతూ ఉన్న ఈ అటవీ ప్రాంతాన్ని నమ్ముకుని వేలాది కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ప్రత్యక్షంగా పరోక్షంగా ఈ ప్రాంతం సస్యశ్యామలంగా ఉండేందుకు చెట్లు తోడ్పాటు అందిస్తున్నాయి. ఇదే ప్రాంతంలో ప్రతి ఏడాది వేసవి వచ్చిందంటే పశువుల కాపరులు, ఆకతాయిల చేష్టలకు కార్చిచ్చు కాస్త వృక్షాలను బూడిద చేస్తోంది. ఎడారి ప్రాంతమైన ఈ ప్రాంతంలో అతి తక్కువ మొత్తంలో ఉన్న అడవులు నానాటికి అంతరించిపోతున్నాయి.

### గ్రామీణుల్లో చైతన్యం... అవసరం

అటవీ ప్రాంత సమీప గ్రామాల్లో అడవుల యొక్క విశిష్టతను గుర్తించేలా వారిని చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత అందరి పైనా ఉంది. విద్యార్థుల నుంచి అధికారుల వరకు ప్రతి ఒక్కరూ ఒక మొక్కను సంరక్షించుకొని వృక్షంగా మారేంతవరకు పెంచి పోషిస్తే వాటి వల్ల కలిగే ఉపయోగాలను వివరించాలి. వేసవికాలంలో గడ్డికి నిప్పు పెట్టడం వల్ల ఆ మంటలు దట్టమైన అడవికి అలుముకొని వన్యప్రాణులతో పాటు వనమూలికలు పెద్దపెద్ద వృక్షాలు అంతరించిపోవడం వల్ల కరవు కాటకాలు నెలకొంటాయన్న విషయాన్ని గ్రామీణులకు తెలియజేయాలి.

### కలప వ్యాపారులపై చర్యలేవి?

అవగాహన లేక ఒకవైపు ఆకతాయిలు, పశువుల కాపరులు అడవులకు నిప్పు పెడుతుంటే, మరోవైపు కలప వ్యాపారుల నుంచి అడవులకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. అధికారుల కళ్ళుగప్పి కొందరు కిందిస్థాయి సిబ్బంది స్వలాభాలకు పచ్చటి వృక్షాలు నేల కూలుతున్నాయి. రాత్రికి రాత్రే జిల్లా సరిహద్దులు దాటుతున్నాయి. కళ్ళముందే వందల ఏళ్ల నాటి వృక్షాలు కలపగా మారిపోతున్నా ఉన్నతాధికారులు చేష్టలు అడిగి చూస్తున్నారన్న విమర్శలు సర్వత్రా వినబడుతూనే ఉన్నాయి. ఎక్కడ కూడా ఈ అక్రమ రవాణాకు పూర్తిస్థాయి అడ్డుకట్ట వేసిన దాఖలాలు కనిపిం చడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఒకటి రెండుసార్లు చెట్లను నరికి తరలిస్తూ పట్టుబడితే కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటే భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కావు. పచ్చటి వనాలు కరిగిపోవడానికి కొందరు అధికారుల నిర్లక్ష్యమే కారణమన్న విమర్శలకు ఎక్కడా సమాధానం దొరకడం లేదు.

### నిధుల ఖర్చులో నిజమెంత?

ప్రతి ఏటా అడవుల సంరక్షణకు వ్యవసాయ పొలాలకు అనుకుని అడవులకు మధ్య పెద్ద పెద్ద గుంతలు తవ్వించడం మంటలు వ్యవసాయ పొలాల నుంచి అడవులకు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించి ఎంత మాత్రం నిధులు ఖర్చు పెడుతున్నారో లెక్కలు లేవు. అటవీ సమీప గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా సీడ్ బాల్స్ ఏఏ ప్రాంతాల్లో వేస్తున్నారో కూడా ఎవరికీ తెలియదు. పదేళ్ల కిందటితో పోలిస్తే ప్రతి ఏటా నిధులు వస్తున్నా ఉన్న అడవులు అంతరించిపోతున్నాయి తప్ప నూతనంగా మొక్కలను పెంచి పోషించేందుకు నిధులు ఖర్చవుతున్నా ఆశించిన స్థాయిలో అడవుల విస్తరణ జరగలేదని పర్యావరణవేత్తలు చెబుతున్న మాట. రహదారుల విస్తరణ పేరిట, కార్యాలయాలు పరిశ్రమల ఏర్పాటు పేరిట, కొండలు గుట్టలు ఆక్రమణల పేరిట ఇలా ఏదో ఒక రూపేనా అడవులకు నష్టం వాటిల్లుతూనే ఉంది. మానవ మనగడలో అడవులు ఎంత ప్రాముఖ్యమో ఎందుకు మరిచిపోతున్నారని పర్యావరణవేత్తలు గగ్గోలు పెడుతున్నారు. నిజంగా ఉన్న అడవులను సంరక్షించుకోవడం నూతనంగా మొక్కలు నాటి వాటిని పెంచి పోషించడం అటవీ శాఖ అధికారులకు మాత్రమే కాదు అందరికీ అవసరమే అని తెలియజేయాల్సిన బాధ్యత కూడా ఆ శాఖ మీదనే ఉంది.

### ప్రజల్లో సరైన అవగాహన లేకపోవడం వల్లే అడవులకు నిప్పు పెడుతున్నారు

సత్యసాయి జిల్లాలోని 3 రేంజ్ పరిధిలో అని 368 గ్రామాలను గుర్తించడం ఈ గ్రామాలలో గొర్రె కాపరులు 1398 మంది పశువుల కాపరులు 746 అడవి పక్కన ఉన్న రైతులు 1929 గా గుర్తించడం జరిగిందని వీరికి అనేక రకాలుగా అవగాహన కార్యక్రమాలు కల్పించాము కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులచే గ్రామ సభలు ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు విద్యాధికారి ద్వారా అన్ని స్కూళ్లలో వారానికి ఒక్క గంట అడవుల గురించి అవగాహన కార్యక్రమాన్ని కల్పించడం విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పడం జరిగిందని తెలియజేశాడు. ప్రజల్లో కూడా అవగాహన తీసుకుని అడవులకు నిప్పు పెట్టకుండా చేయగలిగితే అడవులను రక్షించవచ్చని తెలియజేశారు

**చక్రపాణి**
**జిల్లా ఫారెస్ట్ అధికారి బుక్కపట్నం**

# నకిలీ..నకిలీ "పాలు పాపాలు"!!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఛిద్రం చేస్తోంది. ఇదే విషయంపై "నేటి దినపత్రిక సూర్య" "గాయత్రి విషతుల్యం" అంటూ ఒక కథనాన్ని ప్రశ్నించింది. ఈ కథనంపై స్పందించిన విజిలెన్స్ అధికారులు నకిలీ పాలు తయారు చేసే ఒక కేంద్రంపై దాడి చేశారు. ఇదే విషయాన్ని మీడియాకు కూడా తెలియజేశారు. అయితే తక్షణ చర్యలు తీసుకొని ఆ పాల క్రయ విక్రయాలు నిలుపుదల చేయాల్సిన అధికారులు మళ్లీ అదే కనికరం చూపించినట్లు స్పష్టంగా కనబడింది. కేవలం కల్తీ విషయం మాత్రమే ఆశాఖ అధికారులు మీడియాకు తెలియజేశారు కానీ, ఆ పాల, పాల పదార్థాలకు సంబంధించిన తయారీ తేదీ, కాలం చెల్లే తేదీలు లేకుండా బహిరంగ మార్కెట్లో విక్రయాలు జరుపుతూ ఉండడం విశేషం. ఇదిలా ఉంటే ఇదే గాయత్రి సంస్థలో కెమికల్స్, కొన్ని రసాయన పౌడర్లు కలిపి పది రోజులు వరకు పాలు చెడిపోకుండా, మార్చి ప్రజలకు పంపిణీ చేస్తున్నారని తెలిసింది. అక్కడ మొదట ఆపాలను కాచిన తర్వాత అందులోని మీగడ తొలగించి ఆ తర్వాత రసాయనాలు కలుపుతారని సమాచారం. ఇదే పాల ద్వారా తయారు చేసే వివిధ పదార్థాలను ఎలాంటి తయారీ, కాలం చెల్లిన తేదీలు లేకుండా అమ్మకాలు జరుపుతూ ఉండడం విశేషం. ఈ ఒక్క కారణంతో అదే విజిలెన్స్, తూనికల కొలతలు, ఫుడ్ అధికారులు ఆ పాల ఉత్పత్తుల సంస్థను సీజ్ చేసే అధికారం ఉంది. అయినా ఎందుకో మరి అందులో వారి స్వార్థం ఏముందో మరి తనిఖీల పేరుతో శాంపుల్స్ తీసుకొని వెళ్తున్నారే కానీ తక్షణ చర్యలు తీసుకోకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ పాల సంస్థకు చెందిన కొన్ని పదార్థాలను "మేజర్ న్యూస్" ఇలా అందరికీ అర్థమయ్యేలా కొన్ని ఆధారాలతో. మరో కథనంలో మరింత సమాచారంతో పాఠకులకు తెలియజేస్తాము.







# స్టెమి చికిత్సతో గుండెకు భరోసా



**పామిడి, మేజర్ న్యూస్ :** గుండె పోటు లక్షణాలతో ఉన్న వ్యాధి గ్రస్తునికి సకాలంలో స్టెమి చికిత్సతో గెండెకు భరోసా కల్పించవచ్చునని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్సీ) వైద్యాధికారి డాక్టర్ శివకార్తికేయ రెడ్డి పేర్కొన్నారు. సీహెచ్సీలో బుధవారం రోగులకు స్టెమి చికిత్సపై అవగాహన కల్పించారు. అనంతరం వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ... ఛాతిలో నొప్పి, ఎడమ భుజం లాగడం, ఆయాసంగా ఉండడం, గుండె దడ, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించాలన్నారు. అవి ప్రారంభమైన మొదటి గంటలోపు ఆసుపత్రికి వస్తే ప్రాథమిక పరీక్షలు ని ర్వహించి రూ. 45వేలు విలువ గల టెనెక్లైస్ ఇంజెక్షన్ను ఉచితంగా వేయడం జరుగుతుందన్నారు. తద్వారా గుండెకు భరోసా కలిగి గుండెపోటును నివారించిన వారవుతారన్నారు. జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా వయస్సుతో సంబంధం లేకుండా గుండెజబ్బులు వస్తున్నాయన్నారు. గుండె జబ్బుల మరణాలను నివారించేందుకే రాష్ట్ర ప్రభుత్వం స్టెమి చికిత్సను అందుబాటులోకి తీసుకువచ్చింద న్నారు. స్టెమి చికిత్సపై ప్రజలకు అవగాహన ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్ర మంలో హెడ్ నర్స్ శివకుమారి, ఎద్దులపల్లి పీహెచ్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

### పదవ తరగతి, ఇంటర్‌లో మంచి ఉత్తీర్ణత సాధించాలి - జయన్న



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** విద్య తోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యం అని యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి జయన్న తెలిపారు. తిమ్మాపురం అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఇ గిరిజ మరియు యమ్ మంజుళ మరియు స్కూల్ కమిటీ ఛైర్మన్ రాము ఆహ్వానం మేరకు బుధవారం గురుకుల పాఠశాలను యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ జయన్న మరియు కంబదూరు అగ్రికల్చర్ ఎపిఓ సుజాత సందర్శించి పాఠశాలలో మొక్కలు నాటారు. తదనంతరం ఏర్పాటు చేసిన మీటింగ్ లో పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు జయన్న మోటివేషన్ స్పీచ్ ఇస్తూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. చిన్నప్పటి నుంచి తల్లిదండ్రులు ను గౌరవిస్తూ ఉపాధ్యాయులు బోధించే పాఠాలు చక్కగా విని మంచి ఉత్తీర్ణత సాధించి మీ తల్లి తండ్రులు కు మరియు ఉపాధ్యాయులుకు మరియు మీ పాఠశాలకు మంచి తీసుకోరావాలని తెలిపారు. అనంతరం పాఠశాల సిబ్బంది స్కూల్ కమిటీ ఛైర్మన్ కలిసి జయన్న ఘనంగా సన్మానించి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. చదువులో ప్రతిభ కనిబరిచిన విద్యార్థులకి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు శాంత మరియు హెల్త్ సూపర్ వైజర్, మిగిలిన సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు ప్రకాష్, శ్రీధర్ బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# గాలిమర విద్యుత్ ఉత్పత్తి పట్ల అవగాహన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిన్న ముష్టూర్ వద్ద గల ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులకు గాలి మరల ద్వారా విద్యుత్ ఎలా ఉత్పత్తి అవుతుందో సంస్థ ప్రతినిధులు వారికి పూర్తిస్థాయి అవగాహన కల్పించారు. బుధవారం పాలిటెక్నిక్ విద్యార్థులు మండలంలోని లత్తవరం సమీపంలో ఉన్న విండ్ టర్బైన్ జనరేటర్ ను అధ్యాపక బృందంతో కలిసి సందర్శించారు. పాలిటెక్నిక్ మొదటి ఏడాది నాలుగవ సెమిస్టర్ డిప్లమా ఇన్ ఎలక్ట్రికల్, అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విద్యార్థులు గాలి మరల ద్వారా విద్యుత్ ఉత్పత్తి జరిగే విధానాన్ని తెలుసుకునేందుకు విద్యార్థులు అక్కడికి వెళ్లారు. సుజిలాన్ కంపెనీ బి ఓ పి డిప్యూటీ మేనేజర్ పిసి వంశీకృష్ణ, డాక్టర్ అవినాష్, హెచ్ ఎస్ ఈ ఇంచార్జ్ వంశీకృష్ణ, సుజలాన్ ఆపరేషన్స్ ఇంచార్జ్ శక్తి వేల్ పాండ్యన్ 21 పాలిటెక్నిక్ విద్యార్థులకు 4 అధ్యాపకులకు విద్యుత్ ఉత్పత్తి గాలిమరల నుంచి ఎలా ఉత్పత్తి అవుతుందో వివరించారు. విద్యార్థులు విద్యుత్ ఉత్పత్తిలో మరిన్ని వివరాలను ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈఈఈ శాఖధిపతులు వై సురేష్ బాబు, సీనియర్ అధ్యాపకులు పి చంద్రబాబు ఎస్ అలీహాప్ హుస్సేన్, వెంకటేష్ నాయక్ పాల్గొన్నారు.



# అనంత అంటే కరవు అనుకొంటివా.. అంతర్జాతీయ ఫ్రూట్ బ్రాండ్.. ఇది సీఎం చంద్రబాబు లక్ష్యం..

▸▸ మొదటి పేజీ తరువాయి



ఉద్యాన పంటల సాగులో బ్రాండ్ అనంతను సృష్టించాల న్నారు. ఇంతకుముందు 1995 - 96లో మొదటిసారి డ్రిప్ ప్రవేశపెట్టినపుడు అనేక విమర్శలు వచ్చాయని, అయినా ముందుకు వెళ్ళామని, గత నాలుగేళ్లుగా డ్రిప్ పంపిణీ ఆగిపోయిందని, మళ్లీ తాము ప్రవేశపెడుతు న్నామని, ఉరవకొండలో సామూహిక ఇరిగేషన్ ప్రాజెక్టు కింద 50,000 ఎకరాలకు నీళ్ళందించే కార్యక్రమం చేపట్టామన్నారు. రైతు భారాన్ని తగ్గించి ఆదాయం పెంచి ముందుకు తీసుకోవడమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. గత పాలకులు 9.74 లక్షల కోట్లు అప్పు పెట్టిపోయారని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని, ఏడు నెలల్లో ఎన్నో ఇబ్బందులు పడినా కోలుకుంటున్నామ న్నారు. ఇచ్చిన మాట ప్రకారం తొందర్లోనే తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తామని, అన్నదాత సుఖీభవ పథకాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని, హంద్రీనీవా కాలువ ద్వారా నీళ్లు తీసుకువస్తామన్నారు. గత ఐదేళ్ల కాలంలో ఒక గంపమన్ను కూడా ఎత్తివేయలేదని, తాము అధికారం లోకి వచ్చిన ఐదు నెలల కాలంలోనే హెచ్ఎన్ఎస్ఎస్ కాలువపై జంగిల్ క్లియరెన్స్ చేస్తున్నామని, ఒక్క సీజన్లోనే హంద్రీనీవా కాలవ వెడల్పు పనులు చేపడతామన్నారు. అవకాశం ఉన్న ప్రతి ఎకరాకి నీళ్లు ఇవ్వాలనే తమ లక్ష్యమని, హంద్రీనీవా కాలవ వెడల్పు పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా త్వరలోనే ప్రారంభిస్తామ న్నారు.

## జిల్లాను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దుతున్నాం : జిల్లా ఇన్చార్జ్ మంత్రి, రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ.భరత్

వర్చువల్ గా జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ.భరత్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దుతున్నామని, ఇప్పటికే మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతోందన్నారు. ఈ సమ్మేళనం ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు మరింత సహాయకారిగా ఉండేందుకు దోహదం చేస్తుందన్నారు. ఈ సమ్మేళనం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చనాయుడు, జిల్లా కలెక్టర్ చాలా కృషి చేశారన్నారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెసిం గ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందిస్తు న్న పథకాలు ప్రోత్సహకాల గురించి అధికారులు, ఈ సమ్మేళనంలో పాల్గొన్న వక్తల ద్వారా రైతులు తెలుసుకోవా లన్నారు. ఈ సందర్భంగా అవార్డులు పొందిన వారికి అభినందనలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దేశంలోనే రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకుగాను కృషి చేస్తున్నారని, ఇందులో భాగంగా దావోస్ పర్యటనలో సైతం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు తీవ్ర కృషి చేశారని, దీని ద్వారా రాష్ట్రంలో మరిన్ని పరిశ్రమలు వచ్చేందుకు అవకాశం ఉందన్నారు. ఈ సమ్మేళనంలో చేసుకున్న ఎంఓయుల ద్వారా రైతులు ఇప్పటినుంచి సంవ త్సర కాలంలో మెరుగైన ఫలితాలు చూడగలుగుతా మన్నారు.

## జిల్లా నుంచి దాదాపు లక్ష టన్నుల అరటిని ఎగుమతి చేసే ప్రయత్నం మొదలు పెట్టాం : అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ

వర్చువల్ గా అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గా మారిన అనంతపురం జిల్లాలో ఉద్యాన పంటలను ప్రధానమైనవిగా భావిస్తూ రైతన్నలు కష్టపడి పంటలు పండిస్తూ హార్టికల్చర్ పరిశ్రమని దేశవ్యాప్తంగా విస్తరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దీనికి ఉదాహరణగా ఈరోజు జిల్లా నుంచి దాదాపు లక్ష టన్నుల అరటిని ఎగుమతి చేసే ప్రయత్నం మొదలు పెట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా 65 వేల టన్నుల అరటిని ఎగుమతి చేయడం జరుగుతోందని, దీనిలో ప్రభుత్వంలో కీలకమైన 3,000 కోట్ల రూపాయల టర్నోవర్ ని రైతులు ఇవ్వడం జరుగుతోందని, జిల్లా రైతాంగానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. గతంలో రుణాలు తీసుకున్న రైతుల వడ్డీని మాఫీ చేయాలని కోరారు.

## ప్రపంచ ప్రసిద్ధి చెందిన మార్కెట్లతో అనంతపురం మార్కెట్ ను ఏవిధంగా అనుసంధానం చేయాలో ఆలోచించాలి : ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ అనంతపురం జిల్లా దశాబ్దాల కాలంగా పండ్ల తోటలకు ప్రసిద్ధి చెందిందన్నారు. జిల్లాలో పండే చీని, దానిమ్మ, ద్రాక్ష తదితర పంటలు జాతీయ మార్కెట్లో ఎంత ప్రసిద్ధిగాంచా యని, ఇటీవల కాలంలో అరటి, బొప్పాయి లాంటి పంటలు పెద్ద ఎత్తున ఉత్పత్తి అవుతున్నాయని వాటికి సరైన మార్కెట్ సౌకర్యం కల్పిస్తే అధిక ధరలు లభిస్తాయన్నారు. ఉద్యాన పంటలను ప్రోత్సహించేందుకు 2014 - 19 మధ్యకాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. దానివల్ల జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఇక్కడికి వచ్చి ఉత్పత్తుల కొని అంతర్జాతీయ మార్కెట్లో విక్రయిస్తున్నార న్నారు. కొద్దిరోజుల కిందట తాడిపత్రి నుంచి బనానా రైలు పంపించడం జరిగిందని అనేక ఆవిష్కరణలు జరిగితే తప్ప ఉద్యాన పంటలకు అధిక ధరలు లభించే పరిస్థితి లేదన్నారు. ఇక్కడి నుంచి బెంగళూరు, హైదరాబాదు తదితర మార్కెట్లకు కాకుండా ప్రపంచ ప్రసిద్ధి చెందిన మార్కెట్లతో అనంతపురం మార్కెట్ ను ఏవిధంగా అనుసంధానం చేయాలో ఆలోచించాలని, దాని ద్వారా రైతులకు అధిక ధరలు లభించే అవకాశం ఉందన్నారు.

## టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలి : గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం.



గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ.. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుం దని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులను ఆదుకునే ప్రయత్నాలు చేస్తున్నార న్నారు. 2014 -19 మధ్యకాలం లో రైతులకు రాయితీతో డ్రిప్పు పరికరాలను అందజేసి ఆదుకున్నారని గుర్తు చేశారు.ప్రస్తు తం కూడా వారికి సబ్సిడీతో డ్రిప్పు ,స్ప్రింకర్లను అందించే చర్యలు చేపడుతున్నారు. జిల్లాలో టమోటా పంటను ఎక్కువగా పండిస్తారని వారికి గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలి : కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ.. కళ్యాణదుర్గంలో 30 వేల ఎకరాలలో ఐదు లక్షల టన్నుల టమోటాను రైతులు సాగు చేశారన్నారు. ధరల హెచ్చుతగ్గుల సమయంలో వారి పంటను కాపాడుకోవ డానికి రైతులకు ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. అలాగే ఈ ప్రాంతంలో పండే మామిడికి మంచి పేరు ఉందని, మామిడికి సైతం ప్రాసెసింగ్ యూనిట్ ను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే చింతపండు కూడా ఈ ప్రాంతంలో ఎక్కువగా పండుతుందని ఆ పంటను అధిక ధరలకు అందుకునేందుకు రైతులకు కోల్డ్ స్టోరేజ్ ను ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. అనంత ఉద్యాన సమయాలలో వివిధ కంపెనీలు స్టాల్స్ ని ఏర్పాటు చేశారని, వారి స్టాల్స్ ను నియోజకవర్గాలలో ఏర్పాటు చేస్తే ఆ కంపెనీల పరికరాలు,తదితర అంశాలపట్ల రైతులకు అవగాహన కలిగి వారికి మేలు కలుగుతుందన్నారు.

## రాయితీపై డ్రిప్పు, స్ప్రింక్లర్లను ఐదు ఎకరాల నుంచి పది ఎకరాలకు పెంచి రైతులకు అందించాలి: రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత.



రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ, రైతులకు రాయితీపై డ్రిప్పు మరియు స్ప్రింక్లర్లను ఐదు ఎకరాల వరకు ఇస్తున్నారని, వాటిని ఐదు ఎకరాల నుంచి పది ఎకరాలకు పెంచి అందించాలన్నారు. జిల్లాలో అరటి, చీని, బొప్పాయి, మిర్చి, టమోటా, దానిమ్మ, సీతాఫలం పంటలు పండిస్తున్నారు. జిల్లాలో గ్రోత్ ఇంజన్ గా గుర్తించిన పంటలతోపాటు సీతాఫలం, దానిమ్మలను కూడా చేర్చాలని ఆమె కోరారు. డ్రోన్ ద్వారా మందుల పిచికారి చేసేందుకు ఎకరాకు 630 రూపాయలు తీసుకుంటున్నారని, ఈ ధరను తగ్గించే ఏర్పాట్లు చేయాలన్నారు. కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లా రైతులు లక్షలకు లక్షలు పెట్టుబడులు పెట్టి చీనీ, దానిమ్మ, ద్రాక్ష, బొప్పాయ, సీతాఫలం, టమోటా వంటి పంటలు సాగు చేస్తున్నారన్నారు. వీటి ఉత్పత్తులకు దేశంలోనే మంచి గిరాకీ ఉంటుందని అన్నారు. అయితే రైతులకు మార్కెటింగ్ సౌకర్యం సరిగా లేక దళారుల చేతిలో పడి మోసపోతున్నారన్నారు. ధరలు తగ్గిన సమయంలో టమోటా రైతులు నష్టపోకుండా మద్దతు ధర ప్రకటించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్ గా తయారు చేయాలన్న ఉద్దేశంలో ఉన్నారని, అయితే రైతులు పండించిన పంటలకు సరైన మార్కెటింగ్ సౌకర్యం, ధరలు కల్పించినప్పుడే ఇది సాధ్యమవుతుందన్నారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఈ అంశాన్ని ప్రత్యేకంగా తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# ఇది జెసి మార్క్..

▸▸ మొదటి పేజీ తరువాయి



మా సహకారం మీకు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. నిండు సభలోనే జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి దుశాలువాతో ఘనంగా సన్మానించారు.

## అరటి ధరలు తగ్గకుండా చర్యలు తీసుకోవాలి.. జెసి ప్రభాకర్ రెడ్డి..

అనంత ఉద్యానవన సమ్మేళనంలో జెసి ప్రభాకర్ రెడ్డి ప్రసంగం ఆకట్టుకుంది. తమ ప్రాంతంలో అరటిపంట శిశు కల్చర్ ద్వారా సాగు చేస్తున్నారన్నారు. కొన్ని సందర్భాల్లో అరటి ధరలు తగ్గుతున్నాయని.. ఆ ధరలు తగ్గకుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అనంత ఉద్యాన సమయాలను లాంటి మంచి కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ దీన్ని ఇకపై కూడా ఇలాగే కొనసాగించి అనంత జిల్లా ఉద్యాన రైతుల ఆర్థిక స్వాలంబనకు కృషి చేయాలని కోరారు.

# సత్యసాయి కాలనీకి 4రోజుల నుంచి తాగు నీరు బంద్

## వేసవి రాకనే తాగునీటి కష్టాలు ప్రారంభం

## తాగునీరు లేక లబోదిబోమంటున్న కాలనీవాసులు

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని సత్య సాయి కాలనీ నందు గత వారం రోజులగా త్రాగునీరు లేక దిక్కు తోచిన పరిస్థితిలో తాగునీరు కోసం మహిళలు ఎదురుచూస్తూ పడిగాపులు కాస్తున్నారు ఉన్నారు. కాలనీ నందు సత్యసాయి వాటర్ గానీ పంచాయతీ బోరు నీరు గాని రాకపోవడంతో మహిళలు త్రాగడానికి నీరు లేక నానా అవస్థలు పడుతున్నా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోకపోవడంతో సమస్య ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. కాలనీ నందు పంచాయతీ బోరు ఉన్నా కాలనీ నందు పైప్ లైన్లు ఏర్పాటు చేయక పబ్లిక్ కులాయిలు కూడా ఏర్పాటు కాకపోవడంతో పంచాయతీ బోర్ వాటర్ ను సరఫరా చేయలేని పరిస్థితిలో పంచాయతీ బోర్ (మోటారు) నిరుపయోగంగా మారిపోయింది. కనీసం కాలనీ నందు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని కనీస పర్యవేక్షణ



లేకపోవడంతో తాగునీటి సమస్యను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని దుస్థితి నెలకొంది. ఎండాకాలం మొదలైందంటే నీటి ఎద్దడి ఏర్పడుకుండా చూసుకోవాల్సిన ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రం ఏమి తెలియకున్నట్లు వ్యవహరించడం చాలా బాధాకరమని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.

## గ్రామంలో సొంత నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు



తాడిపత్రి మేజర్ న్యూస్ : జేసీ ఫ్యామిలీ అభిమాని, టిడిపి నాయకులు పొలి మేర మురళీమోహన్ రెడ్డి సొంత నిధులు కేటాంపుతో మండల పరిధిలోని పులి ప్రొద్దుటూరు గ్రామం లో 4వ రోజు బుధవారం కూడ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేసీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల తో ఊరి అభివృద్ధి లక్ష్యంగా అడుగు లు వేస్తున్నామన్నారు.మా ఊరు మన బాధ్యత అనే కార్యక్రమ ని జెసిబి ఏర్పాటు చేసి ఊరి అభివృద్ధి కోసం గత నాలుగు రోజులుగా పలు కార్యక్రమాలు జరిపినట్లు తెలిపారు. అలాగే పొలాలకి వెళ్లే రహదారులలో ఉన్న గుంతలను పుడ్చడం జరిగింది అన్నారు. కాలువకు సిమెంట్ పైపులు ఏర్పాటు చేసి రైతుల కోసం రహదారి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. అనంతరం సమస్య పరిష్కారం కావడంతో స్థానిక రైతులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో సహాయకులు పొలిమేర నారాయణ రెడ్డి, మదూరు నాగేశ్వర రెడ్డి,మల్లా యోగనంద రెడ్డి, పల్లె సుధాకర్ రెడ్డి,పొలిమేర రామ్మోహన్ రెడ్డి,పల్లె విజయ్ రెడ్డి, పడమల మహేశ్వర్ రెడ్డి, మస్తాన్ పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణాపై చర్యలు తీసుకోండి

### - జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్...



పుట్టపర్తి మేజర్ న్యూస్: దారిద్ర రేఖకు దిగువన కల పేదలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యం అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టాలని శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వంశీకృష్ణ రెడ్డి తో కలిసి ఆయన జిల్లాలోని సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజలకు ఎండీయూ వాహనాల ద్వారా, రేషన్ డీలర్ల ద్వారా పంపిణీ చేసే నిత్యవసర సరుకులలో ఎలాంటి అక్రమ లావాదేవీలకు తావు లేకుండా నిష్పక్షికంగా పంపిణీ జరిగే విధంగా చూడాలని అధికారులు ఆదేశించారు. రేషన్ బియ్యం ఇతర ప్రాంతాలకు అక్రమ రవాణా జలగకుండా అధికారులు గట్టి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## నేడు సూపర్ కింగ్స్ చెస్ అకాడమీ 2 బ్రాంచ్ ప్రారంభం

అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ : నగరంలోని సాయి నగర్ రెండవ క్రాస్ లో సూపర్ కింగ్స్ చెస్ అకాడమీ బ్రాంచ్ 2 ను గురువారం ఉదయం ప్రారంభిస్తున్నట్లు చెస్ కోచ్ హుస్సేన్ ఖాన్ తెలిపారు. జిల్లా నుంచి రాష్ట్ర సౌత్ జోన్ జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా నగరంలో రెండవ బ్రాంచ్ ను ప్రారంభిస్తున్నామని తెలిపారు. నగరంలోని నడిబొడ్డున అన్ని వర్గాల వారికి సౌకర్యవంతంగా ఉండేందుకు ప్రత్యేకంగా సాయి నగర్ లో నూతన బ్రాంచ్ ప్రారంభిస్తున్నామని ఆయన తెలియజేశారు. ఈ అంశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## నులిపురుగుల దినోత్సవం వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జాతీయ నులిపురుగుల దినోత్సవ వాల్ పోస్టర్లను అనంతపురం రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దివాకర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగులు వల్ల విద్యార్థుల్లో పెరుగుదల తగ్గిపోతుందని, ఆరోగ్యంగా ఉండరని తెలిపారు. విద్యార్థుల్లో నులిపురుగుల నివారణ కోసం ప్రభుత్వం ఫిబ్రవరి 10న జాతీయ నులిపురుగుల పురుగుల దినోత్సవం నిర్వహించి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో విద్యార్థులకు నులి పురుగుల నియంత్రణ మాత్రలను అందించడం జరుగుతుందని, ప్రతి విద్యార్థి తప్పనిసరిగా వేసుకోవాలని తెలిపారు. అనంతపురం రూరల్ మండలం వ్యాప్తంగా 129 ప్రభుత్వ పాఠశాలలో, 131 అంగన్వాడి సెంటర్లు,101 ప్రైవేట్ , ఏడెడ్ స్కూల్స్,41 జూనియర్ కాలేజీలు పరిధిలో50,949 మంది విద్యార్థులు ఉన్నారని, వీరందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు అందజేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా. మనోజ్, ఎంఈఓ వెంకట స్వామి, వైద్యశాఖ , విద్యాశాఖ సంబంధించిన అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## గీత కార్మికులతో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సమీక్ష



రాయదుర్గం , మేజర్ న్యూస్: రాయదుర్గం ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ స్టేషన్ పరిధిలోని గీత కార్మికులు సమన్వయంతో ప్రభుత్వం కేటాయిస్తున్న మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకోవాలని అనంతపురం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ముని స్వామిలు సూచించారు. పట్టణంలోని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కార్యాలయంలో సీఐ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో గీత కార్మికుల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం గీత కార్మికుల కులాలకు కేటాయించిన మద్యం షాపుల గురించి వివరించారు. రాయదుర్గం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఈడిగ కులాలకు రెండు, గౌడ కులానికి ఒకటి, గౌండ్ల కులానికి ఒక మద్యం దుకాణాలను కేటాయించినట్లు తెలిపారు. అంతకుముందు ఎక్సైజ్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి, నమోదు చేయబడిన కేసుల వివరాల గురించి తెలుసుకున్నారు.

## మెదడువాపు వ్యాధి నివారణపై సమీక్ష సమావేశం

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం మలేరియా విభాగం నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీదేవి అధ్యక్షతన మెదడు వాపు వ్యాధి నివారణ , నియంత్రణ చర్యలపై మునిసిపల్ అధికారులు , సబ్ యూనిట్ అధికారులకు సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశము నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ మెదడు వాపు వ్యాధి నియంత్రణకు పంచాయితీ రాజ్, మున్సిపల్ , వైద్య ఆరోగ్యశాఖ కలిసి తగిన దోమ నియంత్రణ చర్యల ను చేపట్టడం ద్వారా దోమల వల్ల వచ్చే జబ్బులను నియంత్రించి ప్రజల ఆరోగ్య స్థితిని మెరుగుపరచడానికి కృషి చేయాలని తెలిపారు. జిల్లా మలేరియా నివారణ అధికారి ఓబులు మాట్లాడుతూ పంచాయతీ మరియు మున్సిపల్ అధికారులు కాల్వలలో పెరుకు పోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తూ అబేట్, బి టి ఐ పౌడర్, బిటిఐ లిక్విడ్ వంటి మందులతో దోమల ఆర్వాలను నియంత్రణ చేసే మందులను మురుగునీటి కాలువలలో స్ప్రే చేయించాలని సూచించారు.

ఈ వ్యాధిపై దోమల నియంత్రణను గురించి నిరంతరం ప్రజలకు అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ




సమావేశంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మైక్రోబయాలజీ విభాగము అధిపతి డాక్టర్ శాంతిరెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రులలో చేరిన అనుమానిత మెదడువాపు కేసుల సరే బ్రో స్పైనల్ ఫ్లూయిడ్ (సీరం ) సేకరించి మైక్రో బయాలజీ ల్యాబ్ కు వీలైనంత తొందరగా పంపించినట్లయితే వ్యాధి నిర్ధారణ చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైక్రో బయాలజీ సైంటిస్ట్ డాక్టర్ అనురాధ, ఆరోగ్య విస్తరణ అధికారి గిరిధర్ రెడ్డి, జిల్లాలోని మునిసిపాలిటీల శానిటరీ ఇన్స్పెక్టర్లు, మలేరియా సబ్ యూనిట్ అధికారులు పాల్గొన్నారు.

# పురం అభివృద్ధే బాలయ్య ధ్యేయం

### - హిందూపురానికి నీటి కొరత తీర్చిన భగీరథుడు బాలయ్య -బాలయ్య పై ప్రశంశలు కురిపించిన మంత్రి సవిత

హిందూపురం మేజర్ న్యూస్: ఆనాడు 1986వ సంవత్సరంలో స్వర్గీయ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు హిందూపురం ప్రాంతంలో చేనేత పారిశ్రామిక స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల స్థాపించి ఈ ప్రాంత ప్రజలకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించి ఆదుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తండ్రి బాటలో తనయుడు సినీ నటుడు పద్మభూషణ్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక దృష్టి సాధించి వెంటనే రాష్ట్ర చేనేత పారిశ్రామిక శాఖ సంబంధించి ఆదేశాలు జారి చేయడంతో వెంటనే మూసివేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను పునర్ ప్రారంభించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా సెంటర్లను ప్రారంభించి లక్షలాదిమంది చేనేతలకు అలాగే నిరుద్యోగులకు ఉపాధి కల్పించే దిశగా అడుగుల ముందుకు వేశారు. ఈ సందర్భంలోనే బుధవారం హిందూపురంలో స్థానిక పట్టణంలోని చేనేత టెక్స్టైల్స్ పారిశ్రామిక శిక్షణ( స్కిల్ డెవలప్మెంట్) కేంద్రాన్ని బీసీ సంక్షేమ, చేనేత, టెక్స్టైల్స్ మంత్రి సవిత బుధవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లాహిందూపురం పట్టణంలో గతఏళ్ల క్రితం ఏర్పాటుచేసిన చేనేత,జౌళి శిక్షణ కేంద్రాన్ని మంత్రి చేతుల మీదుగా పున ప్రారంభించారు. జరిగిన కార్యక్రమంలో తొలుత చేనేత,జౌళి శిక్షణ కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి పున ప్రారంభించారు. మంత్రి సవితమ్మ మాట్లాడుతూ.. ఆదరణకు నోచుకోలేక వెనుకబడిన చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకు రావాలన్నఉద్దేశంతోసీఎం నారా చంద్రబాబు నాయుడు సంకల్పించారన్నారు. ఇదేవిధంగా





మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చి వారికి ఉచితంగా కుట్టు మిషన్లు కూడా ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నత అధికారులు, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కొల్లుకుంట అంజనప్ప, ఎమ్మెల్యే కార్యదర్శి శ్రీనివాసరావు , బాలాజీ, కౌన్సిలర్లు అంజలి, దుర్గా నవీన్ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్నతోనే గ్రామాల అభివృద్ధి

### - ఎమ్మెల్యే శ్రావణి శ్రీ

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: మండల కేంద్రం లోని బిందెల కాలనీలో రూ. 30 లక్షల వ్యయం తో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని మరోసారి రుజువు చేసిన ఘనత మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో పసుపుల శ్రీరామ్ రెడ్డి,తహసీల్దార్ పుణ్యవతి, ఎంపీడీఓ సల్మాన్ రాజ్ మాజీ సర్పంచులు అశోక్, ఎస్. నారాయణస్వామి, లక్ష్మీనారాయణ,రవీంద్ర ఓబులపతి, పంచాయతీ రాజ్ అధికారులు మద్దిలేటి, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రాల్లో 'ఈసీసీ' డే

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండలం దేమకైతే పల్లి పంచాయితీ కొర్లకుంట గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ శాంతి ఆదేశాల మేరకు సూపర్వైజర్ లలితమ్మ ఆధ్వర్యంలో ఈసీసీ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మూడు సంవత్సరముల పిల్లలు తయారు చేసినటువంటి ప్రీస్కూల్ మెటీరియల్సు లబ్ధిదారులకు చూపిస్తూ వారి యొక్క మేధో అభివృద్ధికి గణిత అభివృద్ధికి భాషాభివృద్ధికి కండరాల అభివృద్ధికి ఎలా ఉపయోగపడతాయో తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచరు మాలిన ఆయా జ్యోతి, వైద్య సిబ్బంది గ్రామంలోని లబ్ధిదారులందరూ హాజరై కార్యక్రమాన్ని ప్రతినెల అంగన్వాడి కేంద్రంలో ఐదవ తేదీ ఈసీసీ ఈ డే నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమానికి మూడు సంవత్సరముల పిల్లల తల్లిదండ్రులకు తక్కువ బరువు ఉన్న పిల్లలకు అదనంగా ఆహారం ఇవ్వవలసిందిగా అవగాహన కల్పించడం జరిగినది.



# చేనేతలకు రావాల్సిన బకాయిలన్నీ వసూలు చేస్తాం

**-సీఎం సానుకూలంగా స్పందించడం ఆనందకరంగా ఉంది.**
**-విలేఖరుల సమావేశంలో**
**చేనేత వస్త్రవ్యాపారులసంఘం నాయకులు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరంలోపట్టుచీరల వ్యాపారస్థులకు రావాల్సిన బకాయిలు వసూళ్లు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అవసరమైతే రుణాలు ఎగరకొట్టే వారి దుకాణాల ఎదుట నిరాహార దీక్షకు పైతం సిద్ధంగా ఉన్నామని చేనేత పట్టుచీరల తయారీ, వస్త్రవ్యాపారుల సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు వారు బుధవారం విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వస్త్ర వ్యాపారులసంఘం పట్టణ అధ్యక్షుడు గి్రరాజు రవి మాట్లాడుతూ... చేనేతల సమస్యలపై ముఖ్యమంత్రిచంద్రబాబును కలిసి వివరిం చేలోపే ముఖ్యమంత్రే స్వయంగా మా సమస్యలను ప్రస్తావించి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం శుభపరిణామమన్నారు. అంతేకాకుండా మా సమస్యలను ఓపిగ్గా విని శాశ్వత పరిష్కారానికి చొరవ చూపడం ముఖ్యమంత్రి దూర దృష్టికి
నిదర్శనమన్నారు.ప్రదానంగా ధర్మవరం చేనేత పట్టు వ్యాపారస్థులనుంచి హైదరాబాద్, విజయవాడ ప్రాంతాలలో భారీ ఎత్తున బకాయిలు పడ్డారని, వాటిని వసూళ్లు చేసే దిశగా చర్యలు తీసుకోవడంతోపాటు జీఎస్టీ గురించి కూడా కేంద్రం తో చర్చించి తగ్గిస్తే చేనేత మనుగడ సాధ్యమవుతుందని సీఎంతో పేర్కొన్నట్లు వారు తెలిపారు. బకాయిలు వసూళ్లు అయ్యేలా చర్యలు తీసుకుంటామని,అదేవిధంగా కేంద్రంతో చర్చించి జీఎస్టీ తగ్గించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామని సీఎం పేర్కొన్నారన్నారు. అదేవిధంగా ఈ నెల 23న ధర్మవరం చేనేత వ్యా పారస్థులకు ఎవరెవరు బకాయిలు పడ్డారో వారి వద్దకే ఐక్యంగా వెళ్లి వసూళ్లకు శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. ఎవరైన బుకాయిస్తే అందరం సమిష్టిగా నిరాహార దీక్షచేయడానికైన సిద్దపడి వెళ్తున్నామన్నారు. బకాయిలుపడ్డ వ్యా పారస్థులు కూడా మా పరిస్థితులు అర్థం చేసుకుని మా బకాయిలు తీర్చేలా సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఇక బకాయిలుపై తాడోపేడో తేల్చుకోక తప్పదని వారు ఘాటుగా హెచ్చరించారు. బకాయిలు వసూళ్లు చేయడానికి కదిరి ఎమ్మెల్యేకందికుంట వెంకటప్రసాద్ తమకు సహాయ సహకారాలు అందిస్తున్నారని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు శ్రీనివాసులు, రంగా శీన, రంగం ఆది, బీర్ కేశవ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల తీరుపై మంత్రి ఎస్ సవిత ఆగ్రహం

**-గ్రామాల్లో లోపించిన పారిశుధ్యం**
**-డ్రైనేజీలు శుభ్రం చేయరా**
**కార్యాలయాలు వదిలి**
**-గ్రామాల్లో తిరగండి సమస్యలు పరిష్కరించండి**
**-నిధులు ఇవ్వలేదా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు**
**-పనిచేయకపోతే సెలవులో వెళ్ళండి**



**గోరంట్ల, మేజర్ న్యూస్** : గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించిందని ఎక్కడ చూసినా డ్రైనేజీలు నిండి రోడ్లపైకి ప్రవహిస్తున్నాయని అధికారులు ఏమి చేస్తున్నట్లు సచివాలయ ఉద్యోగులు అసలు ఉన్నారా అని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్ సవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం గోరంట్ల మండలంలోని మేరెడ్డిపల్లి గ్రామంలో కోటి 14 లక్షలతో బీటీ రోడ్డు ప్రారంభోత్సవం విచ్చేసిన సందర్భంగా మంత్రి దృష్టికి సమస్యలు వచ్చాయి, కనీసం మంత్రి పర్యటన ఉందని తెలిసిన అధికారులు ఇంత నిర్లక్ష్యమా అంటూ ఎంపీడీవో నరేంద్ర కుమార్, ఈఓ ఆర్ డి శివయ్య, సచివాలయ ఉద్యోగులపై మండిపడ్డారు. అయితే గ్రామంలోని ఓవర్ హెడ్ ట్యాంక్ పూర్తిగా నిండి ప్రవహిస్తూ రోడ్లపై వెళుతుండడంతో త్రాగునీరు ఇలా వృధా చేస్తారా అంటూ ప్రశ్నించారు. కనీసం వాటర్ మెన్ కూడా లేరా అని ప్రశ్నించారు. కార్యాలయాలకి పరిమితమైతే గ్రామాలలో సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని గ్రామాలలో తిరగాలని సూచించారు. సచివాలయ ఉద్యోగులు సమయానికి వచ్చి తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని, ఎవరు నిర్లక్ష్యం చేయకూడదని ఎవరికైనా ఇష్టం లేకపోతే సెలవులో వెళ్లాలని ఇకనుండి ఫిర్యాదులు రాకుండా పనిచేయాలన్నారు. నిధులు ఇస్తున్నాం కదా ఎందుకు మండల అధికారులు ఇంత నిర్లక్ష్యం అని అసహనం వ్యక్తం చేశారు. రెవెన్యూ సదస్సులు పెట్టిన తన దృష్టికి ఇంకా పాస్ పుస్తకాలు రాలేదని ఇవ్వలేదని అడంగల్ ఎక్కించలేదని ఫిర్యాదులు వస్తున్నాయని ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని తహసిల్దార్ మారుతికు సూచించారు. మళ్లీ గ్రామాన్ని సందర్శిస్తారని ఇలాగే డ్రైనేజీలు సమస్య ఉంటే మరోలా ఉంటుందని ప్రతి ఒక్కరు అధికారులు గ్రామాలు తిరిగి సమస్యలపై దృష్టి సారించాలని సూచనలు చేశారు. ప్రజా ప్రతినిధులు కూటమి నాయకుడు కూడా అధికారులతో పనులు చేయించాలని ఎవరైనా అధికారులు నిర్లక్ష్యం చేస్తే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పట్టణంలోని వంకలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న జి నాగేశ్వం రావుపై సస్పెండ్ వేటు పడింది. సత్యసాయి జిల్లా విద్యాశాఖాధికారి జి. కిష్టప్ప బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పాఠశాల పని వేళలలో గత కొన్ని రోజులుగా ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు మద్యం సేవించి రావడంతో పాటు విద్యార్థుల పట్ల అసభ్యంగా, దురుసుగా ప్రవర్తిస్తుండటంతో పిల్లల తల్లిదండ్రులు పోలీసులకు, ఇరువురు మండల విద్యా శాఖాధారులకు ఫిర్యాదు చేశారు. వీరందరూ పాఠశాల విచారణ చేపట్టారు. అనంతరం పోలీసులు ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావుపై పోక్సో చట్టం మేరకు కేసు నమోదు చేశారు. దీనిపై జిల్లా విద్యాశాఖా ధికారి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## ట్రాఫిక్ నిబంధనలు అందరూ పాటించాలి

**- ధర్మవరం ట్రాఫిక్ ఎస్సై ఎస్ వెంకట రాముడు**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ వి రత్న ఆదేశాలు మేరకు ధర్మవరం డిఎస్పీ హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణం లో ట్రాఫిక్ బందోబస్త్ చర్యలు కట్టు దిట్టం చేశామని ధర్మవరం ట్రాఫిక్ ఎస్సై ఎస్ వెంకట రాముడు పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యంగా రహదారి భద్రతా మాసోత్స వాలు సందర్భంగా హెల్మెట్ వాడకం పై జిల్లా ఎస్ పి వి.రత్న ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఈ విషయం అందరూ గమనించాలని, ప్రతీ ఒక్కరూ ఈ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు అరికట్టవచ్చును అని అన్నారు. రోడ్డు కు అడ్డంగా ద్విచక్ర వాహనాలు నిలుపరాదన్నారు. స్పీడ్ కు కళ్లెం వేయాలన్నారు.ట్రాఫిక్ పై ఈ మేరకు ఆటో,ఇతర వాహనాలు వారికి రోడ్డు పక్కన పండ్లు అమ్మేవారికి ఈ విషయంలో అవగాహన కల్పించామన్నారు. రోడ్డు భద్ర తా నిబంధనలు అందరూ పాటించాలన్నారు. హెల్మెట్ ధరించిన యెడల ప్రమాదాలు అరికట్టవచ్చును అన్నారు.

## నసనకోట ముత్యాలమ్మ హుండీ లెక్కింపు..



**రామగిరి మేజర్ న్యూస్ :** రామగిరి మండలం లో ప్రఖ్యాతిగాంచిన నసన కోట ముత్యాలమ్మ దేవాలయంలో బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా దేవాదాయ అధికారి నరసింహారాజు, ముత్యాలమ్మ ఆలయ ఈవో వెంకటేష్ మాట్లాడుతూ మూడు లక్షల ఎనబై వేలు ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుధాకర్ యాదవ్, బ్యాంకు సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జక్కస ముద్రం, పూలచెట్ల పల్లిలో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ కార్య క్రమాన్ని చేపట్టడం జరిగింది. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.46లక్షల వ్యయంతో మలసముద్రం పంచాయతీలోని జక్కసముద్రం, పూలచెట్ల పల్లిలో సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ సందర్భంగా మలసముద్రం సర్పంచ్ సువర్ణ అశ్వర్థరెడ్డి చేతుల మీదుగా సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సాధిస్తుండటం ఆనందదాయకమని, భవిష్యత్తులో కూడా ప్రజలకు అవసరమైన మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర మంత్రి సవితమ్మ, ఎంపీ పార్థసారథిల ఆశీర్వాదంతో సాధిస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తేదేపా ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డితో పాటు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తహశీల్దారుకు సన్మానం



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్ధం తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ఉదయ శంకర్ రాజును తహశీల్దార్ కార్యాలయంలో స్థానిక బిజెపి నాయకులు పూలమాలలతో సన్మానించి మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ కేఈ పవన్ కుమార్, కే నారాయణరెడ్డి, తోగట రవిశంకర్, వేణుగోపాల్, రాజు, తిప్పే స్వామి, మహాదేవ్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లాలోని తిరుమల పుణ్యక్షేత్రంలో రథసప్తమి సందర్భంగా బ్రహ్మోత్సవాల యొక్క కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని ఎస్బిఐ కాలనీకి చెందిన మానస నోకియా కళాకేంద్రం బృందం వారు ఆలపించిన పాటలు, వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మానస నృత్య కళా కేంద్రం గురువు మానస మాట్లాడుతూ తిరుమలలో ఇటువంటి బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి మాకు ఆహ్వానం అందడం జరిగిందని అందుకే ఈనెల నాలుగవ తేదీన తిరుమలలో ప్రదర్శన ఇవ్వడం జరిగిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. గురువు మానస వెంకటేశ్వర స్వామి వేషధారణలోనూ కృష్ణ అన్నమయ్య వేషధారణ అందర్నీ అలరారించాయి. ఈ కార్యక్రమంలో మొత్తం 25 మంది శిష్య బృందం పాల్గొనడం జరిగిందని తెలిపారు. తదుపరి బృంద నాట్యంతో పాటు కోలాట ప్రదర్శనలతో కూడా తాము నిర్వహించడం జరిగిందని తెలిపారు. స్వామివారి ఆశీర్వాదంతో కార్యక్రమం దిగ్విజయంగా ముగిసిందని తెలిపారు. ఇటువంటి అవకాశాన్ని తిరుమల దేవస్థానం వారు మాకు ఇవ్వడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు.

# పట్టుదలతో చదివితే దేన్నైనా సాధించగలం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని కల్యం గ్రామంలో ఉన్న బాల మేధావి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఆర్‌డిఓ నందు సీనియర్ సైంటిస్ట్. జిగా పని చేస్తున్న ఎం గంగాధర్ హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన 10వ, తరగతి విద్యార్థులతో కెరీర్ గైడెన్స్ పై సూచనలు ఇచ్చి పదవ తరగతి అనంతరం ఎటువంటి కోర్సులు తీసుకుంటే భవిష్యత్తు ఎలా ఉంటుంది అనే విషయాలపై విద్యార్థులకు వివరించి తదుపరి విద్యార్థులు ఏకాగ్రతతో ఎలా చదవాలి వాటిని ఏ విధంగా అన్వయించుకోవాలి చదివిన అంశాలు దీర్ఘకాలం గుర్తు ఉండాలంటే మనం ఏ పద్ధతి పాటించాలి అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఏం వన్నూరు స్వామి మాట్లాడుతూ వెనుకబడినటువంటి ప్రాంతం నుండి దేశం గర్వించదగ్గ సైంటిస్ట్ గా ఎదిగిన ఎంత ఎదిగిన అంతే ఒదిన మహనీయుడు గంగాధర్ ఇలాంటి వ్యక్తి ఈ వెనకబడిన ప్రాంతం విద్యార్థులకు సరైనటువంటి మార్గ నిర్దేశం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గుండుమల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం..



మడకశిర మేజర్ న్యూస్:మడకశిర మండల పరిధిలో గల కే.గుండుమల గ్రామంలో బుధవారం రోజు పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ అధికారి తిమ్మప్ప ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.అనంతరం ఆయన మాట్లాడుతూ..రబి సీజన్లో వరి పండించే రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి సీజన్లో చలి ఎక్కువగా ఉండడంతో ఎదుగుదల తక్కువగా ఉంటుందని అందుకు సూపర్ ఏ పాస్పెట్ ను వరి పంటకు వేయాలని రైతులకు అవగాహన కల్పించారు.

# అగళి సచివాలయంలో ఆధార్ కేంద్రం పునః ప్రారంభం



అగళి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన అగళి గ్రామ సచివాలయంలో ఆధార్ కేంద్రం ప్రారంభమైనట్లు డిజిటల్ అసిస్టెంట్ రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా డిజిటల్ అసిస్టెంట్ రవికుమార్ మాట్లాడుతూ ఆధార్ కేంద్రంలో చిన్నపిల్లలకు కొత్త ఆధార్ కార్డులను తీయుట ,మొబైల్ నెంబర్ లింక్ చేయుట, పేరులో తప్పులు సరిదిద్దుట, పుట్టిన తేదీ నమోదు చేయుట, పుట్టిన తేదీ మార్పులు, అడ్రస్ మార్పులు, బయోమెట్రిక్ అప్ డేట్, ఈమెయిల్ అప్డేట్, మేల్, ఫిమేల్ జెండర్ మార్పులు, తదితర వాటికి ఆధార్ కార్డులో చెర్పులు మార్పులు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆధార్ కార్డు సమస్యలు ఉన్నవారు మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# దివ్యాంగ క్రీడాకారునికి లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ ఆర్థిక సాయం



లేపాక్షి,మేజర్ న్యూస్: ఈ నెల 15 నుంచి 18వ తేదీ వరకు నేపాల్ దేశంలో జరిగే టి-20 సిరీస్ ఆడ డానికి ఇండియన్ టీం కు సారథ్యం వహిస్తున్న హిందూపురానికి చెందిన దివ్యాంగుల క్రికెట్ ఇండియన్ టీం కెప్టెన్ వసంత్ కుమార్ ను అభినందించి, రూ.5000 ఆర్థిక సాయం ను లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ సి. రమా నందన్ బుధవారం అందజేశారు.అదే విధంగా నేపాల్ లో జరిగే ఈ సిరీస్ లో బాగా ఆడి విజేతగా నిలవాలని ఆకాంక్షించారు. తనను ప్రోత్సహిస్తూ ప్రోత్సహిస్తూ సాయం అందజేసిన చైర్మన్ రామానందన్ కు వసంత కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# అవార్డు గ్రహీతకు సన్మానం



గాండ్లపెంట,మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు బుధవారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రశంసా పత్రం, అవార్డు అందుకున్న కంప్యూటర్ ఆపరేటర్ కె. రాంప్రసాద్ రెడ్డి ని మండల పరిషత్ అధ్యక్షురాలు గంగో జమ్మ ,ఎంపీడీవో వెంకట్రామి రెడ్డి, ఏపివో మంజునాథ్, ఈసీ సుబ్బారెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు రాజశేఖర్, శ్రీనివాసులు ,అక్బర్ అలీ, మహేష్ ఫీల్డ్ అసిస్టెంట్లు ఘనంగా పూలమాలలతో దుశ్యాలువలతో సన్మానించారు. తన అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని, అధికారుల సహకారంతోనే సాధ్యమైందని రానున్న రోజుల్లో మరింతగా సేవలందిస్తానని రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. తనను సన్మానించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు ధన్యవాదములు తెలియజేశారు.

# అన్యాక్రాంతమైన భూములను పేదలకు పంచాలి

## - రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ




పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : భూ కబ్జాదారుల కబంధ హస్తాలలో ఉన్న భూములను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూమిలేని నిరుపేదలకు పంచి పెట్టాలని పట్టణ సమీపంలో ఉన్న భూములను ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలకు మంజూరు చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో సువర్ణకు బుధవారం వినతిపత్రం అందజేశారు. గతంలో అనేక పోరాటాల ద్వారా భూ పంపిణీ, ఇంటి స్థలాల కొరకు ఎన్నో ఉద్యమాలు రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించామని, ఆ సందర్భంగా భూమిలేని, ఇంటి స్థలాలు లేని నిరుపేదల 6 మంది ఆర్జీలను కలెక్టర్ కు అందజేశామని, పుట్టపర్తి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి,తదితర ప్రాంతాల్లో ఇతర ప్రాంతాల నుండి వచ్చి వివిధ పనుల రీత్యా అద్దె ఇళ్లలో నివాసముంటున్న పేదలకు ఇంటి పట్టాలను మంజూరు చేయాలని, చిన్న చిన్న వ్యాపారాలు, రోజు కూలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని వీరికి వచ్చే ఆదాయంతో బాడుగులు కూడా చెల్లించలేని దుస్థితిలో ఉన్నారని, వారి జీవనం దుర్భరంగా మారుతోందని కావున వారికి ఇల్లపట్టాలను మంజూరు చేసి పక్క గృహాలు నిర్మించాలని వారు కోరారు. లేనిపక్షంలో రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ధర్నా ,కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మల్లెల గంగాధర్, పుట్టపర్తి మండల కార్యదర్శి శంకర్, నల్లమాడ చంద్ర ఇలియాజ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మునీర్, రైతు సంఘం నాయకులు రామచంద్ర, వెంకటయ్య ,లక్ష్మీదేవి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల క్రీడాకారుడుకి ఆర్థిక సహాయం అందజేసిన వైసిపి నాయకులు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ఈ నెల 15 నుండి 18వ తేదీ వరకూ నేపాల్ దేశంలో జరుగు టి-20 సిరీస్ ఆడడానికి మన ఇండియన్ టీం కు సారథ్యం వహిస్తున్న హిందూపురానికి చెందిన దివ్యాంగుల క్రికెట్ ఇండియన్ టీం కెప్టెన్ వసంత్ కుమార్ ను అభినందించి, సత్కరించిన వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి, స్థానిక పట్టణంలో వైసీపీ కార్యాలయంలో వసంత కుమారుడు ఘనంగా సత్కరించి అనంతరం నేపాల్ వెళ్ళుటకు ఆర్థిక సహాయం అందజేసిన వేణు రెడ్డి. అదే విధంగా నేపాల్ లో జరిగే ఈ సిరీస్ లో బాగా ఆడి విజేతగా నిలవాలని ఆకాంక్షించారు. దివ్యాంగుల క్రికెట్ ఇండియన్ టీం కెప్టెన్ వసంత కుమార్ వేణు రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం..

## - ఎంపీడీవో రాబర్ట్ విల్సన్



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సున్నం పల్లి గ్రామంలో తాగినీటి సమస్య తమ దృష్టికి వచ్చిందని ఎంపీడీవో రాబర్ట్ విల్సన్ తెలిపారు. తాగునీటి సమస్య రాకుండా ముందస్తుగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా ఎక్కడైనా తాగునీటి సమస్య వస్తే వెంటనే సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి తాగునీటి సమస్య తలెత్తకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, అనంత చారి, ఈఓఆర్డి కేశవరెడ్డి, సర్పంచ్ తనయుడు ధారా నాగేంద్ర, బిజెపి నాయకులు, రంగా రెడ్డి తదితరులు ఉన్నారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయం తనిఖీ



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల ప్రజా పరిషత్ కార్యాల యం ను ఎంపీపీ రమణారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. హాజరు పట్టికను పరిశీలించి, గైర్హాజర్ అయిన వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కవిత, టైపిస్టు శ్రీనివాసులు హాజరు కావడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ రమణారెడ్డి మాట్లాడు తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా శ్రేయస్సుకై. సంక్షేమ పథకాల అమల్లో భాగంగా అధికారులు అందరికీ అందుబాటులో ఉండేలా ఉన్నత అధికారులు ఆదేశాలు ఇచ్చిన వాటిని బేఖాతరు చేస్తున్నారని, సమస్యల పై కార్యాలయానికి ప్రజలు వస్తే సంబంధిత అధికారులు ఎక్కడ ఉంటారో తెలియక ఆందోళన చెందుతున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు మరుగుదొడ్ల నిర్మాణం కొరకు సంబ ంధిత అధికారి ఎవరికి అందుబాటులో లేకుండా వ్యవహరిస్తున్నారన్నారు. ఎంపీడీవో రఘునాథ్ గుప్తాను ఈ విషయం పై సంప్రదించగా ఇరువురు అధికారులు గైర్హాజరైన వారిపై ఉన్నత అధికారుల ఆదేశాలు మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

# పింఛన్ల తనిఖీ



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని గాండ్ల పెంట, కటారు పల్లి, గొడ్డు వెలగల గ్రామాల్లో బుధవారం రూ. 15 వేలు పింఛన్ తీసుకుంటున్న లబ్ధిదారుల ఇళ్లను ఆకస్మికంగా జిల్లాస్థాయి వైద్య బృందం డాక్టర్ వి.స్వాంతన, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ తిపేంద్ర నాయక్ ఆధ్వర్యంలో పింఛన్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నేరుగా పింఛన్ అందుకుం టున్నటువంటి లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి వారి యొక్క ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని, నమోదు చేసుకొని నివేదికలను ఉన్నత స్థాయి అధికారులకు పంపుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ నాగేంద్ర నాయక్,టీం లీడర్ డాక్టర్ మహేశ్వర మారుతి, హెచ్ ఈ ఎస్ విజయ్ కుమార్, సూపర్వైజర్ ఉపేంద్ర రెడ్డి ,ఏఎన్ఎంలు ,ఆశా కార్యకర్తలు , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణంలో వీధి కుక్కలను నియంత్రించాలి



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలో రోజు రోజుకు వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ పట్టణవాసులు కుక్కకాటుకు గురవుతున్నారని కుక్కలు పట్టి వేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మున్సిపల్ డిఈ కి కదిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎస్ షానవాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. పట్టణంలో వీధి కుక్కలు దాడులు ఎక్కువయ్యాయని, చిన్నారులు, వృద్ధులు తిరుగుటకు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. అంతేకాకుండా ద్విచక్ర వాహనాలపై కూడా వీధి కుక్కలు దాడి చేస్తున్నాయి, పలువురు వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారని వాపోయారు. ఆక్సిడెంట్లు జరుగుటకు కారణం అవుతున్నాయి. కదిరి మున్సిపల్ పరిధిలో అన్ని వార్డుల్లో వీధి కుక్కలు సంఖ్య ఎక్కువగా ఉండటం వల్ల కుక్కలు గుంపులుగాగా తయారవుతున్నాయి. వెంటనే కుక్కలను వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎస్ అల్లాబకాష్, మైనార్టీ యువజన నాయకుడు జైనుల్లా, జబీవుల్లా, 33 వ వార్డు ఇన్చార్జి నాగరాజు, నాగేంద్ర, షబ్బీర్, రమణ, నవాజ్, అల్తమష్, బాబాజన్, ముఖ్తీ యర్, ఇనాయతుల్లా, హిదయతుల్లా, పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలను శాంతిభద్రతలకు లోపం కలగకుండా నిర్వహించండి

## - చిల్లవారిపల్లి కాటి కోటి క్షేత్రంలో ధర్మవరం డిఎస్పి



తాడిమర్రి మేజర్ న్యూస్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కాటి కోటేశ్వర క్షేత్రంలో జరిగే ఉత్సవాలు శాంతి భద్రతలకు వికాసం కలగకుండా నిర్వహించాలని గ్రామస్తులకు ధర్మవరం డి.ఎస్.పి సూచించారు. ఎలాంటి అవాంచ సంఘటనలు జరగకుండా దైవకార్యాన్ని నిర్వహించాలని ఆయన తెలిపారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో తాడిమర్రి ఎస్సై సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఇండియాగా
# అనంతను తయారు చేయడమే లక్ష్యం

### – బ్రాండ్ అనంతపురం సృష్టించేందుకు కృషి చేయాలి – అనంత ఉద్యాన సమ్మేళనంలో మంత్రి పయ్యావుల కేశవ్

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఇండియాగా అనంతపురం జిల్లాలో తయారు చేయడమే లక్ష్యమని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. అనంతపురం నగరంలోని బళ్లారి రోడ్‌లో ఉన్న ఎంవైఆర్ కన్వెన్షనల్ హాల్ లో బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో అనంత ఉద్యాన సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ అనంత ఉద్యాన సమ్మేళనం కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన 13 స్టాల్స్ ను మంత్రి పరిశీలించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం,



సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, తాడిపత్రి మున్సిపల్ చైర్ పర్సన్ జెసి.ప్రభాకర్ రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (హార్టికల్చర్, అగ్రికల్చర్, ఫిషరీస్) వ్యవసాయం, సహకార శాఖ బి.రాజశేఖర్, ఎపి. డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్, సెరికల్చర్ డా. కే.శ్రీనివాసులు ఐఏఎస్, ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సిఈఓ డా.శేఖర్ బాబు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ విగ్నేష్ అప్పవు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలైట్ బయో టెక్నాలజీస్, సీనాగ్రో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డిజిటల్ గ్రీన్, సంకల్ప్ రిటైల్ స్టోర్, రామ డ్రిప్ సిస్టమ్స్, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బాయర్ క్రాఫ్ సైన్స్ లిమిటెడ్, జిఎం పవర్ సిస్టమ్స్, ఎకో జెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇఫ్కో ఫసల్, మొబిటెక్ వైర్లెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, నెట్ ఫిమ్ ఇరిగేషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు తమ ఉత్పత్తులను స్టాల్స్‌లో ప్రదర్శించగా, వారి ఉత్పత్తులు రైతులకు ఏ విధంగా ఉపయోగపడతాయో ఆ సంస్థల ప్రతినిధులు మంత్రి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేలు, వ్యవసాయం, సహకార శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సిఈఓ, జిల్లా కలెక్టర్ లకు వివరించారు. కార్యక్రమంలో వర్చువల్ గా జిల్లా ఇన్చార్జ్ మంత్రి, రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ.భరత్, అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, ఐఆర్టిఎస్, హైదరాబాద్ కంటైనర్ కార్పొరేషన్ సీనియర్ జనరల్ మేనేజర్ ఆఫీసర్ అనితా బారక్, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లా
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# పరిటాల కుటుంబంతోనే ఆలయ అభివృద్ధి..

**– దేవాలయ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ధర్మవరపు మురళి..**

అనంతపురం, మేజర్ న్యూస్ ప్రతినిధి : గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీతకు సంపూర్ణంగా సహకరిస్తామని ఆలయ కమిటీ సభ్యులు గంజి రాముడు, పంపు దుబ్బ నారాయణ, తలారి నాగరాజు, గ్రామ ప్రజలు ముదుగ నాగభూషణం, ప్రసాద్, చియ్యేటి వెంకటమ్మ అన్నారు. మండల, గ్రామ, దేవాలయ అభివృద్ధికి ధర్మవరపు మురళి విశేష కృషి చేస్తుంటే.. జీర్ణించుకోలేని వైసిపి నాయకులు అబాండాలు వేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ భూమిని చదును చేస్తుంటే భూములను స్వాధీనం చేసుకుంటారని, ఇళ్ళు తొలగిస్తున్నారని వైసీపీ నాయకులు మాట్లాడడాన్ని వారు బుధవారం ఖండించారు. గత ఐదేళ్లు అధికారంలో ఉన్న వైసీపీ నాయకులు గ్రామాన్ని అభివృద్ధి చేయకపోగా గత టిడిపి హయంలో జాకీ పరిశ్రమను తీసుకొస్తే అప్పటి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి వెళ్లగొట్టింది నిజం కాదా అని ప్రశ్నించారు. ప్రస్తుతం ఎమ్మెల్యే పరిటాల సునీత ఎవరికీ అన్యాయం జరగకుండా ప్రజల సౌకర్యార్థం పార్కు, బోటింగ్ ఏర్పాటుకు, అభివృద్ధి చేస్తుంటే అడ్డుపడుతూ అరవతోట గ్రామ ప్రజలను రెచ్చగొట్టడం మంచిది కాదన్నారు. వంక పోరంబోకు భూమిని టిడిపి నేతలు కబ్జా చేసేందుకు



యత్నిస్తున్నారని దీని వెనుక టీడీపీ మండల ఇన్చార్జి ధర్మవరపు మురళీ పాత్ర ఉందనడం సిగ్గుచేటన్నారు. పేదల భూములను ఆక్రమించుకోవాల్సిన అవసరం పరిటాల కుటుంబ సభ్యులకు లేదన్నారు. టీడీపీ నాయకులు మమ్మల్ని ఎలాంటి ఇబ్బందులకు గురి చేయడం లేదన్నారు. చేతనైతే వైసీపీ నాయకులు గ్రామ అభివృద్ధికితమతో కలిసి రావాలన్నారు. అబద్ధపు మాటలు మాని ఇప్పటికైనా మంచి పనులు చేసి ప్రజల్లోకి వెళ్లాలని హితవు పలికారు.

## సర్పంచ్‌కు కలెక్టర్ చేతన్ అభినందన



నల్లచెరువు, మేజర్ న్యూస్ : నల్లచెరువు మేజర్ పంచాయతీ సర్పంచ్ పంచరత్నమ్మకు గణతంత్ర వేడుకల్లో భాగంగా ఉత్తమ అవార్డు లభించిన విషయం విధితమే. బుధవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ చేతన్ ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించారు. ఉత్తమ అవార్డు పొందిన సర్పంచును అభినందించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సమత, డివిల్పిఓ అంజినప్ప, ఈవోఆర్డీ శకుంతల, పంచాయతీ కార్యదర్శి నరేష్ పాల్గొన్నారు.

## పింఛన్ వెరిఫికేషన్



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలో పలు గ్రామాల్లో 15 వేల రూపాయలు పింఛన్ పొందుతున్న లబ్ధిదారులను వైద్యాధికారుల బృందం నేరుగా వారి గృహాలకు వెళ్లి వారి ఆరోగ్య స్థితిని పరిశీలించారు. పింఛన్ల పరిశీలన తీరును జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ వో డాక్టర్ నాగేంద్ర పర్యవేక్షించారు. వైద్య బృందం మాట్లాడుతూ 28 పెన్షన్లను సమగ్రంగా పరిశీలించడం జరిగిందని వికలాంగుల స్థితిని ఉన్నతాధికారులకు పంపుతామన్నారు. పింఛన్లు పరిశీలించిన వారిలో ఎంపీడీవో రఘునాథ్ గుప్త, ఏవో రామకృష్ణ, ఫిజీషియన్ ఆర్థోపెటిక్ వైద్యాధికారి ఇమ్రాన్, వైద్య కళాశాల అధికారిణి చందన, వైద్యురాలు కల్పనా రెడ్డి, సిహెచ్ రామ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 7 తేదీలోపు సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

అనంతపురం మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలంలోని బిసి, ఈ బీసీ, కాపు, రెడ్డి, క్షత్రియ, కమ్మ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాల కోసం ఆయా కులాలకు సంబంధించిన ప్రజలు ఈనెల ఏడవ తేదీలోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో దివాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఇంకా ఎవరైనా సమాచారం తెలియని అన్ని గ్రామ పంచాయతీ పరిధిలోని బీసీ, రెడ్డి, కాపు, ఈబీసీ, కమ్మ, క్షత్రియ కులాల ప్రజలు వెంటనే దరఖాస్తు లు చేసుకోవాలని ఎంపీడీవో తెలియజేశారు.

## బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల తనిఖీ



కదిరి రూరల్, మేజర్ న్యూస్:కదిరి రూరల్ మండలంలోని కాలసముద్రం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను బుధవారం కదిరి ఎంపీడీవో పోలప్ప తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనం, కూరలు పరిశీలించడం జరిగింది. అలాగే పాఠశాలలో చదివే విద్యార్థులకు వెలుతురు ఉండేలా చూడాలని ఆదేశించారు. సందర్భంగా నే ప్రిన్సిపాల్ పాఠశాలలో నెలకొన్న తాగినట్టు సమస్యపై ఎంపీడీవో దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎంపీడీవో బోరు మోటార్ ఏర్పాటు చేస్తామని సందర్భంగా నివేదిక పంపాలని ప్రిన్సిపాల్ కి సూచించారు. వచ్చే నెలలో జరగనున్న పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు విద్యార్థులు సాధించేలా చూడాలని ఉపా ధ్యాయులకు ఎంపీడివో సూచించారు.



## బంగారు నగలకు మెరుగు పేరిట మోసం



అగళి మేజర్ న్యూస్ : బంగారు నగలకు మెరుగు పెడతానని బీహార్ రాష్ట్రానికి చెందిన యువకుడు తీసుకొని ఓ మహిళను మోసం చేసిన ఘటన మండలంలోని ఇరిగేపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం జరిగింది. గ్రామస్తుల కథనం మేరకు ఇరిగేపల్లి గ్రామంలో గంగమ్మ ఇంటికి బీహార్ రాష్ట్రానికి చెందిన దీపక్ కుమార్ వెళ్లి బంగారం వెండి ఆభరణాలకు మెరుగు పెడతానని నమ్మించాడు. దీంతో ఆమె తన మెడలోని 35 గ్రాముల బంగారు మంగళ సూత్రాన్ని ఇవ్వడంతో ఆమెను ఏ మార్చి మంగళ సూత్రాన్ని మెరుగు పెట్టినట్లు నటించి ఒక గిన్నెలో యాసిడ్ వేసి వేడి చేసి అందులో ఆ మంగళ సూత్రాన్ని కొంతవరకు కరిగించాడు. మెరుగు పెట్టినట్లు చెప్పి మంగళసూత్రం ఇచ్చి వెళ్లిపోయాడు. ఇంతలో పక్కింటావుడా మోసపోయావని ఎందుకిచ్చావ్ అంటూ భయం పెట్టడంతో అక్కడే ఉన్న బీహార్ యువకుడు దీపక్ కుమార్ ను అగలిలోని బంగారు దుకాణంలో తూకం వేయించుదాం రా పోదామని పిలవగా నేను ఇక్కడే ఉంటాను మీరు పోయి వేయించండి అని చెప్పడంతో అనుమానం వచ్చి గ్రామస్తులు పట్టుకుని అగళిలోని ఓ దుకాణంలో తూకం వేయించగా 25 గ్రాములు వచ్చింది. 10 గ్రాములు కాజేసినట్లు గుర్తించారు. దీంతో స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. పోలీసులు అతని వివరాలు సేకరిస్తున్నారు. గ్రామాల్లోకి అపరిచిత వ్యక్తులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ వీరేష్ ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

# వైసీపీకి భారీ షాక్

**-పోతుకుంట సర్పంచ్ అంగజాల నాగవేణి భర్త రాజు బిజెపిలోకి చేరిక**
**-వారి వెంటే అనుచర వర్గం చేరిక**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం రూరల్ మండలం పోతుకుంటకు చెందిన అంగజాల రాజశేఖర్ ఆధ్వర్యంలో వారి భార్య పోతుకుంట గ్రామ సర్పంచ్ అంగజాల నాగవేణి అనుచరులు మరియు పలువురు వైసీపీ నాయకులు బుధవారం భారతీయ జనతా పార్టీ లో చేరారు. వీరికి జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్ మరియు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పార్టీలోకి ఆహ్వానిస్తూ కండువా కప్పారు. ఈ సమావేశంలో మంత్రి, నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ, సత్య కుమార్ యాదవ్‌ను ధర్మవరం శాసనసభ నియోజకవర్గం అభ్యర్థిగా ప్రకటించిన అనంతరం ఈ నియోజకవర్గంలో పలు మార్పులు చోటు చేసుకున్నాయని చెప్పారు. అరాచక వాదులు, భూకబ్జాదారులు, పేద ప్రజలను భయపెట్టే వారు, సత్య కుమార్ యాదవ్ గెలిచే అవకాశం ఉండదని అనుకున్నారు. కానీ ప్రజలు ఆయనను అఖండ మెజారిటీతో గెలిపించారు.

అలాగే మంత్రిగా ఉన్న సత్య కుమార్ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి, పార్టీలో చేరినందుకు వారికి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన సత్య కుమార్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసిన సందర్భంలో, కొత్తగా బీజేపీలో చేరిన నాయకులు పార్టీ కోసం తమ కృషి ఎల్లప్పుడూ వుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామి, అనంతపురం మాజీ జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి కార్యాలయ సిబ్బంది, అంబటి సతీష్, ధర్మవరం పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, సాకే ఓబులేసు ,డోల రాజారెడ్డి, రూరల్ అధ్యక్షులు గోట్లురు చంద్ర, బిజెపి నాయకురాలు లీలావతి, బిజెపి నాయకులు కృష్ణాపురం జమీర్ అహ్మద్, కృష్ణాపురం షాహిన్నా అహ్మద్, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నోటీసును తొలగించిన భవంతి యజమానులు

**-కలెక్టర్ సారు మా ఇంటి దారి సమస్యను తీర్చండి శీర్షికకు స్పందించిన అధికారులు**





**చెన్నేకొత్తపల్లి మేజర్ న్యూస్:** స్థానిక బస్టాండ్ వెనుక భాగంలో గల పంచాయతీ స్థలంలో భవంతి నిర్మాణం ఏర్పాటు చేస్తుండగా. ఆ భవంతి పక్కన గల బోయ ఆదిలక్ష్మి ఇంటికి వెళ్లే దారిని సైతం గుంతలు తీసి ఆక్రమణలకు గురి చేయడంతో. దిక్కుతోచని స్థితిలో ఆ పేద కుటుంబం సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ టీఎస్ చేతన్ కు విన్నపం చేసుకోగా. "కలెక్టర్ సారు మా ఇంటికి దారి సమస్యను తీర్చండి సారు" స్థానిక పంచాయతీ అధికారులకు కలెక్టర్ కార్యాలయం నుండి ఆదేశాలు రావడంతో. స్పందించిన ఈవో ఆర్ డి అశోక్ నాయక్, కార్యదర్శి నారాయణస్వామి లు వీధిలో గల పంచాయతీ రోడ్డు ఆక్రమణ చేస్తూ కడుతున్న కట్టడాలని ఆపివేయాలని. వీధిలో ఉన్నవారి ఇళ్లలోకి వర్షపు నీరు వెళ్లకుండా పునాది పైన మాత్రమే నిర్మాణాలు చేసుకోవాలని. భవంతికి నోటీసులు అంటించారు. అనంతరం భవంతి యజమానులు వచ్చి అధికారులు అంటించిన నోటీసును తొలగించారు. బోయ ఆదిలక్ష్మి ఇంటి దారిలో ఉన్న గుంతను ఎవరు చెప్పినా పూడ్చేది లేదంటూ తమను బెదిరిస్తున్నారు. అంటూ బాధిత మహిళ బోయ ఆదిలక్ష్మి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా న్యాయం చేయడానికి వచ్చిన అధికారుల మీద సైతం. కొంతమంది పెద్ద మనుషులతో ఒత్తిడి తెచ్చి ఇబ్బంది పెడుతున్నారని బాధిత మహిళ వాపోతున్నారు.

## కార్మిక చట్టాల కుదింపుపై
# సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన

**ధర్మవరం మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం కార్మికచట్టాలను కుదించడానికి నిరసనగా సీఐటీయూ దేశవ్యాప్త పిలుపు మేరకు ధర్మవరం పట్టణంలోని కళాజ్యోతిసర్కిల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. బుధవారం సీఐటీయూ, సీపీఎం, రైతుసంఘం నాయకులు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను కేవలం నాలుగు కార్మిక కోట్లుగా కుదిసు బి న్నారన్నారు. అనేక పోరాటాలు చేసి సాదించుకున్న కార్మికచట్టాలను అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వాలు వాటిని కుదిస్తూ కార్మికులకు తీరని ద్రోహం చేసు బిన్నారన్నారు. కార్మిక చట్టాలు కుదించడం వల్ల కార్మికుల కనీస వేతనం అమలు కావడం లేదన్నారు. కార్మికులకు కమిటీలు పెట్టుకునే అవకాశం లేకుండా పోతోం దని కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహించడానికి ఆంక్షలు విధిస్తున్నారన్నారు. పనిగంటలు పెంచుతున్నారని కార్మికుల సంఘం రిజిస్ట్రేషన్ సమయాన్ని పెంచుతున్నారన్నారు. ఈఎఫ్, ఐపిఎఫ్ సౌకర్యం ఏర్పాటులో అలసత్వం చేస్తున్నారన్నారు. లేబర్ కు అండగా నిలుస్తున్న లేబర్ ఆఫీసులు లేకుండా చేస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగసంస్థలను నిరంతరం ప్రైవేటుపరం చేసే పరం పర కొనసాగుతోందన్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్కు గతంలో బీజేపీ ప్రభుత్వం ప్రత్యేక హోదా కల్పించి ఆంధ్రప్రదేశ్ను అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చి ఆ హామీని తుంగలోకి తొక్కడం జరిగిందన్నారు. ఇప్పటికైన ఏపీకి ప్రత్యేక హోదా కల్పించాలని, రాయలసీమ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటిం చాలని, రాయలసీమకు సాగునీటి సౌకర్యం కల్పించాలని, నిరుద్యోగ సమస్య కోసం పరిశ్రమలు ఏర్పాటుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా జంగాలపల్లి పెద్దన్న, సీఐటీయూ మండల కన్వీనర్ జేవీరమణ,చేనేత కార్మికసంఘం నాయకులు ఎస్ హెచ్ భాష, సీఐటీయూ మండల కో కన్వీనర్లు అయూబ్ ఖాన్, ఎల్ ఆదినారాయణ, సీపీఎం పట్టణ కార్యదర్శి మారుతి, చేనేత నాయకులు హరి, వెంకటస్వామి, ప్రజాసంఘాల నాయకులు నాగరాజు, జయ, దస్తగిరి, చౌడమ్మ, జయమ్మ, ఫాతిమ, లక్ష్మీదేవి, వరలక్ష్మి, గం గరత్న పాల్గొన్నారు.




# ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల ఆగడాలను అరికట్టాలి

**-డీఎస్పీని కలసిన సిపిఐ నాయకులు**




**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని ప్రైవేటు ఫైనాన్స్ కం పెనీల ఆగడాలను అరికట్టాలని సీపీఐ నాయకులు డీఎస్పీ హేమంత్కుమార్కు విన్నవించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ ఇన్చార్జ్ ముసుగు మధు, నాయకులు బుదవారం డీఎస్పీని కలిసి పలు సమస్యలను విన్నవించారు. మధు మాట్లాడుతూ...పలు ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల ఏజెంట్లు కస్టమర్లతో ఇష్టానుసారంగా అవలంబిస్తున్నారన్నారు. ఒక కంతు పెండింగ్ ఉన్న దాడులు చేయడం, దుర్భాషలాడడం ఇంటి దగ్గరికి వెళ్లి మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిం చడం జరుగుతుందన్నారు. వారి ఏజెంట్లు ఓ గ్రూప్ గాతయారై అమాయకమైన ప్రజల ఇంటి దగ్గరికి వెళ్లి వారి ఆర్థిక ఇబ్బందులు ఆసరాగా చేసుకుని వారే లోన్ కల్పించి వడ్డీ మీద వడ్డీ వేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఒకటి రెండు కంతులు పెండింగ్ ఉండటంతో ఈ ముఠా సభ్యులంతా కలిసి వారిపై దాడిచేయడం వారి ఇంట్లో వస్తువులను తీసుకురావడం, ఆడవారిని అసభ్యంగా ప్రవర్తించడం పట్టణంలో చాలా జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే చేనేత పరిశ్రమ పరిస్థితి తీవ్ర సంక్షోభంలో కూరుకుపోవడంతో చేనేత కార్మికులనే టార్గెట్ చేసుకుని ప్రైవేటు ఫైనాన్స్ వారు ఇష్టానుసారంగా అవలంబిస్తున్నారన్నారు. వీరు చేస్తున్నదోపిడీకి చాలా మంది ఆత్మహత్య చేసుకున్న పరిస్థితి చూస్తున్నామన్నారు. చాలా మంది ఏజెంట్లు వారి కస్టమర్తో కంతు అమెంట్ కట్టించుకుని పైనాన్స్ కంపెనీకి కట్టకుండా కట్టినట్టుగా వారి కస్టమర్ కట్టామని రసీదు కూడా ఇవ్వకుండా మ భ్యపెట్టి కంపెనీ నుంచికాల్స్ రాకుండా చేసి కస్టమర్స్ని ఇబ్బందులుకు గురిచేసు న్నారన్నారు. కావున ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. డీఎస్పీని కలిసిన వారిలో సీపీఐ పట్టణ కార్యదర్శి రవి, సహాయకార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, చేనేత కార్మికసంఘం గౌరవ అధ్యక్ష కార్యదర్శులు వెంకటస్వామి, లక్ష్మీనారాయణ, వెంకటనారాయణ, నాయకులు శ్రీనివాసులు, శ్రీదర్ పాల్గొన్నారు

# ఉద్యోగులకు ఉచిత సేవలు ప్రారంభం

**-యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రా రెడ్డి**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ ధర్మవరం జోన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు, అన్ని విభాగాల ఉద్యోగులకు యుటిఎఫ్ ధర్మవరం జోన్ తరపున ఉచితంగా అందించే సేవలను యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మవరం జోన్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు 2024 - 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఇన్కమ్ టాక్స్ (ఐటీ)రిటర్న్ ఉచితంగా చేసి ఇవ్వబడునని, అలాగే మెడికల్ రియంబర్స్మెంట్ ఆన్లైన్ అప్లోడ్, ఉపాధ్యాయుల టి ఐఎస్, జెట్ పి పి జెడ్, జిపిఎఫ్ మొదలైన అన్ని రకాల ఆన్లైన్ సర్వీసులు పూర్తిగా ఉచితంగా సంఘాలతో నిమిత్తం లేకుండా అందించబడునని తెలిపారు. ధర్మవరం పట్టణంలో పిఆర్టి వీధిలోని స్థానిక యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు ఈ సదుపాయం నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు రామకృష్ణ నాయక్, ధర్మవరం జోన్ యుటిఎఫ్ నాయకులు ఆంజనేయులు, అమర్ నారాయణరెడ్డి, సకల చంద్రశేఖర్, హెచ్. రామాంజనేయులు, ఎం. వెంకట కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతి

**-ఆచూకీ తెలపాలని ధర్మవరం రైల్వే పోలీసులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని ముదిగుబ్బ మండలంలోని రైల్వే స్టేషన్ కు చేరువలో చెన్నై గుంటపల్లి వద్ద గుర్తుతెలియని 35 సంవత్సరాల మగ వ్యక్తి గుర్తించడం జరిగిందని ధర్మవరం రైల్వే పోలీసులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గుర్తుతెలియని శవం ఎత్తు 5 అడుగులు ఉంటుందని చామన చాయ వర్ణం కలిగి ఉన్నారని, లైట్ మెరూన్ రెడ్ కలర్ కలిగిన చొక్కా బ్లాక్ కలర్ ప్యాంటు లేత బూడిద రంగు స్వెటర్ కలిగి ఉన్నాడని తెలిపారు. ఆచూకీ ఎవరికైనా తెలిస్తే ధర్మవరం రైల్వే పోలీస్ స్టేషన్ సెల్ నెంబర్ 9440627640కు గాని 9866715093 కి గాని సమాచారం అందించాలని తెలిపారు.



## వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహించండి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం సమావేశ మందిరం నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా .ఈ.బి.దేవి అధ్యక్షతన జిల్లా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం అధికారి డా .యుగంధర్ ఆధ్వర్యం లో సమగ్ర వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం మీద జిల్లా లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాదికారులు అర్బన్, యూనిట్ అధికారులకు బుధవారం ఒక రోజు శిక్షణా కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా లో క్షేత్ర స్థాయి లో అమలవుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం మరింత పటిష్టంగా జరగాలని వ్యాధి నిరోధక టీకాల పనితీరు పై జిల్లా కార్యాలయానికి పంపే నివేదికలు సకాలం లో పంపాలని డా.యుగంధర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రతినిది డా .వరుణ్, శిక్షణాధికారి డా.రాజేంద్ర, పోర్టల్ పనితీరు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ రాజు, శ్యాముల్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## కొన ఊపిరితో వస్తే.. ప్రాణం పోశారు..

**- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అత్యవసర వైద్య విభాగ వైద్యుల ప్రతిభ**

**- వృద్ధురాలికి మెరుగైన వైద్యం**



అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అత్యవసర వైద్య విభాగంలో కొనఊపిరితో వచ్చిన వృద్ధురాలికి ప్రాణ బిక్ష పెట్టారు. జిల్లాలోని బుక్కరాయసముద్రం మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పుల్లమ్మ బుధవారం ఉదయం అపస్మారక స్థితిలో పడిపోయింది. దీంతో వారి కుటుంబ సభ్యులు ప్రతాప్ ఓబుళపతి పుల్లయ్య లు ఆమెను తమ చేతులతో మోసుకొని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగానికి తరలించారు. దీంతో అక్కడి వైద్య బృందం డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ మహేష్ బాబు, డాక్టర్ నూరుల్లా ఖాన్, డాక్టర్ కార్తీక్ రెడ్డిల నేతృత్వంలోని బృందం ఆమెను నిశితంగా పరిశీలించారు. ఆమె షుగర్ 41 కి చేరడంతో ఆమె అపస్మారక స్థితిలో ఉన్నట్లు గమనించారు. దీంతో ఆమెకు హుటాహుటిన వైద్య సేవలను అందించేందుకు వైద్య బృందం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆమెకు డెక్స్ట్రోస్ అనే ఇంజక్షన్ వేసి ఆమెను సాధరణ స్థితికి తీసుకువచ్చారు. దీంతో ఆమె అపస్మారక స్థితి నుంచి సాధారణ స్థితికి చేరుకుంది. ఆమె లేచి నిలబడి కూర్చునే స్థాయికి చేరుకుంది. దీంతో వారి కుటుంబ సభ్యులు వైద్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అత్యవసర వైద్య విభాగంలోని వైద్యులు ఇటీవల ఛాతి నొప్పితో వచ్చిన వ్యక్తికి అత్యవసరంగా వైద్య సేవలను అందించి ప్రాణం పోసిన సంఘటన చోటు చేసుకోగా మరోసారి ఇలాంటి అత్యవసర వైద్య సేవల కోసం తమవంతుగా రోగులకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. మరిన్ని సౌకర్యాలను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కల్పిస్తే ప్రజలకు వైద్యాన్ని మరింతగా చేరువ చేస్తామని వారు అంటున్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్నారు : సిపిఎం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ఎందరో త్యాగ ధనులు ఆత్మార్పణలు, ఆందోళనలు త్యాగాల వలన సాధించుకున్న కార్మికుల హక్కులు నరేంద్ర మోడీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం దశలవారీగా కాలరాస్తోందని, కార్పొరేట్ వ్యవస్థకు శ్రీకారం చుడుతూ, కార్మిక వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని సిఐటియు, సిపిఎం నాయకులు ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్మిక వ్యతిరేక విధానాల వలన గతంలో కార్మికులు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేయడం జరిగిందన్నారు. కార్మికుల హక్కుల కల్పించి పలు చట్టాలను దశల వారీగా తొలగిస్తున్నారన్నారు. కార్మికులను కేవలం మన మను షులుగా మాత్రమే గుర్తిస్తూ శ్రమ దోపిడికి పాల్పడుతున్నారన్నారు. దేశ సంపద అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించి కార్మికుల సంక్షేమాన్ని వీడి వేధిస్తున్నార న్నారు. చట్టపరంగా రాజ్యాంగబద్ధంగా కార్మికు లభించిన సామాన్య హక్కులు సైతం తొలగిస్తూ పెట్టుబడిదారీ వ్యవస్థ కు మార్గం సుఖము చేస్తున్నారన్నారు. చాలీచాలని వేతనాలతో సతమ తమవుతుండగా ఆధునిక యంత్రా లంటూ కార్మికులకు పనులు లేకుండా చేస్తున్నారన్నారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కార్మిక వ్యతిరేక విధానాలను కేంద్రం చేపట్టిందని వీటిని అడ్డుకోవడానికి దేశంలోని కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి స్థానిక బస్సు షెల్టర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. జాతీయ నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. రహదారిపై బైఠాయించి కార్యక్రమంలో ఆటో పెద్దన్న, బండల వెంకటేష్, బాబ్జాన్, పోతులయ్య, ముత్తు, రఫీ, రహీం తదితరులు పాల్గొన్నారు.

## తాడిపత్రి మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులపై కమిషనర్ వేధింపులు ఆపాలి

**అనంతపురం జిల్లా మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు**



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** తాడిపత్రి మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో తాడపత్రి మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న రామాంజనేయులు మరియు జుబేర్ ఇరువురుపై కమీషనర్ గోపాలకృష్ణ రామాంజనేయులు జుబేరు లు వీఇరువు రు మున్సిపల్ కార్మికులందరికీ నాయకులుగా ఉన్నారం టూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆందోళన చేస్తున్నారం టూ వీరిపై దుర్మార్గంగా గత రెండు నెలల నుండి వారు 20 సంవత్స రాలుగా పనిచేస్తున్న పనుల నుండి వేరువేరే పనులకు మారుస్తూ మానసిక వేదనకు గురి చేస్తూ ఇబ్బందులు పెడుతుండడం జరుగు తున్నది. ఈ కారణంగా ఇదివరకే సిఐటియు నాయకత్వం కమిషనర్ తో వీరిపై వేధింపులు ఆపాలని యధావిధిగా ఆ పనులకు కొనసాగిం చాలని కోరడం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ వీరు నాయకులు గా చలామనవుతున్నారు ధర్నాలు పోరాటాలంటూ కార్మికులను రెచ్చగొడుతున్నారంటూ దుర్మార్గంగా మాట్లాడడం జరుగుతున్నది. ఇదివరకే కమిషనర్ గారికి మార్పు వస్తుందేమో అని రెండు నెలలు వెయిట్ చేయడం జరిగినది కానీ కమిషనర్ గారు ఏ మాత్రం స్పందించకపోవడం వలన గత మూడు రోజులుగా తాడిపత్రి మున్సిపల్ పట్టణము యందులి లిగత మూడు రోజులుగాఇంజనీరింగ్ కార్మికుల మస్టర్ సమయంలో నిరసనలి లికార్యక్రమాలు చేయడం జరుగుతున్నది. మొదటి రోజు నల్ల రిబ్బన్ ధరించి నిరసనలి చేస్తూ రెండవ రోజు మోకలపై నిరసన మూడవ రోజు అర్ధనగ్న తో నిలబడి నిరసన చేయడం జరిగినది. లికావున కమిషనర్ గారు వెంటనే స్పందించి వారిని వేధింపులు గురి చేయకుండా యధావిధిగా కొనసా గించాలని లేనిపక్షంలో మా ఆందోళన పోరాటాలు జిల్లా వ్యాప్తంగా. ఉధృతం చేస్తామనిలి లిహెచ్చరించడమైనది. ఈ కార్యక్రమంలో తాడి పత్రి సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు జగన్మోహన్ రెడ్డి మున్సిపల్ యూనియన్ నాయకత్వం జుబేర్ భాష ప్రసాద్ ధనలక్ష్మి తదితరులు పాల్గొనడం జరిగినదిలి. తాడపత్రి మున్సిపల్ కార్మికులకు సంఘీభావంగా ఈరోజు అనంతపురం నగరపాలక సంస్థలోపారిశుద్ధ్య కార్మికుల మస్టర్ సమయంలో నిరసనలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి ముత్తుజ మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే నాగభూషణ మున్సిపల్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ లక్ష్మీ నరసమ్మ నగర అధ్యక్ష కార్యదర్శులు బండారు ఎర్రి స్వామి తిరుమలేష్ శేషాంద్ర కుమార్ రవి కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా గుత్తి రాయదుర్గం పట్టణాల్లోకూడా సంఘీభావం నిరసన కార్యక్రమాలు చేయడం జరిగినది. రేపటి రోజు నుండి జిల్లావ్యాప్తంగా తాడిపత్రి మున్సిపల్ కార్మికుల పోరాటానికి సంఘీభావ పోరాటాలు ఉధృతం చేస్తామని తెలియజేయడం జరిగినది. గుత్తి అధ్యక్ష కార్యదర్శులు సూర్యనారాయణ, రామాంజనేయులు, రాయదుర్గం రాముమల్లేష్ , కార్మికులందరూ కలవడం జరిగినది.

## కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చేలా కేంద్ర బడ్జెట్

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చి, కార్మిక, రైతు, ప్రజలకు నష్టం కలిగించేలా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి విమర్శించారు.కార్మిక,రైతాంగ,ప్రజా వ్యతిరేక బడ్జెట్ ని వ్యతిరేకిస్తూ నిరసనగా జాతీయ సమితి పిలుపు మేరకు నగరంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఏఐటియుసి ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు.ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ కార్మికులకు,రైతులకు,ప్రజలకు మేలుచేసే విధంగా లేదని కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందన్నారు,కార్మికుల సంక్షేమం పూర్తిగా విస్మరించిందన్నారు,కనీస వేతనాలు ఇవ్వడం లేదన్నారు,రైతులు పండించిన పంటలకు కనీస గిట్టుబాటు ధరలు కల్పించలేదన్నారు.కార్పొరేట్ కంపెనీలకు వేలకోట్ల రూపాయలు రుణాలు మాఫీ చేస్తున్నారన్నారు,బడ్జెట్లో పేద ప్రజల సంక్షేమం ఊసేలేదన్నారు,లక్షల కోట్లు విలువచేసే ప్రభుత్వ రంగ సంస్థలను వేల కోట్లు రుపాయలకు కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నార న్నారు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదన్నారు. ఇలాంటి బడ్జెట్ ను తిరస్కరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,నగర అధ్యక్షులు చిరంజీవి,ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు, మున్సిపల్ యూనియన్ జిల్లా కోశాధికారి వేణుగోపాల్, మెడికల్ యూనియన్ నగర కార్యదర్శి వెంకటేష్, ఆటో యూనియన్ నగర అధ్యక్షులు దుర్గాప్రసాద్, నాయకులు నాగరాజు, రఫీ, హసేన్, రామాంజి, కల్లూరు రామాంజి, నాయుడు, శ్రీరాములు, సరస్వతి, నరసింహులు, రఘు పాల్గొన్నారు.

## నేడు రైతులతో తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన



అగలి మేజర్ న్యూస్: నేడు గురువారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని రైతులతో కలిసి హంద్రీనీవా కాలువ, విద్యుత్ సమస్య,లో వోల్టేజీ సమస్యలపై తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ తెలిపారు. కావున మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు ఉదయం 10 గంటలకు అగలి బస్టాండ్ లోని దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్దకు తరలిరావాలని కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గము సమన్వయకర్త ఈరలక్క ప్ప మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హాజరు అవుతున్నట్లు ఆయన తెలిపారు.కావున మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎంపీపీ వైస్ ఎంపీపీలు జే సి ఎస్ ఇన్చార్జిలు, ఎంపీటీసీలు సర్పంచులు . వైస్ సర్పంచులు వార్డ్ మెంబర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగ అధ్యక్షులు మాజీ కార్పొరేషన్ డైరెక్టర్లు, మాజీ డీలర్లు మాజీ ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అనంత హార్టీ కల్చరల్ కాంక్లేవ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : నగరంలో యం.వై.ఆర్. ఫంక్షన్ హాల్ లో అనంత హార్టీ కల్చరల్ కాంక్లేవ్ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ , ఉద్యానవన శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాజశేఖర్ ,జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు,జిల్లా ఉద్యాన అధికారులు తో కలిసి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గోన్నారు. అలాగే హార్టికల్చర్ సంబంధించిన స్టాల్స్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో 7 కంపెనీలతో ఎంవోయూలు చేస్కోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఫ్రూట్ బౌల్ గా గుర్తుంపు పొందిన మన అనంతపు రాన్ని హార్టికల్చరల్ రంగంలో మరింత అభివృద్ధి చేయుటకు పునాధిగా హార్టికల్చర్ కాన్క్లేవ్ కి శ్రీకారం చుట్టిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగనమల నియోజకవర్గం టీడీపీ నాయకులు పసుపుల శ్రీరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వాల్మీకి/బోయ కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలి

**ఎస్టీ జాబితాలోకి చేర్చినప్పుడే వారి జీవితాలలో వెలుగులు నిండుతాయి... వారి సుదీర్ఘ పోరాటానికి మా మద్దతు**

**వైస్సార్సీపీ యువనాయకులు, అనంతపురము జిల్లా ఖో-ఖో కమిటీ అధ్యక్షులు వై భీమరెడ్డి**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వాల్మీకి/బోయ కులాన్ని యస్.టి. జాబితాలోకి చేర్చాలని, వెంటనే ఆ దిశగా ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ వై శివరామ రెడ్డి తనయుడు వైస్సార్సీపీ యువ నాయకులు, అనంతపురము జిల్లా ఖో-ఖో కమిటీ అధ్యక్షులు వై. భీమరెడ్డి తెలిపారు. ఉరవకొండ నియోజకవర్గము బోయ యువసంఘం నాయకులు కొనకొండ్ల గ్రామములోని ఆయన స్వగృహం నందు వై. భీమరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి తమ సమస్యలను విన్నవించిన సందర్భంగా ఆయన బుధవారము నాడు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వై. భీమరెడ్డి మాట్లాడుతూ బోయ/వాల్మీకులు తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని 70 ఏళ్లుగా పోరాటం చేస్తున్నారు. ప్రతి ప్రభుత్వానికి విన్నవిస్తూ, ఉద్యమం చేస్తూనే ఉన్నారు. రాష్ట్రంలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో వాల్మీకులు ఎస్టీలు కాగా, ఇతర ప్రాంతాల్లో బీసీలుగా ఉన్నారు. ఈ సామాజికవర్గం ఎక్కువ ఉన్న ప్రాంతం రాయలసీమ. అందులోనూ ఉమ్మడి కర్నూలు, అనంతపురం జిల్లాల్లో అధిక సంఖ్యలో ఉన్నారు. దీంతో తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని సుదీర్ఘ కాలంగా ఉద్యమిస్తున్నారు. అయితే ఏ ప్రభుత్వం వీరి విజ్ఞప్తులను పట్టించుకోలేదు. కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూశారు. 2017లో ప్రతిపక్షనేతగా ఉన్న వైఎస్ జగన్ పాదయాత్ర మొదలైన తర్వాత కర్నూలు, అనంతపురము జిల్లాలో వాల్మీకులు భారీ సంఖ్యలో ఆయనని కలిసి ఎస్టీ జాబితాలో చేర్చాలని విన్నవించారు. దీంతో 2017 డిసెంబర్లో హడావుడిగా అప్పటి టీడీపీ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. అయితే ఇది తప్పులతడకగా ఉందని, సరిచేసి మళ్లీ పంపాలని కేంద్రం స్పష్టం చేసింది. ఆ తర్వాత చంద్రబాబు ఈ అంశాన్ని చెత్తబుట్టలో పడేశారు. అప్పట్లో ఎన్డీఏలో టీడీపీ భాగస్వామిగా ఉంది. అయినప్పటికీ ఆయన ఈ అంశాన్ని పెద్దగా పట్టించుకోలేదు. పాదయాత్రతో పాటు 2019 ఎన్నికల సభల్లో, వైఎస్సార్సీపీ మేనిఫెస్టోలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తానని వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. ఆ మేరకు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శామ్యూల్ ఆనంద్ నేతృత్వంలో 'ఏకసభ్య కమిషన్' నియమించారు. ఈ కమిటీ రాయలసీమలో విస్తృతంగా పర్యటించి బోయల జీవన ప్రమాణాలు, ఆర్థిక స్థితిగతులపై క్షుణ్ణంగా అధ్యయనం చేసి ప్రభుత్వానికి, ఎస్టీ కమిషన్కు నివేదికలు సమర్పించింది. కమిటీ నివేదిక ఆధారంగా వాల్మీకులను ఎస్టీల్లో చేరుస్తూ ప్రభుత్వం తీర్మానం చేసి పంపిందని ఈ సందర్భంగా వై. భీమరెడ్డి తెలిపారు. వైస్సార్సీపీ ఈ అంశములో చిత్తశుద్ధిని చాటుకొన్నదని కానీ ప్రస్తుతమున్న కూటమి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు ఉందని, ఎలాగూ తాము కేంద్ర ప్రభుత్వములో భాగస్వామ్యులమంటూ చెప్తున్నారు కనుక వెంటనే కేంద్రముతో సంప్రదించి బోయ/వాల్మీకి కులస్తులను యస్.టి జాబితాలోకి చేర్పించాలని తాము డిమాండు చేస్తన్నామని తెలిపారు.



## కేంద్ర బడ్జెట్‌లో రైతాంగాన్ని విస్మరించడం దుర్మార్గం

**ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి అవసరమైన నిధులు కేటాయించకుండా యావత్ భారత రైతాంగాన్ని నిరాశ పరిచిందని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ మధుసూదన్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి, జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు వెంకటేష్ ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వారు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం వ్యవసాయ రంగం, దాని అనుబంధ రంగాలకు బడ్జెట్లో సింహభాగం నిధులు కేటాయించి ఆదుకోకుండా నిర్లక్ష్యం ప్రదర్శించడం తగదన్నారు. వ్యవసాయానికి బడ్జెట్లో ప్రాధాన్యత ఇవ్వకుండా విస్మరించడం సరియైన విధానం కాదని మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మరో విధంగా అధిక నిధులను కేటాయించి రైతాంగాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్ ప్రతులను దగ్ధం చేసి తమ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రైతాంగాన్ని ఆదుకునే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సీనప్ప, మురళి, వీరాంజనేయులు, సిద్ధప్ప, రామాంజనేయులు నాయక్, వినోద్, సూర్యనారాయణ, కుమ్మరి వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాంగ సంక్షేమ సంఘం పేరుతో... సొంత నిర్ణయాలు తీసుకోవడం తగదు

**నూతన సంక్షేమ సంఘం ఏర్పాటుతోనే సమస్యకు పరిష్కారం**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని యావత్తు దేవాంగులను విస్మరించి, గతంలో రద్దయిన దేవాంగ సంక్షేమ సంఘం పాలకవర్గం తిరిగి రామలింగ చౌడేశ్వరి కళ్యాణ మండపం కార్యకలాపాలు చేపట్టడం తగదని స్థానిక దేవాంగ కులస్తులు కటికం మల్లేష్, డోనపర్తి ప్రతాప్, నిమ్మల ప్రసాద్, చంగల అమరేశ్, నున్నా బాలాజీ మండిపడ్డారు. రద్దయిన దేవాంగ సంక్షేమ సంఘం స్థానంలో నూతన సంక్షేమ సంఘం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం పట్టణానికి చెందిన దేవాంగ కులస్తులు స్థానిక రామలింగ చౌడేశ్వరి కళ్యాణ మండపం వద్ద ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కటికం మల్లేష్, డోనపర్తి ప్రతాప్, నిమ్మల ప్రసాద్, నున్నా బాలాజీ మాట్లాడుతూ గత 9 ఏళ్ల కాలంగా చంగల మహేశ్వర అధ్యక్షతన కొనసాగిన దేవాంగ సంక్షేమ సంఘం పాలకవర్గం 2024 ఆగస్టు నెలలో రద్దయినట్లు గుర్తు చేశారు. స్వయంగా దేవాంగ కులస్తుల సమక్షంలో తమ రాజీనామాలు సమర్పించి నట్లు తెలిపారు. బైలా నిబంధనల మేరకు పాలకవర్గం కొనసాగేందుకు మూడేళ్ల కాల పరిమితి మాత్రమే ఉన్నట్లు సూచించారు. అయితే స్థానిక దేవాంగులకు తెలుపకుండా కళ్యాణ మండపంలో తొమ్మిదేళ్లు లావాదేవీలు జరపడం, ఎలాంటి సర్వసభ్య సమావేశాలు ఏర్పాటు చేయకుండా కులస్తులను నిర్లక్ష్యం చేయడం లో ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. సంక్షేమ సంఘం పేరుతో తమ తప్పులు బయటపడకుండా కుట్ర రాజకీయాలకు తెరతీసారని విమర్శించారు. కులస్తులకు తెలుపకుండా, కులస్తుల నుంచి ఎలాంటి మద్దతు లేకుండా తమకు అనుకూలమైన మిడతల విశ్వనాథ్ అధ్యక్షతన నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం దుర్మార్గమని, కులస్తుల మద్దతు లేని కమిటీ చెల్లుబాటు కాదని భీష్మించారు. కులస్తులందరి సమక్షంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి నూతన పాలకవర్గాన్ని ఎన్నుకోవాలన్న నిర్ణయానికి వారు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కొత్త కమిటీ ఏర్పాటు తరువాతే కళ్యాణ మండపం కార్యకలాపాలు కొనసాగుతాయని, అంతవరకు రామలింగ చౌడేశ్వరి దేవాంగ కళ్యాణ మండపంలో ఇలాంటి శుభకార్యాలు జరుపుకుండా నిలుపుదల చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక దేవాంగ కులస్తులు సాధు శ్రీనివాసులు, చంగల రాము, రెడ్డి నాగరాజు, రెడ్డి ఏకాంబరం, ఆర్ సి ప్రసాద్, పోసా రామాంజనేయులు, జొన్న నాగరాజు, జొన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాత కొత్త చెరువు గ్రామంలోని జడ్పీ హైస్కూల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలి - ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి హెూతూరు పరమేష్



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలం పాత కొత్తచెరువు గ్రామంలోని జడ్పీ హైస్కూల్లో గత మూడు రోజులుగా తీవ్రమైన తాగునీటి సమస్య నెలకొందని దాని పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి హెూతూర్ పరమేష్ మాట్లాడుతూ పాత కొత్త చెరువు పాఠశాలలో దాదాపు 450మంది విద్యార్థులు ఉన్నారని గత మూడు రోజులుగా తాగునీటి సమస్య తీవ్రమైందని దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ త్రాగునీటి సమస్యను పరిష్కరించడంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారన్నారు. దాదాపు 250 మంది విద్యార్థులు పాత కొత్త చెరువు గ్రామం నుంచి మరియు 200 మంది విద్యార్థులు చుట్టుపక్కల గ్రామాలైన దంచర్ల, గొల్లలదొడ్డి గ్రామాల నుంచి వస్తున్నారన్నారు. అయితే తాగునీటి సమస్యతో వీరు ఇంటి నుంచి తెచ్చుకున్న ఒక లీటర్ బాటిల్ తోనే రోజంతా గదుపుతున్న దుర్భర పరిస్థితి నెలకొన్నది అన్నారు. ఈ మండు వేసవిలో దాహార్తిని తట్టుకోలేక విద్యార్థులు ఇంటి నుంచి తెచ్చుకున్న నీళ్లు అయిపోయి పాఠశాల వద్ద ఉన్న కిరాణా షాపుల్లో వాటర్ ప్యాకెట్లను కొని తాగుతున్న పరిస్థితి ఉందన్నారు. ఈ దుర్భర పరిస్థితి దాదాపు మూడు రోజుల నుంచి ఉన్న తాగునీటి సమస్యల పరిష్కరించడంలో, ప్రత్యామ్నాయ మార్గాలు చూపించడంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ప్రత్యామ్మ్యాయ మార్గ చూపడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న ప్రధానోపాధ్యాయులు గారిని సస్పెండ్ చేయాలని డిఇఓ గారిని కోరామనిన్నారు. డీఈఓ గారు తక్షణమే స్పందించి పాఠశాలలో మంచినీటిని ఏర్పాటు చేయించాలని అలాగే నిర్లక్ష్యం ప్రదర్శించినటువంటి ప్రధానోపాధ్యాయులను సస్పెండ్ చేయాలని లేకపోతే విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడదామని అన్నారు. అలాగే పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంచి బడ్జెట్ ను ప్రవేశపెట్టిన నరేంద్ర మోడీకి ధన్యవాదాలు

**విద్యార్థులు మరియు యువతతో కలిసి పోస్ట్ కార్డు ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు**

**బీజేవైఎం జిల్లా అధ్యక్షులు మంజుల వెంకటేష్**




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు మంజుల వెంకటేష్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో నడుస్తున్న భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద మరియు మధ్యతరగతి ప్రజలకు అనుకూలంగా ఉంది కాబట్టి గత ప్రభుత్వాల కంటే ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం కేంద్ర చాలా గొప్ప నిర్ణయాలు పేద ప్రజలకు మద్దతుగా తీసుకుంటున్న నిర్ణయాలకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలుపుతూ కళాశాల విద్యార్థులతో మరియు యువతతో కలిసి పోస్ట్ కార్డుల ద్వారా ధన్యవాదాలు తెలియజేసే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వాల్మీకి రవితేజ, జిల్లా కార్యదర్శి మనోహర్, మొండ్ల కేశవ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ చెల్లించకుండా..

**విద్యార్థుల పట్ల వైసిపి కపట ప్రేమ**

**ధ్వజ మెత్తిన కూడేరు మండల టిడిపి నాయకులు**



**కూడేరు, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా నిండా మోసం చేసిన వైయస్సార్ పార్టీ నేడు విద్యార్థి ఫీజు పోరు పేరుతో విద్యార్థులపై కమట ప్రేమ చూపిస్తుంది అని కూడేరు మండల టిడిపి నాయకులు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా కూడేరు మండల టిడిపి నాయకులు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో విద్యార్థులకు అందాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ అందించకుండా నేడు వైసిపి నాయకులు కపట నాటకం ఆడుతున్నారని టిడిపి నాయకులు మండిపడ్డారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా నిర్లక్ష్యం చేసి తీవ్ర అన్యాయం చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను కప్పుపుచ్చుకోవడానికి నేడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫీజు నెంబర్స్ మీ పేరుతో ఆందోళన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థుల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తుందని, వైసీపీ నాయకుల డ్రామాలను అందరూ గుర్తించారని ఎద్దేవ చేశారు. కూటమి పాలనలో విద్యార్థులతో పాటు రైతులు, కూలీలు, అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జయప్రకాష్ గౌడ్, మరుట్ల రవి, బాట వెంకటేష్, ఈడిగ వెంకట్ రాముడు, మరుట్ల సురేష్, ధనుంజయ, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.










అనంత అంటే కరవు అనుకోంటివా... హార్టికల్చర్ లో అంతర్జాతీయ బ్రాండ్. ఇక్కడి వాతావరణం.. నేల పటుత్వం.. ప్రతి నీటి చుక్కను.. ఒడిసి ఒడిసి పట్టుకుని అద్భుత పంటలు సాగు చేసే రైతన్నలు.. కమ్మటి రుచిని.. ఆరోగ్యాన్ని పెంపొందించే మేలిమిరకం పండ్లకు కేరాఫ్ గా అనంత ఆవిష్కృతం కాబోతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ కు.. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సహకారానికి.. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అకుంఠిత దీక్ష తోడవడంతో అనంత ఉద్యాన రైతులు అత్యద్భుత అవకాశాలను అందుకునే దిశగా.. ఆర్థిక స్వాలంబన వైపు పయనించేందుకు అద్భుత వేదిక అయ్యింది అనంత హార్టికల్చర్ కాంక్లేవ్. ఫలితంగా భవిష్యత్తులో ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఇండియా గా అనంత రూపాంతరం చెందబోతోంది.

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి































## సంగమేశ్వర స్వామి నూతన రథం నిర్మాణానికి రూ.51,108ల ఆర్థిక సహాయం

### అందజేసిన నేసే కుల సంఘ సభ్యులు

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలోని దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధిగాంచిన జోడి లింగాల సంగమేశ్వర స్వామి నూతన రథం నిర్మాణానికి కూడేరు మండల నేసే కుల సంఘ సభ్యులు రూ.51,108ల ఆర్థిక సహాయాన్ని బుధవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కూడేరు మండల నేసే కుల సంఘ సభ్యులు మాట్లాడుతూ శ్రీ సంగమేశ్వర స్వామి నూతన రథోత్సవనికి మా వంతుగా ఆర్థిక సహాయం చేయడం శ్రీ సంగమేశ్వర స్వామి యొక్క కృప తో పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని తెలిపారు. ఇంకా సంగమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని, సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో నేసే కుల సంఘం మండల ప్రెసిడెంట్ బత్తల శివప్రసాద్, బుట్ట వెంకటేష్, నారాయణ, ఎర్రి స్వామి, చంద్రశేఖర్, లక్ష్మన్న, అనంతయ్య, లక్ష్మీదేవి, కుల సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలుతున్నా కనీస పర్యవేక్షణ లేని వైద్యాధికారులు




**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని కలగళ్ల గ్రామంలో గత వారం రోజులుగా డెంగ్యూ మలేరియా వ్యాధుల ప్రబలుతున్న ఎమ్ఎల్హెచ్పి లు కానీ, ఏఎన్ఎంలు కానీ, ఆశ వర్కర్లు గాని క్షేత్రస్థాయిలో కనీస పరిరక్షణ లేక ఎవరూ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రజలు ఆరోగ్యం పట్ల వ్యాధుల బారిన పడి బత్తలపల్లి ఆసుపత్రి నందు మరియు సవేరా హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామస్థాయిలో వైద్య చికిత్స కోసం, ప్రజల ఆరోగ్యం పట్ల అందుబాటులో ఉండే విధంగా ప్రతిష్టాత్మకంగా విలేజ్ క్లినిక్లను ప్రారంభించి వైద్య సిబ్బందిని నియమించింది. కానీ క్షేత్రస్థాయిలో వైద్య అధికారులు పర్యవేక్షణ లేక పోవడంతో గ్రామస్థాయిలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మండలంలోని నిత్యం ఏదో ఒక మూలన ప్రజలు అనారోగ్య పరిస్థితుల కు గురవుతున్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల ఎంఎల్హెచ్పిలు, విలేజ్ క్లినిక్ లకు వెళ్లకుండా కింద స్థాయి వైద్య సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడమే గాని క్షేత్రస్థాయిలో మాత్రం పర్యవేక్షణ లేకుండా పోయిందని ప్రజలు వాపోయారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని ప్రజలు వాపోతున్నారు.

## వాహనాలు తనిఖీలు చేపట్టిన రూరల్ పోలీసులు



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి మండల పరిధిలోని సజ్జలదిన్నె గ్రామ పరిసర ప్రాంతాల్లో శుక్రవారం రూరల్ పోలీసులు వాహనాలు తనిఖీలు చేపట్టారు. రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి తన సిబ్బందితో హెల్మెట్ ధారణ, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆయన తెలిపారు.వాహనాలకు సంబంధించిన పత్రాలను, ఆర్సి, లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలను పరిశీలించారు. అలాగే ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక వితరణ

### తెలుగుదేశం పార్టీ నాయకులు అఖిలభారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు కుబేర యాదవ్

### ఆలయ కమిటీ సభ్యులుకు రూ.1,00,116లు అందజేత

### కుబేర్ సేవలను హర్షించి అభినందించిన గ్రామస్తులు



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో ఈ నెల 10న ఈశ్వర ఆలయంలో నిర్వహించబోయే గిరిజ శివపార్వతుల కళ్యాణ మహోత్సవ అన్నదాన కార్యక్రమం గొప్ప సంకల్పాన్ని తలపెట్టారు. ఈ క్రమంలోనే ఈశ్వర దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు మండలంలోని మంగళవారం మంగంపల్లి గ్రామంలో కుబేర్ యాదవ్ ను ఆయన స్వగృహంలో కలిసి, మా ఆలయంలో అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. కాగా శ్రీ గిరిజా శివపార్వతుల కళ్యాణం మహోత్సవంకు ఆహ్వాన పత్రికను కుబేర్ యాదవ్ కు అందజేసి మీరు తప్పకుండా హాజరు కావాలని ఆహ్వానించారు. తద్వారా కళ్యాణదుర్గం శాసనసభ్యులు, అమిలినేని సురేంద్రబాబు ఆశీస్సులతో కుబేర్ యాదవ్ అడిగిన వెంటనే రూ.1,00,116 రూపాయల నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. చెర్లో పల్లి ఈశ్వర దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా మాట్లాడుతూ కుబేర్ యాదవ్ అడిగిన వెంటనే అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక వితరణ చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. ఆయన పెద్ద మనసున్న మారాజు అని కుబేర్ చేరవేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలను ఈసందర్భంగా వారు ప్రశంసించారు.కాగా కుబేర సేవలును సమాజానికి చాలా అవసరం అని, ఆదిశగా మరిన్ని సేవలును హితోదికంగా చేరవేయాలని ఆకాంక్షించారు. ఆయనకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయనకు ఆయన కుటుంబ సభ్యులకు ఆదేవుడు ఆయుష్ ఆరోగ్యం అష్ఠ ఐశ్వర్యాలు ప్రసాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుబేర్ యాదవ్ మాట్లాడుతూ ఈ నెల 10న చెర్లోపల్లి గ్రామంలో ఈశ్వర ఆలయంలో గిరిజ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం జరగబోయే అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక వితరణ చేసామన్నారు. ఈ అన్నదానంకు సహాయం చేయడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ సందర్భంగా చెర్లోపల్లి గ్రామ ఆలయ కమిటీ సభ్యులు, కుబేర్ యాదవ్ వారి కుటుంబ సభ్యులు ఎల్లప్పుడు సుఖసంతోషాలుగా ఉండాలని, వారిపైన స్వామి కృప కటాక్షం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంపురం రాజశేఖర్, రాంపురం గంగాధర, పూజారి ప్రభాకర, పూజారి మల్లేష్, కరడి, గంగాధర పాల్గొన్నారు.

# నడిరోడ్డుపై లారీ దగ్ధం

### ఫైర్ ఇంజన్‌తో మంటలు ఆర్పినా... ఉపయోగం శూన్యం

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** నడిరోడ్డుపై బాక్సైట్ తో వస్తున్న లారీ పూర్తిగా దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని బండమీదపల్లి – మలయనూరు గ్రామాల మధ్యలో బుధవారం చోటుచేసుకుంది. తాడిపత్రిలోని అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ కోసం కర్ణాటకలోని మంగళూరు సమీపంలో గల ముడిపి వద్ద



ఎపి39విడి 8204 నెంబర్ గల 14చక్రాల లారీలో 35 టన్నుల బాక్సైట్ ను ప్రయాణం అయింది. కర్ణాటకను దాటుకుని నాగేపల్లి మీదుగా మలయనూరు – బండమీదపల్లి గ్రామాల మధ్యలోకి వచ్చింది. అప్పటికే 400 కిలోమీటర్లు దూర ప్రయాణంతో వచ్చిన లారీ వేడి ఎక్కువగా ఉండటంతో రోడ్డుపై ఓరెత్తు నూర్పిడికోసం రోడ్డుపై వేసిన ఉలవపంట పొట్టు వేడిగా ఉన్న లారీ సైలాన్సర్ పైపడి అగ్గినిప్పులు రావటంతో అది గమనించిన డ్రైవర్ వెంటనే మంటలు ఆర్పే ప్రయత్నం చేశాడు. నీరు లేకపోవడంతో అతని ప్రయత్నం విఫలం అయింది. ఆదేరోడ్డులో వెళుతున్న శుభన్ ద్వారా సమాచారం అందుకున్న కళ్యాణదుర్గం ఫైర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకుని ఆర్పేశారు. అప్పటికే లారీపూర్తిగా దగ్ధం అయి నష్టం జరిగిపోయింది. స్థానిక రెవిన్యూ, సిబ్బంది వివరాలు నమోదు చేసుకున్నారు. కుందుర్పి ఎస్ఐ నగేష్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చర్యలు తీసుకొని ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూశారు.



## మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో తోడ్పాటుగా కేంద్ర బడ్జెట్

### ప్రధాని నరేంద్ర మోడీకి పోస్టు కార్డుల ద్వారా బీజేవైఎం ధన్యవాదములు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025 కేంద్ర బడ్జెట్ మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఊరట కలిగించేదిగా ఉందని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు కురుగుంట మనోహర్ కొనియాడారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ సూచనల మేరకు కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ఆహ్వానిస్తూ బుధవారం స్థానిక మహాత్మా జూనియర్ కళాశాలలో బీజేవైఎం ఆధ్వర్యంలో ప్రధాని మోడీకి పోస్ట్ కార్డుల ద్వారా ధన్యవాదములు తెలిపే కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు అన్ని విధాల లబ్ధి చేకూర్చేలా ఉందని విద్యార్థులు, యువతతో కలిసి బీజేవైఎం ప్రతినిధులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం ప్రతినిధులు మాట్లాడుతూ మధ్య తరగతి కుటుంబ ప్రజలకు రూ.12లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం వారిని ఆదుకోవడంలో భాగమేనని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పించడమే కాకుండా వారి స్వయం ఉపాధి కల్పనకు అవసరమైన అనేక రకాల రుణ సదుపాయం కల్పించే దిశగా నిధులు కేటాయించడం యువతను ప్రోత్సహించడమేనని గుర్తు చేశారు. మహిళలు, రైతులు, అన్ని వర్గాల ప్రజలకు మేలును చేకూర్చే విధంగా బడ్జెట్ అందించిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బిజెవైఎం ప్రతినిధులు ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం ప్రతినిధులు కట్టుబడి సురేష్, రాష్ట్ర నాయకులు రమేష్, వీరేష్, అర్జున్, పెద్ద ఎత్తున విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

## ఎస్‌కే చారిటబుల్ ట్రస్ట్‌కు జాతీయ పురస్కారం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్పి మండలంలో అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎస్‌కే (సమాజక్రాంతి) చారిటబుల్ ట్రస్టుకు జాతీయ అవార్డు దక్కింది. కుందుర్పి మండల వ్యాప్తంగా యువతకు స్వయం ఉపాధి కొరకు టైలరింగ్, డ్రైవింగ్‌లో శిక్షణ, ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి సంవత్సరం వేలాది మొక్కలను పంపిణీ చేయడం, గ్రామీణ ప్రాంతాల పిల్లలకు విలువలతో కూడిన విద్యను అభ్యసించేందుకు విలువలబడి పేరుతో మండల వ్యాప్తంగా విద్యార్థి దశ నుండి విలువలను అందించే మహోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సమాజక్రాంతి చారిటబుల్ ట్రస్ట్ కు గతనెల 26న జిల్లా కేంద్రంలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలో జిల్లా కలెక్టర్ వినోద్ చేతుల మీదుగా ట్రస్ట్ వ్యవస్థాపకులు గాయకుడు లెనిన్ పురస్కారాన్ని అందుకున్న విషయం తెలిసిందే. కర్నాటకలోని సెడం లో జరుగుతున్న భారతీయ సంస్కృతి ఉత్సవంలో బుధువారం జాతీయ అవార్డ్ ను అందుకొంది. దేశంలో అతిపెద్ద సాంస్కృతిక ఉత్సవమైన భారతీయ సంస్కృతి ఉత్సవంలో బుధువారం సాయంత్రం 5గంటల తరువాత దేశవ్యాప్తంగా ఉత్తమసేవలు అందించిన, అందిస్తున్న 51మంది వ్యక్తులు, సంస్థలకు భారతగౌరవ పురస్కారం పేరుతో జాతీయ అవార్డులు ప్రదానం చేస్తారు. ఈ పురస్కారనికి ఎన్నికైన సమాజక్రాంతి చారిటబుల్ ట్రస్ట్, విలువల బడులను ఎంపిక చేయడంతో సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు లెనిన్ బాబు బుధువారం పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా లెనిన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో తమస్వచ్ఛంద సంస్థ అందిస్తున్నసేవలను గుర్తించి జాతీయస్థాయిగా అవార్డు ఇవ్వడం తమకెంతో గర్వంగా ఉందని సమాజ క్రాంతి చారిట్రబుల్ ట్రస్ట్ సేవలను అందించడంలో తమకు సహాయ, సహకారాలు అందిస్తున్న పెద్దలకు, ట్రస్ట్, సభ్యులకు, కోఆర్డినేట్లకు విలువలబడి ఉపాధ్యాయులకు మా కార్యక్రమాలను సమాజానికి తెలియజేస్తున్న మీడియా మిత్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అనంత బ్రాండ్‌ను అంతర్జాతీయం చేస్తాం..

## – వ్యవసాయ సహకార ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రాజశేఖర్ బాబు

## – పెట్టుబడులు పెట్టే వారికి ఆకర్షణమైనా ప్రోత్సాహకాలు.. ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సిఈఓ డా.శేఖర్ బాబు

## – ఉద్యాన ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా వెళ్లాలంటే ఇలాంటి ఉద్యాన సమ్మేళనాలు ఎంతో అవసరం : కలెక్టర్ వినోద్ కుమార్

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంత బ్రాండ్‌ను అంతర్జాతీయ చేస్తామని వ్యవసాయ సహకార ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రాజశేఖర్ బాబు అన్నారు. అనంత ఉద్యాన సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ.. తాను జిల్లా కలెక్టర్ గా ఉన్నప్పుడు జిల్లా ఎడారిగా మారకుండా ఉండడానికి ఏం చేయాలనే దానిపై 2003లో నిర్వహించిన సమావేశంలో తాను పాల్గొన్నానన్నారు. అనంతపురం జిల్లా ప్రస్తుత ధరల ప్రకారం రాష్ట్ర జివిఎ రూ.12,23,691 కోట్లకు రూ.16,827 కోట్లు (1.4 శాతం) అందజేస్తోందన్నారు. జిల్లా జివిఎ రూ.59,862 కోట్లలో హార్టికల్చర్ రంగం 28.11.శాతం వాటాను అందిస్తోందన్నారు. అనంతపురం జిల్లా స్థిర ధరల వద్ద (2011-12) రాష్ట్ర జివిఎ రూ.6,96,096 కోట్లకు రూ.7,077 కోట్లు (1.02 శాతం) అందిస్తోందని, జిల్లా జివి/రూ.32,161 కోట్లలో హార్టికల్చర్ రంగం 22 శాతం వాటాను అందిస్తోందన్నారు. రైతు సోదరులు కూడా గ్రోత్ వాల్యూ ఎడిషన్ ( జీవీఏ) గురించి తెలుసుకోవాలన్నారు. జిఎస్టి గ్రోత్ పెరగడానికి రాబోయే 10 - 15 సంవత్సరాలలో వ్యవసాయం, ఫిషరీస్, అనిమల్ హస్బండ్రీ, సిరికల్చర్, ఉద్యాన శాఖ లాంటి అనుబంధ సంస్థలు చాలా అవసరం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయాలకు అనుగుణంగా వ్యవసాయ అనుబంధ రంగాలలో అభివృద్ధి చూపించడానికి కృషి చేయాలని, ఇందుకు తాము సహకారం అందిస్తామన్నారు. అనంతపురం జిల్లాని హార్టికల్చర్ హబ్ గా తయారు చేయాలన్నారు. అరటి ఉత్పత్తిలో దేశంలోనే అనంత జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు.

**ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలు అందిస్తాం : ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సిఈఓ డా.శేఖర్ బాబు**

ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సిఈఓ డా.శేఖర్ బాబు మాట్లాడుతూ సరైన సమయంలో అనంత ఉద్యాన సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. అనంత జిల్లా ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ గా ఉందన్నారు. ఏపీ ప్రభుత్వం ఇటీవల ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీని తీసుకువచ్చిందని, అందులో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి ఆకర్షణీయమైన ప్రోత్సాహాలను ప్రకటించిందన్నారు. డీహైడ్రేషన్ యూనిట్లను ఎన్ని యూనిట్లైనా మంజూరు చేస్తామన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ కు సంబంధించిన సందేహాలను గురించి 040-45901100 అనే నెంబర్ కు కాల్ చేయాలని, ఎవరు ఫోన్ చేసినా వారి సందేహాలను నివృత్తి చేస్తారన్నారు. అనంత ఉద్యాన సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం పట్ల అభినందనలు తెలిపారు.

**ఉద్యాన ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా వెళ్లాలంటే ఇలాంటి ఉద్యాన సమ్మేళనాలు ఎంతో అవసరం : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ



అనంతపురం జిల్లాలో పండిన ఉద్యాన ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా వెళ్లాలంటే ఇలాంటి ఉద్యాన సమ్మేళనాలు ఎంతో అవసరం అన్నారు. అనంత జిల్లా ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గా ఉందని, జిల్లాలో 1,04,021 హెక్టార్ల విస్తీర్ణంలో ఉద్యాన పంటలు సాగు అవుతున్నాయని, సుమారుగా 25.96 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పాదకత ఉందన్నారు. గత ఆర్థిక సంవత్సరం జిల్లా నుంచి ఒక లక్ష మెట్రిక్ టన్నుల అరటి ఎగుమతి చేయడం జరిగిందని, జిల్లాలోని తాడిపత్రి నుంచి ముంబై మీదుగా ఇరాన్ దేశానికి అరటిని ఎగమతి చేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విడుదల చేసిన విజన్ 2047 లో భాగంగా స్వర్ణ అనంతపురంను, విజన్ అనంత 2047 సాధనకు కృషి చేస్తామన్నారు. హార్టికల్చర్ రంగం నుంచి 15 శాతం నుంచి 25 శాతానికి గ్రోత్ వాల్యూ ఎడిషన్ ను పెంచేందుకు లక్ష్యాన్ని ఏర్పరచుకున్నామన్నారు. వాటిని సాధించేందుకుగాను అరటి, ఎండుమిర్చి, చీని, టమోటా, మామిడి పంటలను గ్రోత్ ఇంజన్లుగా గుర్తించామన్నారు. ఇందుకోసం ప్రణాళిక రూపొందించామని, 10 వేల హెక్టార్లలో ఉద్యాన పంటల విస్తీర్ణం పెంపు, 25 వేల ఎకరాలలో సూక్ష్మ నీటిపారుదల కింద, 29 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పాదికత పెంపు, పోస్ట్ హార్వెస్ట్ నష్టాలను 10 శాతానికి తగ్గించేలా ప్రణాళికలు రచించామన్నారు. జిల్లాను హబ్ నుంచి ఇంజన్ గా మారుస్తున్నామని, ఇందుకు ప్రారంభం నుంచి చివరి వరకు సజావుగా సెక్టార్ కనెక్ట్ చేయబడిందని నిర్ధారించుకోవడం, వాతావరణ స్థితిస్థాపకతను సాధించడం, పొడి భూమి వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడం, అనంతపురం రైతులను అభివృద్ధి చేయడం, హార్టికల్చర్ సెక్టార్ లో డీప్ టెక్నాలజీ, ఏఐ యొక్క సాంకేతికతతో అన్ని దశలలో ఆవిష్కరణ, సామర్థ్యాన్ని ప్రోత్సహించడం, ఉత్పత్తి పరిపూర్ణత సాధించడం, ఉద్యాన ఉత్పత్తులు ప్రపంచపటంలో సరైన స్థానాన్ని పొందేలా చర్యలు చేపడతామన్నారు. అనంత గ్లోబల్ బ్రాండింగ్ తయారు చేయాలన్నారు.

# క్యాజువాలిటీలో పారుతున్న మురికి నీరు

## – పట్టించుకోని అధికార యంత్రాంగం

## – అవస్థలు పడుతున్న రోగులు – నిద్రావస్థలో అధికారులు



అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న క్యాజువాలిటీలో బుధవారం మురికి నీరు పారుతుంటే రోగులు తీవ్ర అవస్థలు పడ్డారు. క్యాజువాలిటీ లోని సర్జరీ రూములో ఉన్న వాష్ రూమ్ లలోని నీరు ఉబికి క్యాజువాలిటీ మొత్తం వ్యాపించాయి. దీంతో మధ్యాహ్నం రెండు గంటల నుంచి క్యాజువాలిటీ మొత్తం మురికి నీరుతో నిండిపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. పర్యవేక్షించాల్సిన అధికారులు కనీసం కంటికి కూడా కనిపించకుండా వెళ్లిపోయారు. దీంతో శానిటేషన్ సిబ్బంది తీవ్ర అవస్థలతో వాటిని బయటికి తీసేస్తున్నారు. వాష్ రూమ్ లో ఉన్న నీరు బయటికి వస్తుండడంతో దుర్వాసన వెదజల్లి రోగులు వారి సహాయకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పట్టించుకునే వారే కరువయ్యారు. అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి పెద్ద ఎత్తున ఇదొక నిదర్శనంగా మారింది. ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు కరువవడంతో ఇలాంటి పరిస్థితులు రోజుకు పెరిగిపోతున్నాయని తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్నాయి. పట్టించుకోవాల్సిన అధికారులు కార్యాలయం దాటి రాకపోవడంతో ఇలాంటి వ్యవహారాలు రోజువారిగా మారిపోయాయి. ఇప్పటికైనా అధికారులలో మార్పు వచ్చి రోగులకు సకాలంలో ఇలాంటి అవస్థల నుంచి తప్పించాలని కోరుతున్నారు.



# 18 మంది పేకాటరాయుళ్లు అరెస్టు

## – రూ.3, 09,390 నగదు స్వాధీనం, 8 మోటారు సైకిళ్ళు, 17 సెల్ ఫోన్లు స్వాధీనం, 52 పేక ముక్కలు స్వాధీనం

## – ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి మెరుపు దాడి.. అసాంఘిక శక్తుల్లో రేగిన గుబులు



తాడిపత్రి మేజర్ న్యూస్: ఉద్రిక్తతలకు, వివాదాలకు కేంద్ర బిందువుగా పేరొందిన తాడిపత్రిలో పరిస్థితిని అదుపు లోకి తేవడానికి కూటమి ప్రభుత్వం ఇటీవలే ఈ ప్రాం తానికి ఏసిపి స్థాయి పోలీసు అధికారిని నియమించిన విషయం తెలిసిందే. అయితే ఈయన స్థానిక పరిస్థితుల పట్ల అవగాహన పెంచుకుం టూనే మరోవైపు అసాంఘిక శక్తుల కదిలికలపై తనదైన శైలిలో నిఘా ఉంచారని బుధ వారం పేకాట రాయుళ్లను అదుపులోకి తీసు కున్న సంఘటన ఉదాహరణకు చెప్పవచ్చు. ఇప్పటివరకు ఈ ప్రాంతంలో అడపా దడపా అక్కడక్కడా పేకాట స్థావరాలపై తరచూ స్థానిక పోలీసులు దాడులు చేసి పేకాట రాయుళ్లను అరెస్టు చేస్తున్నప్పటికీ ఇంత పెద్ద సంఖ్యలో గానీ ఇంత పెద్ద మొత్తంలో నగదు గాని, సెల్ ఫోన్లు, మోటార్ బైకులు పట్టుబడటం ఇదే ప్రప్రథమం. రోహిత్ కుమార్ చౌదరి ఏఎస్పి గా బాధ్యతలు స్వీకరించిన కొన్ని రోజులపాటు మానవ వహించినప్పటికీ ఒక్కసారిగా పేకాట స్థావరంపై పోలీసు సిబ్బందితో జరిపిన మెరుపు దాడి పట్టణ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమయ్యింది. పక్కా సమాచారం అందిన మేరకు ఏఎస్పి రోహిత్ కుమార్ నేతృత్వంలో తాడిపత్రి పట్టణ సిఐ సాయి ప్రసాద్, పట్టణ ఎస్ఐ గౌస్ బాషా, తాడిపత్రి రూరల్ అప్డేట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కాటయ్య, స్పెషల్ పార్టీ సిబ్బంది తో కలిసి తాడిపత్రి మండల పరిధిలోని అక్కనపల్లి గ్రామ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న అపార్ట్మెంట్ వద్ద ఉన్న పేకాట స్థావరంపై మెరుపు దాడి చేసి 18 మంది పేకాట రాయళ్ళ ను అరెస్టు చేశారు. వారి వద్ద నుండి రూ.3,09,390నగదు, 8 మోటార్ సైకిళ్లు,17 సెల్ ఫోన్లు,52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయాన్ని ఏఎస్పిరోహిత్ కుమార్ చౌదరి బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. బుధవారం రాత్రి 11గంటల సమయంలో తాడిపత్రి మండలం పరిధిలోని అక్కనపల్లి గ్రామ శివారులో కొత్తగా నిర్మిస్తున్న అపార్ట్ మెంట్ మొదటి అంతస్తు లో పేకాట ఆడుతున్న 18 మంది వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.3,09,390 నగదు, 8 మోటార్ సైకిళ్లు,17 సెల్ ఫోన్లు, 52 పేక ముక్కలను స్వాదీనం చేసు కొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



## 41 డివిజన్లో పారిశుధ్య పనులు చేయించిన జనసేన నగర కార్యదర్శి కుమ్మర మురళీకృష్ణ

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం 41 వ డివిజన్ జనశక్తి నగర్ లో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా స్తంభించి పోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని జనసేన నగర కార్యదర్శి కుమ్మర నాగేంద్ర దృష్టికి తీసుకు రావడంతో ఆయన స్పందించారు. జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ డిసి వరుణ్ ఆదేశాల మేరకు, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు సూచనలతో నగరపాలక సంస్థ సిబ్బందితో కలిసి పూడికతీత పనులు చేపట్టారు. క్రేన్ సహాయంతో పూడిక తీసివేయించడంతో కాలనీవాసులు వ్యక్తం చేశారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తుండటం పట్ల కాలనీవాసులు కుమ్మర మురళీకృష్ణ ను అభినందించారు.

## అంగన్వాడి కేంద్రాల్లో ఘనంగా ఈసీసీఈ డే



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక అంగన్వాడీ కేంద్రాలు 5,2,3,4లతో పాటు బిళ్ళూరివాండ్లపల్లి అంగన్వాడి కేంద్రంలో బుధవారం ఎర్లీ చైల్డ్ హుడ్ అండ్ కేర్ ఎడ్యుకేషన్ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్త నాగలక్ష్మి మాట్లాడుతూ 2030 సంవత్సరానికి దేశవ్యాప్తంగా నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్య పిల్లల సమగ్ర అభివృద్ధి సంరక్షణ అందరికి సాధ్యమైనంత త్వరగా అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నా రు. పిల్లలు ఎదుగుదల ( గ్రోత్) గర్భవతులు బాలింతలకు ఆకుకూరలు, కోడి గుడ్లు పండ్లు లాంటి పౌష్టిక ఆహార పదార్థాలపై పిల్లలకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కె.వి రమ, నాగరత్నమ్మ, మాధవి, వెంకటమ్మ , సరస్వతి, తిమ్మమ్మ పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు అవసరాల కోసం రైతులు వివరాలు నమోదు చేసుకోవాలి : ఏవో



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల పరిధి లోని ప్రజలైతు తమ వ్యవసాయానికి సంబంధించిన వివరాలను స్థానిక రైతు సేవా కేంద్రంలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ మండల అధికారి లక్ష్మీనర సింహ తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వం సబ్సిడీ ధరలపై అందించే విత్తన వేరుశెనగ కాయలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు, పరిహారం, తాము పండించిన పంట విక్రయించా లన్న, గిట్టుబాటు ధర పొందాలన్నా తప్పనిసరిగా తమ పేర్లు వివరాలు నమోదు చేయించు కుని ఉండాలన్నారు. రైతు సంబంధించిన ప్రతి వివరాలను ఇందులో నమోదు చేయడం జరుగుతుం దని భవిష్యత్తులో ప్రభుత్వం ఏదేని పథకాలు చేపట్టిన వాటికి అర్హత అనర్హత వంటి వివరాలు సకాలంలో తెలు స్తాయన్నారు. భవిష్య త్తు అవసరాలకు ఒక ప్రత్యేకమైన సంఖ్యను కేటాయించడం జరుగుతుందన్నారు. అందులో రైతు సంబంధించిన సమగ్ర వివరాలు నమోదయి ఉంటాయి అన్నారు.

# జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్ 17 నుంచి తేజా ప్రసాద్ ట్రోఫీ

- సీనియర్ జర్నలిస్ట్ తేజ ప్రసాద్ చేసిన సేవలకు గుర్తుగా అనంతలో టోర్నమెంట్
- ఐపీఎల్ తరహాలో కలర్ డ్రస్సులతో క్రికెట్ మ్యాచులు
- వర్కింగ్ జర్నలిస్టులు అందరూ పాల్గొనాలి
- మచ్చా రామలింగారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** సీనియర్ జర్నలిస్ట్ తేజ ప్రసాద్ జ్ఞాపకార్థం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో తేజ ప్రసాద్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను ఈ నెల 17వ తారీకు నుంచి అనంతపురం నగరంలోని ఆర్డీటి మైదానం నందు నిర్వహించడం జరుగుతుం దని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్, ప్రెస్ క్లబ్ కమిటీ, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ సంయుక్తంగా నిర్వహిస్తుందని ఏపీడబ్ల్యూజేయు రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. తేజ ప్రసాద్ క్రికెట్ టోర్నమెంట్ వరుసగా 4 రోజులు పాటు మాత్రమే నిర్వహించడం జరుగుతుందని ప్రతి రోజు టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని మచ్చా అన్నారు. ప్రెస్ క్లబ్ లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆజాద్, భాస్కర్ రెడ్డి, సొసైటీ కార్యదర్శి విజయరాజు ఇతర జర్నలిస్టులు పాల్గొన్నారు. తేజప్రసాద్ ఇటీవలే మన మధ్య నుంచి వెళ్లిపోయారు.. తేజ ప్రసాద్ జర్నలిస్టు ఉద్యమానికి 30 ఏళ్లుగా చేసిన సేవలకు గుర్తుగా ఆయన పేరు మీద ఈ టోర్నమెంట్ నిర్వహించాలని వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ నిర్ణయించిందని జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరూ ఈ టోర్నమెంట్లో పాల్గొనాలని మచ్చా రామలింగారెడ్డి కోరారు. టోర్నమెంట్ ఐపీఎల్ తరహాలో కలర్ డ్రెస్సులతో నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్క జర్నలిస్టు ఒక కలర్ డ్రెస్సులతో ఆడవలసి ఉంటుందని మచ్చా రామలింగారెడ్డి వివరించారు. ఉమ్మడి జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరూ ఈ టోర్నమెంట్లో పాల్గొనవచ్చునని ఆసక్తిగల జర్నలిస్టులు అందరూ ఆయా ప్రాంతాల్లో టీములుగా ఏర్పడి టోర్నమెంట్ లో పాల్గొని తేజ ప్రసాద్ కి నివాళులు అర్పించాలని మచ్చా కోరారు. విజేతలకు తేజ ప్రసాద్ మెమోరియల్ ట్రోఫీ, రన్నర్స్ కు ట్రోఫీలను వ్యక్తిగత బహుమతులను అందజేయడం జరుగుతుందని టోర్నమెంట్లో రాణించిన జర్నలిస్టులకు ప్రత్యేక బహుమతులు బెస్ట్ బ్యాట్స్మెన్, బెస్ట్ బౌలర్, బెస్ట్ ఆల్ రౌండర్, బెస్ట్ ఫీల్డర్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ లాంటి అవార్డులు ఇవ్వడం జరుగుతుందని మచ్చా వివరించా రు. టోర్నమెంట్ లో పాల్గొనే జర్నలిస్టులు అక్రిడేషన్ తో సంబంధం లేదని కేవలం వర్కింగ్ జర్నలిస్టులు అయితే చాలని ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ఫోటోగ్రాఫర్లు కెమెరామెన్లు చిన్న పత్రికలు సబ్ ఎడిటర్లు యూట్యూబ్ ఛానల్ రిపోర్టర్లు సీనియర్ జర్నలిస్టులు క్రికెట్ ఆడాలని ఆసక్తి ఉన్న ప్రతి ఒక్క జర్నలిస్టు ఈ టోర్నమెంట్లో పాల్గొనవచ్చునని మచ్చా రామలింగారెడ్డి వివరించారు. టోర్నమెంట్లో పాల్గొనాలని ఆసక్తి ఉన్న జర్నలిస్టు క్రికెట్ టీంలు గా ఏర్పడి ఫిబ్రవరి నెల 9వ తారీఖు లోపు తమ ఎంట్రీలను పంపించాలని మచ్చా కోరారు. కె.విజయ రాజు, జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ సెక్రటరీ అనంతపురం. 949006 2555 అంకుశం కార్యాలయం సుభాష్ రోడ్డు లో వారి ఎంట్రీలను 9వ తారీకు సాయంత్రం 5 గంటలలోపు అనంతపురం నగరంలో అందజేయాలని మచ్చా కోరారు తర్వాత వచ్చిన ఎంట్రీలు తీసుకొనబడవని తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు అందరూ ఈ టోర్నమెంట్ లో పాల్గొని తేజ ప్రసాద్ మెమోరియల్ క్రికెట్ టోర్నీలో ఆడి విజయవంతం చేయాలని అందరికీ ఇదే మా ఆహ్వానం అని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ తరపున వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఆహ్వానిస్తున్నామని మచ్చా రామలింగారెడ్డి అన్నారు.

### చీని మార్కెట్ యార్డులో

# ఈనామ్ వ్యవస్థను రద్దు చేయాలి

- జిల్లా కలెక్టర్‌కు ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు విజ్ఞప్తి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురము చీని మార్కెట్ యార్డులో ఈనామ్ వ్యవస్థ రద్దు చేసి, మార్కెట్ నిబంధనల ప్రకారం నాలుగు శాతం కమిషన్ వసూలు చేయాలని అనంతపురం జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ కు ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరు చంద్రశేఖర్ రెడ్డి పండ్లతోటల రైతుసంఘం జిల్లా కార్యదర్శి వి.శివారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సుమారు 42,490 ఎకరాల్లో 10,62,260 టన్నులు చీని పంటను రైతులు పండిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ విధానాలవల్ల, పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలతో ఎరువులు, పురుగు మందులు, చీడపురులు ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని అనేక ఇబ్బందులని భరిస్తూ చీనీ పంటను పండిస్తున్నారన్నారు. పాలకులు రైతుల పంటకు గిట్టుబాటు ధరలు కల్పించకపోవడం వల్ల దళారుల చేతుల్లో నలిగిపోతున్నాయన్నారు. పంటను మార్కెట్కు తెచ్చిన రైతుకు సరియైన ధర రావడం లేదని, ఈ స్థితిలో రైతులకు దిక్కుతోచడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఈనామ్ విధానంలో రైతుల కంటే వ్యాపారస్తులకు ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని,వ్యాపారస్తులతో సిండికేట్ కొంతమంది అధికారులు కుమ్మకై రైతుకు ద్రోహం చేస్తున్నారన్నారు. మార్కెట్ కు చీనీ వంటను తెచ్చినప్పటి నుండి దినదినగండంగా నూరేళ్ళు ఆయుస్సు అన్నట్లు వ్యాపారస్తుల దయ పై రైతు రాత ఉంటుందని తెలిపారు. రైతులు నష్టపోకుండా చీని కాయలు మార్కెట్ లో ఈనామ్ రద్దు చేసి వేలం పాట ద్వార అమ్మకాలు జరిపి తోటలలో సూట్ తీసుకునే విధానం రద్దు చేసి సూటు (టన్నుకు 200 కేజిలు అదనంగా) చీని కాయలు కొనే వారిపై కేసులు నమోదు చేసి ప్రస్తుతం తీసుకుంటున్న కమీషన్ 10 శాతం నుండి 4 శాతంకు తగ్గించి, గతంలో ఇతర రాష్ట్రాల వ్యాపారస్తులు వస్తున్న వారిని రప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు, చెన్నారెడ్డి , లక్ష్మీనారాయణ రెడ్డి లక్కప్ప ,బి చంద్రశేఖర్ ,తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రీయ హిందూ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సునీల్ ఎంపిక

హిందూపురం మేజర్ న్యూస్: కొట్నూరు బైలు ఆంజనేయస్వామి దేవస్థానంలో రాష్ట్రీయ హిందూ పరిషత్ కార్యవర్గ సమావేశం జరిగినది. రాష్ట్ర గౌరవ సలహాదారులు జీ కే వెంకటేశప్ప అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షులు బి.ఎన్. నారాయణస్వామి, జాతీయ ఉపాధ్యక్షులు బి.ఈశ్వరప్ప , రాష్ట్ర అధ్యక్షులు ఎం.నాగేంద్ర హాజరవడం జరిగినది. ఈ కార్యక్రమంలో జి.సునీల్ ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగినది. ఈ కార్యక్రమానికి హిందూపురం శాఖ వారు ఎస్ నాగభూషణ్ , జి .గంగాధర్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిమితి మారుతి , మానేపల్లి మాధవ రెడ్డి , ఇంద్రమ్మ కాలనీ నాగేంద్ర మొదలగు ఆర్ హెచ్ పి కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు మౌలిక సదుపాయాలు కల్పించండి

### – మంత్రి సవిత కు వినతి పత్రం అందించిన ఎమ్మెస్ ఎఫ్ నాయకులు



హిందూపురం మేజర్ న్యూస్: ఉమ్మడి జిల్లాలో ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలని బుధవారం బిసి సంక్షేమశాఖ మంత్రి సవిత కి ఎమ్మెస్ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రవికుమార్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రవికుమార్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఉన్న సంక్షేమ హాస్టల్స్ లో చాల వసతి గృహాలకు ప్రహరీ గోడలు లేక విద్యార్థులకు రక్షణ కరువవుతుంది అని అదేవిదంగా మరుగుదొడ్ల సమస్యలు,నీరు పై అదేవిదంగా నిత్యం విద్యార్థుల కు బాగోగులు చూసే హాస్టల్స్ వార్డెన్లు విద్యార్థులకు అందుబాటు లో లేకపోవటం, ఈ విషయం పై చర్యలు తీసుకోవాలని తెలియజేడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత సమైక్య జిల్లా అదేక్షులు నారాయణ,జై భీమ్ పార్టీ నాగరాజు,శివ,రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

### – డీఎం అండ్ హెచ్ఓ ఫైరోజా బేగం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: ముదిగుబ్బ ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రానికి వచ్చే రోగులకు బాధ్యతగా సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, మెరుగైన వైద్య సేవలు అవసరమైన జిల్లా కేంద్రానికి సత్వరమే తరలించేలా చర్యలు తీసుకోవాలని సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఫై రోజా బేగం సిబ్బందికి సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఫైరోజాబేగం ఆకస్మిక తనికి నిర్వహించారు. ఈ సంద ర్భంగా కేంద్రంలోని వసతులను, రోగులకు అందుతున్న సేవలను, మందుల వివరాలను, అవసరమైన మందుల ఇండెంట్ను పరిశీలించారు. రానున్న వేసవి లో ప్రభలే సీజనల్ వ్యాధులు, వడదెబ్బ, అతిసారం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ముందస్తు జాగ్రత్తల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రాజేంద్ర, సిబ్బంది సరస్వతి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటితో ముగియనున్న రుణాల దరఖాస్తు గడువు

కదిరి రూరల్, మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులాల వారికి సబ్సిడీ ద్వారా రుణాల మంజూరుకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొనడం జరిగిందని ఎంపీడీవో పోలప్ప తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు లబ్ధిదారులకు రేపటితో ఆఖరి తెలియని, రుణాల కోసం దరఖాస్తు చేసుకునేవారు ఏపీ ఓబి ఎంఎంఎస్ వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకో వాలని కోరారు. ఆపై స్పెషల్ క్యాంపు నిర్వహించి లబ్ధిదారులు నుండి వచ్చినదరఖాస్తులు ఆన్లైన్లో నమోదు చేస్తామన్నారు.

# రైతులకు శిక్షణ కార్యక్రమం

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రం -2 యందు మండల వ్యవసాయాధికారి భారతి ఆధ్వర్యంలో బుధవారం రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏ డి ఏ సత్య నారాయణ తో పాటు పలువురు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ఏ డి ఏ సత్య నారాయణ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ తరపున రైతు లకు ఉన్న ప్రభుత్వ పథకాలు, డ్రిప్ స్ప్రింకర్లు 90 శాతం సబ్సిడీ పైన ఇస్తు న్నామని తెలిపారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు పంట యాజమాన్య పద్ధతులు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఏఆర్ఎస్ ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేరుశనగ లో మంచి దిగుబడులు రావాలంటే సేంద్రీయ ఎరువులు వాడుతూ కాంప్లెక్స్ ఎరువులకి బదులుగా ఎరువులు యూరియా, ఎస్ ఎస్ పి. ఎం ఓ పి, రూపంలో వేయడం వలన రైతు లకి సేద్యపు ఖర్చు తగ్గుతుందని చెప్పారు. రైతు పండించిన కదిరి లేపాక్షి రకంగా వేరుశనగ ఏఆర్ఎస్ కదిరి నందు కిలో 95 రూపాయలకు కొను గోలు చేస్తామని చెప్పారు, విశిష్ట, టాగ్ 24 రకాలు ఏ ఆర్ ఎస్ నందు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వేరుశనగ సాగులో జిప్సమ్ ఎకరాకు 200 కిలోలు పూత దశలో వేయడం వలన కాయ నాణ్యత బాగుంటుంది అని తెలిపారు. బోర్ క్రింద పండించే వేరుశనగ లో సూక్ష్మ ధాత్తు లోపాలు ఎక్కువగా



ఉన్నందున పశు వుల ఎరువులు వాడాలని, ఫార్ములా 4, ఫెరస్ సల్ఫేట్ అర కిలో ఎకరాకు వేసుకోవాలని ఏ ఆర్ ఎస్ సైంటిస్ట్ భాస్కర్ రెడ్డి తెలిపారు. కలుపు మందుల వాడకం లో తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. కలుపు మందుల వాడకం తో పాటు కలుపు తోగి తీయడం వలన నెల గుల్ల భారీ దిగుబడి పెరుగుతుందన్నారు. పంట పండించే రైతులు నేల ఆరోగ్యం కాపాడుతూ పంటలు వేస్తే మనం మంచి పంటని తీయ వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైంటిస్ట్లు రమేష్ నాయక్ భాస్కర్ రెడ్డి , ఆతియా ప్రొడ్యూసర్ కంపెనీ సీఈవో వెంకటేష్ నాయక్, అనిత, మండల వ్యవసాయ అధికారి భారతి. ఏ ఈ ఓ లు , వ్యవసాయ శాఖ సిబ్బంది వాణి, భాస్కర్ నాయక్, సాజాద్, బాబ్జాన్, రాధ, నవీన్, అనసూయ, మండల కోఆర్డినేటర్లు , సిబ్బంది గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## పక్కా గృహాల నిర్మాణాలకు రూ.5 లక్షలు మంజూరు చేయాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని, పక్కా గృహాల నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇవ్వాలని సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు డిమాండ్ చేశారు. 23, 24 డివిజన్లో సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో నగర సహాయ కార్యదర్శి బి. రమణ అధ్యక్షతన నిరుపేద లబ్ధిదారుల అర్జీ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ....కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి దాదాపుగా 7 నెలలు కావస్తున్న, సూపర్ సిక్స్ ను అమలు చేస్తామని ఒక పింఛన్ మాత్రమే ఇచ్చి ప్రచార ఆర్భాటాలు తప్ప మిగతా హామీలు అమలు చేయలేదన్నారు. అర్హులైన పేదలకు. చంద్రబాబు నాయుడు అధికారం లోకివచ్చి6.నెలలు పూర్తయినప్పటికీ ఇళ్లస్థలాలు గురించి మాట్లాడటం లేదన్నారు. ఇప్పటికి గ్రామాల్లో, పట్టణాల్లో ఇళ్ల స్థలాలు లేని పేదలు లక్షలాది మంది ఉన్నారని తెలిపారు. వెంటనే అర్హత కలిగిన పేదలకు స్థలాలు తో పాటు ఇళ్ల నిర్మిచాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్క దరఖాస్తు ఆన్లైన్లో ఎక్కించే బాధ్యత తీసుకోవడం



జరుగుతుందన్నారు. ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రజల పక్షాన పోరాడుతుందని పేర్కొన్నారు. అనంతరం ప్రజల వద్ద నుంచి ఇంటి స్థలాల కోసం దరఖాస్తులు పూర్తిచేసి తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి సీపీఐ నగర సహాయ కార్యదర్శి అల్లి పీరా సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు చాంద్ బాషా, నగర సమితి సభ్యులు ఖాజా మోహద్దీన్, గాజిలింగప్ప, సుందర్ రాజ్, నాగరాజు, ఈశ్వరయ్య, సుభాన్, తదితరులు ఫాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

### – రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన మృతుడి బంధువులు – న్యాయం చేస్తామని సర్ది చెప్పిన పోలీసులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణ శివారులోని పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద, అనంతపురం రోడ్డు పై మంగళవారం సాయంత్రం ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి ట్రాక్టర్ ఢీ కొట్టిన ఘటనలో గుమ్మగట్ట మండలం భూప సముద్రం గ్రామానికి చెందిన గొల్ల మంజునాథ (32) దుర్మరణం చెందగా , మరో ఇద్దరు యువకులు గాయాల పాలైన విషయం విధితమే. అయితే మృతుడి కుటుంబానికి న్యాయం చేయలేదని , అంతవరకు పోస్ట్ మార్టం చేయనిచ్చేది లేదని మృతుడి కుటుంబ సభ్యులు ,బంధువులు బుధవారం మధ్యాహ్నం స్థానిక ప్రభుత్వాసుపత్రి ఎదుట ప్రధాన రహదారి పై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ నిరసన తో సుమారు గంట పాటు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ సంఘటన తెలుసుకున్న పోలీసులు ఆసుపత్రి వద్దకు చేరుకొని, ట్రాఫిక్ కు అంతరాయం కలిగించ వద్దని, విరమించాలని సూచించారు. ఈ క్రమంలో పోలీసులకు , మృతుడి బందువులకు కొంత సేపు వాగ్వివాదం జరిగింది. రోడ్డు ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ యజమానిని



రప్పించి ,మాకు న్యాయం చేయకుండా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని మృతుడి బందువులు ప్రశ్నించారు. మహిళలైతే మాకు న్యాయం చేయాలంటూ రోదిస్తూ వేడుకున్నారు. మాకు న్యాయం చేసేవరకు కదిలేది లేదని భీష్మించారు. అయితే అర్బన్ మరియు రూరల్ సీఐ లు జయానాయక్, వెంకట రమణ రంగంలోకి దిగి .. చట్టం ప్రకారం ప్రమాదానికి కారకుడైన డ్రైవర్ ను అరెస్ట్ చేసి, కేసు నమోదు చేశామని తెలిపారు. మీరు మృతదేహానికి పోస్ట్ మార్టం చేయించి , అంత్యక్రియలు జరుపుకోవాలని సూచించారు. అయినా వారు నసేమిరా అనడం తో ట్రాక్టర్ యజమాని ని పిలిపించి మృతుడి కుటుంబానికి న్యాయం చేస్తామని , మీరు ఆందోళన విరమించాలని సూచించారు. దీంతో మృతుడి కుటుంబ సభ్యులు, బందువులు ఆందోళన విరమించారు.

## రైలు నుండి పడి వ్యక్తి మృతి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రాళ్ల అనంతపురం సమీపాన బుధ వారం తెల్లవారుజామున రైల్లో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు కిందపడి గాండ్లపెంట కు చెందిన గంగరాజు(35) అనే వ్యక్తి మృతి చెందినట్లు ధర్మవరం రైల్వే పోలీసులు తెలిపారు. పోలీసుల ప్రాథమిక సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. గాండ్లపెంట గ్రామానికి చెందిన గంగరాజు బుధవారం తెల్లవారు జామున కదిరిలో రైలు ఎక్కి హైదరాబాద్ కు వెళ్తుండగా రాళ్ల అనంతపురం సమీపాన ఈ ప్రమాదానికి గురి అయినట్లు తెలియ వచ్చిందన్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

## అగళి మండల బిజెపి అధ్యక్షురాలిగా విక్టోరియా రాణి



అగళి మేజర్ న్యూస్ :అగళి మండలం బిజెపి అధ్యక్షు రాలిగా విక్టోరియా రాణి ని పార్టీ అధిష్టానం నియమించింది. మంగళవారం జరిగిన పార్టీ సంస్థాగత ఎన్నికల్లో విక్టోరియా రాణిని అగళి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలి గా ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ జన సంఘ్ ఏర్పడి నప్పటి నుండి ఇప్పటి వరకు భారతీయ జనతా పార్టీ లో అగళి మండల చరిత్రలో ఒక మహిళను మండల అధ్యక్షురాలుగా మొదటిసారి ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.గత10 సంవత్సరాలుగా పార్టీలో నిస్వార్థ కార్యకర్తగా పనిచేస్తూ అనేక ఉద్యమాల్లో పాల్గొని ప్రజల కోసం పోరాడిన,నన్ను పార్టీ అధిష్టానం గుర్తించి మహిళకు ప్రాధాన్యత ఇచ్చినందుకు, రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి అందర్నీ కలుపుకొని అందరి సహకారంతో మరింతగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె తెలియజేసారు. నా అధ్యక్ష పదవి ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డికి జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్ కి జిల్లా ఎ ఆర్ ఓ ఉత్తమరెడ్డికి జిల్లా ప్రధానకార్యదర్శి సుదర్శన్ కి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ ఎన్నికల అధికారి డాక్టర్ నాగేంద్రబాబూ కు స్థానిక నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు దొడ్డరంగే గౌడ్ జిల్లాకార్యవర్గ సభ్యులు హనుమంతరాజు.కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రవీంద్ర హుల్లేకేరే తిమ్మప్ప దేవరాజు మండల నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ పెద్దలకు, నాయకులకు,కార్యకర్తలకు, మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలియజేసారు.

### దౌర్జన్యంగా భూమిని చదును చేస్తున్నారు..

## మా భూమిని కాపాడండి మహాప్రభో..

### – విలేకరుల సమావేశంలో భూ యజమానుల ఆవేదన

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం వద్ద భూ యజమానులు నరసింహారావు, పవన్ కుమార్, ప్రవీణ్ కుమార్ లు మా భూమిని దౌర్జన్యంగా చదును చేస్తున్నారని.. వారి నుండి మా భూమిని పాడండి మహాప్రభో అంటూ బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ గాండ్లపెంట రెవెన్యూ గ్రామం లోని సర్వే నెంబర్ 1267 లో గల 7–55 ఎకరాలలో తమ భూమిని కొంత మంది జెసిబి యంత్రాలు పెట్టి దౌర్జన్యంగా చదును చేస్తున్నారని తెలిపారు. భూ యజమాని నరసింహారావు మాట్లాడుతూ మా కచ్చిదారుడైన మంగు గోపాలకృష్ణ కు మాకు మధ్య 1997 నుంచి కోర్టులో వివాదం నడుస్తోందన్నారు. అయితే కోర్టు వ్యవహారంలో ఉన్న తమ భూమి పైకి కొంత మంది రాజకీయ నాయకులు ప్రవేశించి అక్రమంగా జెసిబి యంత్రాలతో దౌర్జన్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా 32 కుటుం బాలన్న నివాసాలపై పిడిఎమ్ కోర్టులో ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకొని, సర్వే నంబర్ 1267 లో గల 7–55 ఎకరాల్లో జెసిబి యంత్రాలు పెట్టి దౌర్జన్యంగా భూమిని చదును చేస్తున్నారని తెలియజేశారు. రెవెన్యూ, పోలీస్ అధికారుల అండదండలతో ఈ విధంగా కోర్టు వివాదంలో ఉన్న భూమిపైకి ప్రవేశించారని తెలిపారు. ఈ వ్యవహారంలో కొంతమంది వైసిపి, తెదేపా నాయకులు కుమ్మక్కై తమ భూమి ఆక్రమించు కునేందుకు వచ్చారని ఆరోపించారు. ఈ వివాదం లో తమ కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని తెలియజేశారు. మాకు పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ చూపి న్యాయం చేయాల్సిందిగా నరసింహారావు కుటుంబ సభ్యులు విలేకరుల ఎదుట తెలియజేశారు.



## మా భూమిని ఆక్రమించారు..
# న్యాయం చేయాలని బాధితుల వేడుకోలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నగరంలోని లెక్చరర్స్ కాలనీలో ఉన్న తమ భూమిని దళిత సంఘాల పేరుతో కొంత మంది ఆక్రమించారని భూ యజమాని కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం బాధితులు మీడియాతో మాట్లాడారు. సర్వే నంబర్ 95/1, 2లో ఉన్న భూమిని తమ తండ్రి 1965లో కొనుగోలు చేశారని కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దశాబ్దాలుగా తమ ఆధీనంలో ఉన్న భూమిని పేదల పేరుతో కొన్ని దళిత సంఘాలు గుడిసెలు వేసి ఆక్రమించారని ఆరోపించారు. ప్రీకాస్ట్ ఫెన్సింగ్ వేసిన భూమిలో ఫెన్సింగ్ ధ్వంసం చేసి.. గుడిసెలు వేసుకున్నారని వాపోయారు. ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేశామన్నారు. తమ భూమిని ఆక్రమించుకోవడమే కాకుండా, తమను దుర్భాషలాడుతూ.. రెచ్చగొడుతూ, తమపైన కేసులు బనాయించే ప్రయత్నం చేస్తున్నారని కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పిత్రార్జితంగా వచ్చిన భూమిలోనే గుడిసెలు వేసి ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. రెవెన్యూ అధికారులు, పోలీసులు జోక్యం చేసుకొని తమ భూమిని ఆక్రమణదారుల చెర నుంచి విడిపించాలని బాధితులు కసిరెడ్డి శ్రీనివాసులు రెడ్డితోపాటు కసిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, కసిరెడ్డి కృష్ణారెడ్డి, తదితరులు వేడుకున్నారు.



### కన్నీటి పర్యంతమైన బాధితురాలు భారతి

తానొక ప్రైవేట్ స్కూలులో టీచర్‌గా పని చేస్తున్నాను. నా భర్త అంగవైకల్యంతో బాధపడుతున్నాడు. నా ఇద్దరు కూతుర్లు, కుటుంబాన్ని నేనే పోషిస్తున్నాను. మా నాన్న ఆస్తి అయిన సర్వేనెంబర్ 95–1, 2లో గత 14 ఏళ్ల క్రితం నాకు కొంత భూమిని రాసిచ్చారు. నాకున్న ఈ ఆస్తిని కూడా కొంత మంది దళిత సంఘాల పేరుతో వచ్చి ఆక్రమించుకున్నారు. చిన్న చిన్న గుడిసెలు వేసుకున్నారు. ఇదేమని అడిగినందుకు తనను ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. నాకు న్యాయం చేయాలంటూ మీడియాతో కన్నీటిపర్యంతమయ్యారు.

## కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సిఐటియు నాయకులు నిరసన

కదిరి, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు విధానాలకు వ్యతిరేకంగా, లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక టవర్ క్లాక్ వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ నాయకులు మాట్లాడు తూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి పెట్టుబడుదారుల ప్రయోజనం కోసం లేబర్ కోడ్ లను తీసుకు వచ్చిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశంలో లేబర్ కోడ్లను అమలు చేస్తామని ప్రకటించడం దారుణ మన్నారు. కార్మికు లను బానిసల్లగా పని చేయించి పెట్టుబడు దారుల కడుపు నింపాలని చూస్తోం దని ధ్వజమెత్తారు. లేబర్ కోడ్ విధానాలు అమలు అయితే కార్మికుల హక్కులు కనుమరుగు అవు తాన్నారు. కార్మికుల హక్కులు హరించే లేబర్ కోడ్ లు రద్దు చేయకపోతే కార్మికుల పోరాటాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.



కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.ఎల్ నరసింహులు, పట్టణ నాయకులు జగన్మో హన్, ముస్తక్ అలీ, రామ్మోహన్ మున్సి పల్ యూనియన్ నాయకులు బాలకృష్ణ, జనార్ధన, తిరుపాలు, రైతు సంఘం నాయకులు శంకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి వ్యవసాయ పరిశోధన కేంద్రం కార్మిక సంఘం నాయకులు పద్మావతి, శారదా బాయి, ప్రజా సంఘాల నాయకులు బాబ్జాన్, రఫీ, ఆంజనేయులు, సుధాకర్, నౌషాద్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## భావితరాల కోసం అభివృద్ధిని సాధిద్దాం – మంత్రి సవితమ్మ

### – బిటి రోడ్డును ప్రారంభించిన సవితమ్మ

గోరంట్ల, మేజర్ న్యూస్ : భావితరాలు బాగుండాలంటే ఏకైక మార్గం అభివృద్ధిని సాధించడమేనని రాష్ట్ర చేనేత బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అన్నారు. మండలంలోని ఎర్రయ్యగారిపల్లి నుండి మేరేడిపల్లి వరకు జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.కోటి14లక్షల వ్యయంతో నిర్మించిన బిటి రోడ్డును ఆమె ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆమెకు ఘన స్వాగతం పలకడంతో పాటు వేణుగోపాలస్వామి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోడి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్, మంత్రి లోకేశ్‌ల ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు తీస్తావుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు చిరకాల కోరికగా నిలిచిపోయిన ఎర్రయ్యగారిపల్లి, మేరేడిపల్లి రోడ్డును వేయిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. దీంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు పరుగులు తీస్తువుందని, రూ.6కోట్ల వ్యయంతో సిసి రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటు, రూ.8కోట్ల వ్యయంతో బూదిలి వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టబోతున్నామని ఆమె అన్నారు. చేసిన అభివృద్ధిని చూసి భరించలేక వైకాపా పార్టీలోని వలస పక్షులు అవాక్కులు చవాక్కులు పేలుతున్నారని, మీకు దమ్ముంటే మీ 5ఏళ్ల పాలనలో మీరు చేసిన అభివృద్ధిపై మా కూటమి ప్రభుత్వం 8నెలలో సాధించిన అభివృద్ధిపై చర్చకు సిద్దామా అని ఆమె సవాలు విసిరారు. ఒక పక్క పొలవరం పరిగెడుతుందని, మరో పక్క అమరావతి నిర్మాణం శరవేగంగా జరుగుతు వుందని, ఈ అభివృద్ధిని చూసి వైకాపా బెంబేలెత్తువుందని, మరోసారి 11సీట్లకు కూడా రావన్న ఆందోళనను వారు వున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు మారుతిప్రసాద్,



ఎంపిడిఓ నాగేంద్రకుమార్, ఈఓఆర్‌డి శివన్నతో పాటు జిల్లా తేదేపా కార్యదర్శి దేవా నరసింహప్ప, మండల కన్వీనర్ సోమశేఖర్, ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, పచ్చా అశోక్, బాలకృష్ణ చౌదరి, బెల్లాల చెరువు చంద్ర, మనోహర్, సర్పంచ్ నరసింహమూర్తి, మాజీ కన్వీనర్ రాజారెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మినారాయణ, అసెంబ్లీ కన్వీనర్ బొట్టు శీనా, మాజీ సర్పంచులు నరేశ్, నిడుమామిడి, సుధాకర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి గోపాల్‌రెడ్డి, మాజీ సింగల్‌విండో అధ్యక్షులు ఉత్తమరెడ్డి, కన్నారెడ్డి, సుబ్బారెడ్డి, వృషభదేవుడు, అనుమోలు హరి, లక్ష్మిపతి. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్ఐఓ ఉత్తర్వులు బేఖాతర్...

- యథేచ్ఛగా ప్రాక్టికల్ వసూళ్లకు పాల్పడుతున్న జూనియర్ కళాశాలల యాజమాన్యాలు... - రసీదు ఇవ్వకుండా దండుకుంటున్న దైన్యం
- క్షేత్రస్థాయిలో పరిశీలించని బోర్డు అధికారులు.. - ప్రాక్టికల్ మార్కులు వేస్తామంటూ అక్రమ దందా.. - కఠిన చర్యలు తీసుకోకపోతే పరిపాటిగా మారే ప్రమాదం...

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** ప్రయోగ పరీక్షలు వచ్చాయంటే చాలు కొన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలలకు పండగే పండగ. అక్రమ వసూళ్లతో విద్యార్థుల తల్లిదండ్రుల జేబులకు చిల్లులు వేస్తున్నారు. రికార్డులు కరెక్షన్ చేసేందుకు కూడా కరప్షన్ కి పాల్పడుతున్నారు. వేలకు వేలు డబ్బులు ఇస్తే పైపెచ్చు ప్రాక్టికల్స్ లో అధిక మార్కులు వేస్తామని విద్యార్థులను డిమాండ్ చేస్తున్నారు.

**ఆర్ ఐ ఓ ఉత్తర్వులు భేఖాతార్..**

నేటి దినపత్రిక సూర్య లో ఇంటర్మీడియట్ విద్యార్థుల ప్రాక్టికల్స్ పరీక్షల సమయంలో అక్రమ దందాకు పాల్పడుతున్న వ్యవహారంపై వరస కథనాలు ప్రచురితమయ్యాయి. ఆర్ ఐ ఓ స్పందించి ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ అవి బుట్టదాకలే అవుతున్నాయి. వాటిని ఏమాత్రం ఖాతరు చేయకుండా వ్యవహరిస్తున్నాయి. ఇంటర్ బోర్డు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించకుండా పత్రిక ప్రకటనలకు మాత్రమే పరిమితం కావడం.. ఆరోపణలు బలంగా వినిపిస్తున్నప్పటికీ.. కఠిన చర్యలు తీసుకోకపోవడంతో కొన్ని జూనియర్ కళాశాలల అక్రమ దందా సజావుగా సాగిపోతుందన్న విమర్శలకు ఆర్ ఐ ఓ సమాధానం చెప్పాలి.




## రికార్డులు దిద్దేందుకు కూడా డబ్బులు డిమాండ్..

**జనసేన భగత్ సింగ్ విద్యార్థి విభాగం సిద్దు..**




విద్యార్థులు రాసిన రికార్డులు దిద్దేందుకు కూడా ఫ్యాకల్టీలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ప్రాక్టికల్స్ లో అధిక మార్కులు వేయాలంటే మూడు నుంచి ఐదువేల వరకు డిమాండ్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చింది. అధికారులకు అన్నీ తెలిసిన చోద్యం చూస్తున్నారు. కఠిన చర్యలు తీసుకొని పక్షంలో ఆందోళన బాట పడతామని సిద్దు హెచ్చరించారు.

## డబ్బులు ఇస్తేనే ప్రాక్టికల్స్‌లో అధికమార్కులు వేస్తాం..

**ఎస్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు యనముల నరేష్..**



ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలలో మీకు మార్కులు వేయాలంటే డబ్బులు ఇవ్వాల్సిందే అని డిమాండ్ చేస్తున్నారు. ఎంతోమంది విద్యార్థులు డబ్బులు చెల్లించలేక.. డబ్బులు ఇవ్వకపోతే ఎక్కడ మార్కులు వేయరో అని మనోవేదనకు గురవుతున్నారు. ఆర్ ఐ ఓ ఉదాసీనత వల్ల విద్యార్థులు మూల్యం చెల్లించుకునే దుస్థితి దాపరిచింది. తక్షణమే ఇంటర్ బోర్డు అధికారులు కళాశాలలో ఆకస్మికంగా తనిఖీ తనిఖీచేయాలని నరేష్ డిమాండ్ చేశారు.

## అక్రమ దందాకు అడ్డుకట్ట వేయకపోతే ఆందోళనలు తీవ్రతరం..

**వివఎన్ ఐ వి రాష్ట్ర కార్యదర్శి వినోద్..**



ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షల్లో ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల అక్రమ దందాకు ఇంటర్ బోర్డు అధికారులు అడ్డుకట్ట వేయకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని వి ఎన్ ఐ వి రాష్ట్ర కార్యదర్శి వినోద్ హెచ్చరించారు. వసూలు చేసిన డబ్బులకు కనీసం రసీదు కూడా ఇవ్వడం లేదు. ఇంటర్ బోర్డు అధికారులు ఇప్పటికైనా ఉదాసీనత విడాలని డిమాండ్ చేశారు.

## ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధం..

**- విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిసి సురేష్ యాదవ్..**



ప్రయోగ పరీక్షల్లో డబ్బులు చెల్లించాలని విద్యార్థులను జలిగళ్ళ పీల్చి పిప్పి చేస్తున్న ఆయా కళాశాల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. పత్రిక ప్రకటనలకు మాత్రమే పరిమితం కాకుండా కార్యాచరణలోకి దిగాలి. లేనిపక్షంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థులను కలుపుకొని ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని సురేష్ యాదవ్ హెచ్చరించారు.




## ఘనంగా జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి ముప్పూరి కృష్ణ జన్మదిన వేడుకలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి ముప్పూరి కృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆయనకు జనసేన పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పార్టీ నాయకులు, ముప్పూరి కృష్ణ మిత్రబృందం సభ్యులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామ శివారులో ప్రభుత్వ వైద్యశాల సమీపంలో ఆదివారం సాయంత్రం ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందకు పడిపోవడంతో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న నాగరాజు (40) నాగమ్మ క్రిందుకు పడిపోవడం జరిగింది. దీంతో ఇద్దరికీ బలమైన రక్త గాయలవడంతో బెలుగుప్ప ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం అనంతపురం గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు. నాగరాజు చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడని తల్లి నాగమ్మ చికిత్స పొందుతుందని పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు ఆమిద్యాల గ్రామానికి చెందిన నాగరాజు తల్లి నాగమ్మ పులికల్లు గ్రామానికి పోతూ అదుపుతప్పి ద్విచక్ర వాహనం క్రిందికి పడి తల్లి కొడుకులిద్దరికీ బలమైన గాయాలు అవడంతో బెలుగుప్ప ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం అనంతపురం తరలించడంతో చికిత్స పొందుతూ నాగరాజు మృతి చెందాడని తల్లి నాగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రామదాసు తెలిపారు.

## ఘనంగా ఉట్ల పరుష



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో గతవారం రోజులనుండి జరుగుతున్న శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మరథోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానికజిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణంలో జరిగిన ఉట్ల పరుష కార్యక్రమంలో కుందుర్పి గ్రామానికి చెందిన నవీన్ కుమార్ ధ్వజహరోహణంలో విజయం సాధించటంతో గ్రామపంచాయతీ సర్పంచ్ మారుతీశ్వరి రామమూర్తి, ఆలయ ధర్మకర్త సత్యనారాయణ శాస్త్రి, గ్రామ పెద్దల సమక్షంలో విజేతకు బహుమతి అందించారు. గత నాలుగు సంవత్సరాలుగా నవీన్ కుమార్, ధ్వజ ఆరోహణ విజేతగా నిలవడం సంతోషించదగ్గ అంశం.